


మృదుల


ఈతకోట
రామారావు

గోడగడియారం నాలుగు గంటలు కొట్టింది!

''బాబోయ్! ఇక్కడే నాలుగయిపోయింది. తనింకా రాలేదని కాలేజీలో ఎంత హడావిడి చేస్తుంటారో!'' అనుకుంటూ గబగబా అలంకరణ పూర్తిచేసుకుని ముందు గదిలోకి వచ్చింది మృధుల!

వంటింట్లోకాఫీ కలుపుతున్న కృష్ణవేణి కూతురి హడావిడిని గమనించింది.

''మృధులా! ఒక్క క్షణం ఆగు. కాఫీ తెస్తున్నాను. త్రాగి వెళుదువుగాని'' అని కేకపెట్టింది.

''అసలే ఆలస్యం అయి ఛస్తుంటే మళ్లీ కాఫీకూడానా!'' అని మెల్లిగా గొణుక్కుంటూ అక్కడే వున్న కుర్చీలో కూలబడింది మృధుల!

ఇప్పుడు తను కాఫీ త్రాగకుండా వెళ్లిపోతే తల్లి ఆ తర్వాత ఎంత రచ్చచేస్తుందో మృధులకు అనుభవపూర్వకంగా తెలుసు. అందుకే అసహనంగా వాచీ చూసుకుంటూ కాఫీకోసం వెయిట్ చేయసాగింది.

రెండు నిమిషాల్లో కాఫీ కప్పుతో కూతురు దగ్గరకు వచ్చింది కృష్ణవేణి!

చీటికి మాటికి వాచీ చూసుకుంటూ ముళ్లమీద కూర్చున్నట్లు వున్న మృధులను చూస్తూ ''ఏమిటే అలా హైరానా పడిపోతున్నావు అవతల కొంపలేవో అంటుకుంటున్నట్లు! స్థిమితంగా కూర్చుని కాఫీ త్రాగు!'' అంటూ కప్పుని మృధుల చేతికి అందించింది.

''మూడింటికల్లా కాలేజీలో వుంటానని చెప్పి వచ్చాను ప్రిన్సిపాల్‌గారితో! ఇప్పటికే గంట ఆలస్యం! ఆవిడ అసలే బి.పి మనిషి. తెగ హడావిడి చేసేస్తూ వుంటుంది'' అన్నది మృధుల తల్లితో!

''చాల్లే బడాయి! నువ్వొక్కదానివే కాలేజీని ఉద్ధరిస్తున్నట్లు!'' అంటూ లోపలి గదిలోకి వెళ్లింది కృష్ణవేణి!

మృధుల గబగబా కాఫీ త్రాగి కప్పు కిటికీలో పెట్టి నిలుచుంది.

కృష్ణవేణి మధ్యాహ్నం కట్టి వుంచిన మల్లెపూల మాల తీసుకొచ్చి కూతురి తలలో తురుముతూ, ''ఈ ఉరుకులు పరుగులు ఏమిటే తల్లీ!'' అన్నది చిరాగ్గా.

''మరి నీ కూతురంటే ఏమనుకున్నావు? కాలేజీ కల్చరల్ కమిటీ సెక్రటరీ! ఈ రోజు కాలేజీ ఫంక్షన్ అంతా నీ కూతురు చేతులమీదుగా జరుగుతూ వుంది. తెలుసుకో మరి!'' అంటూ నవ్వి హ్యాండ్ బ్యాగ్ భుజానికి తగిలించుకుని గుమ్మంవైపు కదిలింది.

హఠాత్తుగా ఏదో గుర్తుకు వచ్చినట్లు గిరుక్కున వెనక్కి తిరిగి మళ్లీ తల్లిదగ్గరకొచ్చింది.

''కాలేజీలో ఫంక్షన్ పూర్తయ్యేసరికి తొమ్మిది పైనే అవుతుందనుకుంటాను. నాన్న తొందరగా ఇంటికొస్తే కాలేజీ దగ్గరకు రమ్మని చెప్పు!'' అన్నది తల్లితో.

ఆ మాటలకు కృష్ణవేణి ముఖం అప్రసన్నంగా మారింది.

''మీ నాన్నను నమ్ముకుంటే ఈ రాత్రికి నువ్వు ఇల్లుచేరినట్లే! ఆయనకు ఎంతసేపూ ఆ పోలీస్ స్టేషన్నే ఇల్లు. దమ్మిడీ ఆదాయం లేకున్నా క్షణం తీరికుండదు ఆయనగారికి. కిషోర్‌ని పంపిస్తాన్లే కాలేజీకి'' అని చెప్పింది.

కిషోర్ మృధుల తమ్ముడు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.

తల్లి మాటల్లో ధ్వనించిన నిరసనభావం, అక్కసు మృధుల గ్రహించింది. తల్లి భుజంమీద చెయ్యివేసి నవ్వుతూ అడిగింది.

''ఎందుకమ్మా నాన్నంటే అలా మండిపడతావు? సిన్సియర్‌గా డ్యూటీ చేయడంకూడా తప్పేనా నీ

దృష్టిలో?''

కూతురు అలా నిలదీసి ప్రశ్నించడంతో కృష్ణవేణిలో కోపం చోటుచేసుకుంది.

''నా దగ్గర చెప్పకు ఆయనగారి గొప్పలు. ఎవరిని ఉద్ధరిస్తున్నది ఆయన సిన్సియారిటీ? ఈయనగారొక్కరు నిజాయితీగా వుంటే దేశం బాగుపడిపోతుందా? నిజాయితీనే నమ్ముకుంటే ఏం మిగిలింది? ఇరవై ఏళ్లుగా ఎదుగూ బొదుగూలేని కానిస్టేబిల్ ఉద్యోగం, చీటికి మాటికి ట్రాన్స్‌ఫర్లు! అంతేగా?''

మనసులోని ఆవేదనను మాటల రూపంలో వెళ్లగక్కింది కృష్ణవేణి.

తండ్రిని అలా తీసేసినట్లుగా మాట్లాడడం మృధులకు బాధనిపించింది.

''ఏంటమ్మా అలా అంటావు? నాన్న ఆస్తిపాస్తులైతే సంపాదించలేకపోయాడుగాని వూళ్లో ఆయనకు ఎంత మంచి పేరుందో నీకు తెలీదా? కానిస్టేబుల్ నారాయణరావు అంటే కణకణ మండే నిప్పు అనీ, నిజాయితీకి ప్రతిరూపం అనీ వినలేదా నువ్వు? ఆ పేరుముందు ఈ ఆస్తిపాస్తులు, ట్రాన్స్‌ఫర్లు తృణప్రాయం కాదా చెప్పు!'' అన్నది.

అయితే కృష్ణవేణి సంతృప్తి చెందలేదు ఈ మాటలతో!


''మీ నాన్నగారి గొప్పదనాన్ని నువ్వే మెచ్చుకోవాలి.

ఆయనతోపాటు ఉద్యోగంలో చేరినవాళ్లందరూ ప్రమోషన్లు సంపాదించారు. ఆస్తులు జమచేసుకున్నారు. దర్జాగా వున్నారు. ఎందుకొచ్చిన నిజాయితీ?'' అన్నది కోపంగా.

తల్లితో వాదించి ఆమెను ఒప్పించగలిగే శక్తి తనకు లేదని మృదులకు తెలుసు. కాని ఎప్పటికప్పుడు సమయం వచ్చినప్పుడల్లా ఆ ప్రయత్నం చేస్తూనే వుంటుంది. కాని దానివల్ల ప్రయోజనం శూన్యం. కృష్ణవేణి దృష్టి ఎప్పుడూ డబ్బుమీద, నగలమీద వుంటుంది. ఆమె భర్త అందుకు పూర్తి విరుద్ధం!

''సర్లే! ఇప్పుడు నీతో వాదనెందుకు నాకు? మర్చిపోకుండా ఎవరినో ఒకరిని పంపించు కాలేజీ దగ్గరకు. లేకుంటే చీకట్లో నేను ఇబ్బందులు పడవలసి వస్తుంది'' అని తల్లితో చెప్పి చకచకా బయటకు నడిచింది మృధుల!

రెండు నిమిషాల్లో బస్‌స్టాప్‌కి చేరుకుంది. ఎక్కువసేపు నిరీక్షించవలసిన అవసరం లేకుండా వెంటనే



కాలేజీవైపు వెళ్లే బస్సు దొరికింది.

బస్సులో చాలాసీట్లు ఖాళీగానే వున్నాయి. మృధుల ముందుసీట్లో కూర్చుని విశ్రాంతిగా వెనక్కి వాలింది.

మృధుల మనసులో తల్లిదండ్రులు మెదిలారు!

ఇందాక ఇంట్లో తల్లితో జరిపిన సంభాషణ గుర్తుకు వచ్చింది. తల్లి మనసులో ఎప్పటినుండో ఈ అసంతృప్తి చోటు చేసుకుని వుంది. ఒక్కరోజులో, ఒక్క ప్రయత్నంలో అది అదృశ్యం కాదు. కాని తల్లి ప్రవర్తన, మాటల ధోరణి తండ్రిని అశాంతికి గురిచేస్తుంటాయి. ఈ విషయం మృధులకు బాగా తెలుసు!

నారాయణరావు నిజాయితీపరుడు, నిక్కచ్చిమనిషి! ఇరవై ఏళ్లుగా కానిస్టేబిల్ ఉద్యోగం చేస్తున్నాడు. ఒక్క దమ్మిడీ వెనకేసుకున్నది లేదు. ఉద్యోగంలో ఎదుగుదల లేదు. లంచాలకి ఆశించని మనిషి నారాయణరావు. చెయ్యిచాచి ఎవ్వరినీ ఏనాడూ ఒక్క రూపాయి అడిగింది లేదు. ఎవరైనా ఇవ్వజూపినా స్వీకరించేవాడుకాదు. ''వట్టి ఛాదస్తం మానవుడు. పోలీసు ఉద్యోగానికి అనర్హుడు!'' అని నలుగురూ నవ్వుతున్నా పట్టించుకునేవాడుకాదు. అవినీతిని, అక్రమాన్ని సహించడం, సమర్థించడం అతనికి అలవాటు లేదు. దొంగకేసులు బనాయించడం, నిర్దోషులను చావగొట్టి బెదిరించడం, డబ్బు తీసుకుని నేరస్తులనువదిలివేయడం - ఇవన్నీ నారాయణరావు సహించేవాడుకాదు. అవసరం అనుకుంటే ప్రతిఘటించేవాడు. ఈ కారణంగా తరచూ తనపై అధికారులతో గొడవపడుతూ ప్రమోషన్‌కి నోచుకోలేకపోయాడు. అంతేకాకుండా అధికారుల కన్నెర్రకు గురి అయినప్పుడల్లా ట్రాన్స్‌ఫర్లు అతడిని వరించేవి. తనకు గవర్నమెంట్ ఇచ్చే జీతంతోనే సంసారం గడుపుతూ కూతురు మృధులను, కొడుకు కిషోర్‌ని చదివించుకుంటూ వస్తున్నాడు. తన పిల్లలకు నీతిని, నిజాయితీని పాఠాలుగా నేర్పుతూ వచ్చాడు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా, ఎన్ని ఎదురుదెబ్బలు చవిచూసినా తన ఆశయాలని, సిద్ధాంతాలని విస్మరించేవాడుకాదు. ఈ కాలంలో అలాంటి మనుషులుండడం విడ్డూరం అని నలుగురూ అనుకునే విధంగా వుండేది నారాయణరావు వ్యక్తిత్వం, జీవన విధానం!

అయితే నారాయణరావు భార్య కృష్ణవేణి మనస్తత్వం అతనికి పూర్తి వ్యతిరేకం! పాతికేళ్లుగా ఎదుగు బొదుగులేని భర్త ఉద్యోగం, చాలీ చాలని జీతం ఇవన్నీ ఆవిడ మనసులో అసంతృప్తిని రోజురోజుకూ అధికం చేసేవి. భర్తతోపాటుగా ఉద్యోగంలో చేరిన అనేకమంది ఆర్థికంగా బాగా స్థిరపడి వుండడం, స్వంత ఇల్లు ఏర్పరచుకోవడం, భార్యకు నగలు చేయించడం ఇవన్నీ కృష్ణవేణికి తెలుసు. అవన్నీ వాళ్లు ఏ మార్గంలో సంపాదించగలిగారో కూడా ఆవిడకు తెలుసు. తన భర్త మాత్రం నీతి, నిజాయితీ అంటూ మడికట్టుకునీ బ్రతుకుతూ ఒక్క నయాపైసా వెనకవేయకపోవడం, తన వంటిమీద ఒక్క కాసు బంగారం లేకపోవడం, చాలీచాలని జీతం రాళ్లతో ఇబ్బందులు పడడం ఆమెను తీవ్రమైన అసంతృప్తికి గురిచేసేవి. నలుగురూ నడిచేదారిలో నడవకుండా తననూ, పిల్లలనూ కష్టాల కాపురం చేయిస్తున్న భర్తపట్ల ఆమెకు తెలియకుండానే అసంతృప్తిభావం ఏర్పడిపోయింది. అశాంతితో అలమటించేది.

ఈ అసంతృప్తి, అశాంతి కారణంగా తరచూ భర్తతో పోట్లాటకు దిగేది. మాటలతో అతడిని హింసించేది.

ఇలాంటి సంసారం చేయడంకంటె చావడం మేలని అప్పుడప్పుడు భర్తను బెదిరించేది, దెప్పిపొడిచేది.

ఇన్నేళ్లు కాపురం చేసినా, భార్య తననూ, తన మనసునీ అర్థం చేసుకోలేకపోవడం నారాయణరావుకి బాధ కలిగించేది. అయితే భార్యతో వాగ్వివాదానికి దిగేవాడుకాదు. అందువల్ల ఆవిడ అసంతృప్తిని, ఆగ్రహాన్ని రెట్టింపు చేయడం తప్ప వేరే ప్రయోజనం వుండదని ఆయనకి తెలుసు. భార్య ఎన్ని మాటలు అంటున్నా, ఎన్ని రకాలుగా

దెప్పి పొడిచినా మౌనంగా సహించడం, భరించడం అలవాటు చేసుకున్నాడు.

మొదట్లో మృధుల తల్లికి నచ్చచెప్పే ప్రయత్నాలు చేసింది. అయితే వాటివల్ల అంత ప్రయోజనం లేదని గ్రహించి క్రమక్రమంగా ఆ ప్రయత్నాలు విరమించుకుంది. తల్లిమనసులో తండ్రిపట్ల అసంతృప్తిభావం, జీవితంపట్ల అశాంతి చోటుచేసుకుని వున్నాయి. ఇప్పుడు తన మాటలవల్ల అవి తొలగిపోతాయన్న విశ్వాసంలేదు మృధులకు!

అయితే తండ్రిపట్ల మాత్రం మృధుల మనసంతా జాలితో నిండివుండేది! నిజాయితీనే నమ్ముకుని బ్రతికే తండ్రి అంటే మృధులకు చాలా ఇష్టం, గౌరవం!

తండ్రి మనస్తత్వమే మృధులకు కూడా వచ్చింది.

జీవితంపట్ల, జీవిత విలువలపట్ల ఆమెకు కొన్ని నిర్దుష్టమైన అభిప్రాయాలున్నాయి. కొన్ని ఆశయాలు ఆమె మనసులో ఇప్పటికే చోటుచేసుకుని వున్నాయి.

''ఉమెన్స్ కాలేజ్!''

కండక్టర్ అరుపుతో ఆలోచనలనుండి బయటపడి ఈ లోకంలోకి వచ్చింది మృధుల!

త్వరత్వరగా బస్సుదిగి కాలేజీవైపు నడక సాగించింది. అక్కడినుండి దాదాపు వంద గజాల దూరంలో వుంది కాలేజీ!

''తను ఇంకా రాలేదు! ప్రిన్సిపాల్, ఫ్రెండ్స్ ఎంత తిట్టుకుంటున్నారో!'' అనుకుంటూ వడివడిగా అడుగులు వేస్తూ ఐదు నిమిషాల్లో కాలేజీ బిల్డింగ్ చేరుకుంది మృధుల.

కాలేజీ ముఖద్వారం దగ్గర కొంతమంది విద్యార్థినులు చాలా హడావిడి పడుతున్నారు. ఆరోజు ఫంక్షన్‌కి సంబంధించిన బ్యానర్లు కట్టించే ప్రయత్నాలలో నిమగ్నమై వున్నారు వాళ్లంతా.

''మార్చి 8 - అంతర్జాతీ మహిళా దినోత్సవం'' అని చక్కగా, పొందికగా వ్రాసిన అక్షరాలతో ఒక బ్యానర్ అప్పటికే కట్టి వుంచారు ముఖద్వారానికి!

''హాయ్ మృధులా! యు ఆర్ లేట్ బై వన్ అండ్ హాఫ్ అవర్!''

## తక్కువ

''ఎప్పుడూ నేను వంటల్లో ఏదో ఒకటి ఎక్కువ వేసేస్తానంటారు. ఈరోజు బెండకాయ కూర బాగుందా. కారం, ఉప్పు, పులుసు అన్నీ సరిపోయాయా ఎక్కువ వేశానా'' అడిగింది భార్య.

''ఎక్కువ వెయ్యలేదు కాంతం. అన్నీ సరిగానే వేశావు. కానీ బెండకాయలే కొంచెం తక్కువయినట్లున్నాయి'' చెప్పాడు భర్త.

- వి.వి. శీతారామదాసు (గుంటూరు)



మృధులను చూస్తూనే గట్టిగా అరిచింది ఒక ఫ్రెండ్!

''బెటర్ లేట్ దేన్ నెవర్!'' ఇంకో ఫ్రెండ్ కేకేసింది.

మృధుల నవ్వుతూ ''ఏడిశారుగానీ, చీఫ్‌గెస్ట్‌కి స్వాగతం పలికే బ్యానర్ ఇంకా కట్టలేదేమిటే?'' అని ప్రశ్నించింది అరుణ అనే అమ్మాయిని.

''నీకేం తల్లీ! హాయిగా ఇంటికెళ్లి రెస్ట్ తీసుకుని పెళ్లిచూపులకొచ్చినంత ముద్దుగా వేంచేశావు. మరి మేమేమో మధ్యాహ్నంనుండి ఎండలో పడి ఈ బ్యానర్లు, స్టేజి అలంకరణతో ఛస్తున్నాం!'' అన్నది.

''ఎందుకే అలా ఏడుస్తావ్ దానిమీదపడి! ఉదయంనుంచి రిహార్సల్స్ అంటూ అది ఇక్కడే వుండిపోయిందిగా!'' అంటూ సమర్థించింది సరళ అనే విద్యార్థిని.

మృధుల వాళ్ల మాటలు పట్టించుకోకుండా బ్యానర్ ఎత్తు సరిపోయిందా లేదా అని తల పైకెత్తి చూసింది. కరెక్టుగానే వుందనిపించడంతో సరళవైపు తిరిగి, ''ఆ రెండో బ్యానర్ దీనిపైన కట్టించండి. సరిపోతుంది'' అని చెప్పింది.

ఆ ప్రయత్నాలలో పడ్డారు మిగతావాళ్లు.

''మృధులా! నువ్వింకా రాలేదని మన రోడ్ రోలర్‌గారు ఇందాకనుంచీ తెగ ఆరాటపడిపోతూ వుంది. మేము ఎంతమందిమి ఎంత సర్వీస్ చేస్తున్నా నువ్వు లేకపోతే ఆవిడ తెగ ఫీలైపోతోంది. ముందు వెళ్లి ఆమెకు కనిపించవే!'' అరుణ చెప్పింది.

ప్రిన్సిపాల్ సుకుమారికి వాళ్లు పెట్టుకున్న ముద్దుపేరు 'రోడ్ రోలర్!' పేరుకి ఆవిడ సుకుమారి అయినా విగ్రహం మాత్రం భారీగా వుంటుంది. కొద్ది దూరం నడిచిందంటే చాలు విపరీతంగా ఆయాసపడిపోతుంది.

మృధుల అరుణను మందలించింది.

''నోర్మూయ్యవే రాక్షసీ! పాపం పెద్దావిడను పట్టుకుని రోడ్‌రోలర్ అంటూ ఎగతాళి చేస్తావా?''

బ్యానర్ కట్టడం పూర్తిచేసి క్రిందికి దిగారు విద్యార్థినులు.

సరళ ఆయాసపడుతూ మృధుల భుజాలచుట్టూ చేతులు వేసి పట్టుకుని నిలుచుంది.

''అది సరేనే మృధులా! మనకిది ఆఖరి సంవత్సరం. మరో నెలలో పరీక్షలు కాగానే ఈ కాలేజీతో మనకు రుణం తీరిపోతుంది. మనం చేస్తున్న ఆఖరి ఫంక్షన్ ఇది. దీనికి చీఫ్‌గెస్ట్‌గా ఏ సినిమా హీరోనో, హీరోయిన్‌నో ఆహ్వానించకుండా జడ్జిగారిని పిలవడం ఏమిటే? సభ అంతా నేరాల కంపు కొడుతుందేమో!'' అన్నది సరళ మృధులతో.

మృధుల సరళ తలమీద గట్టిగా మొట్టింది.

''ఏడిశావ్! సినిమావాళ్లొచ్చి ఏం చేస్తారే? ఉత్సవ విగ్రహాల్లా నిలబడతారు తప్ప! జడ్జి స్వర్ణకుమారిగారిని గురించి నీకు తెలీదు. వృత్తిధర్మానికి అంకితం అయిన మహోన్నత వ్యక్తి ఆవిడ. ఎంతోమందికి న్యాయం చేకూర్చింది. ముఖ్యంగా మహిళలపట్ల జరిగే అన్యాయాలను, అత్యాచారాలను ఆవిడ సహించదు. దోషులు ధనవంతులైనా, పలుకుబడిగలవారైనా ఆవిడ తీర్పు ముక్కుకు సూటిగా వుంటుంది. ఎలాంటి ప్రలోభాలకు లొంగని వ్యక్తిత్వం ఆవిడది. ఈరోజు మనం జరుపుకుంటున్నది అంతర్జాతీయ మహిళా దినోత్సవం. అలాంటివాళ్ల సందేశం, సలహాలు మనలాంటి యువతులకు ఎంతో అవసరం. మన జీవితగమ్యాన్ని సక్రమమార్గంలో నడిపించుకోవడానికి అలాంటివాళ్ల ఉపన్యాసాలు ఎంతో దోహదం చేస్తాయి'' అని బదులిచ్చింది

మృధుల.

సరళ చెంపలేసుకుని చేతులు కట్టుకుని ''నేరకపోయి అడిగానే తల్లీ! ఎంత పెద్ద క్లాసు తీసుకున్నావు!'' అంటూ బుంగమూతి పెట్టింది.

''మృధులా! రోడ్ రోలర్ వస్తుంది చూడు. నీకోసమే అనుకుంటాను'' అన్నది అరుణ.

మృధుల తలతిప్పిచూసింది.

ప్రిన్సిపాల్ వగరుస్తూ వడివడిగా వచ్చింది అక్కడికి. మృధులను చూడగానే ఆవిడ ముఖంలో సంతోషం చోటుచేసుకుంది.

''అమ్మయ్య! వచ్చేశావా!'' అన్నది సంతృప్తిగా.

మృధుల నవ్వుతూ ''ఎందుకు మేడమ్ అలా కంగారు పడిపోతారు? ఏర్పాట్లన్నీ సక్రమంగా జరిగిపోతున్నాయి. ఈరోజు ఫంక్షన్ గ్రాండ్‌గా జరిగిపోతుంది. మన కాలేజీకి, మీకు మంచి పేరొస్తుంది. మీరు నిశ్చింతగా వుండండి'' అన్నది.

ప్రిన్సిపాల్ సుకుమారి ఆప్యాయంగా మృధుల భుజం తడుతూ, ''నువ్వున్నావనే ధైర్యంతోనే ఇంత పెద్ద ప్రోగ్రాంకి అంగీకరించాను. నువ్వు కనిపిస్తుంటే ఏదో ధైర్యంగా వుంటుంది. కాకపోతే అప్పుడప్పుడు ఈ కోతిమూకను చూసినప్పుడల్లా కాస్త భయంగా వుంటుందనుకో!'' అన్నది అరుణ, సరళలవైపు ఓరగా చూస్తూ.

ఆమాటలకు సరళ ఉడుక్కుంది.

''అన్యాయం మేడమ్! ఉదయంనుంచి ఎంత కష్టపడి పనిచేస్తున్నామో చూస్తూకూడా మీరలా మాట్లాడడం. మా పేరెంట్స్‌ని అడిగి చూడండి ఇంట్లో ఎప్పుడైనా ఇంతగా కష్టపడ్డామేమో!'' అన్నది.

సుకుమారి నవ్వింది.

''సరదాకి అన్నానులే గర్ల్స్! మీరందరూ కోఆపరేట్ చేస్తేనే కదా మృధుల ఇదంతా జరిపిస్తున్నది'' అన్నది.

''మేడమ్! నేను ఆడిటోరియం దగ్గరకు వెళ్తున్నాను. నాటిక రిహార్సల్స్, మేకప్ ఎంతవరకు వచ్చాయో చూస్తాను'' అంటూ ప్రిన్సిపాల్‌తో చెప్పి ఆడిటోరియంవైపు నడిచింది.

## కృత్రిమ సముద్రం

సోవియట్ యూనియన్ ఉజ్‌బెకిస్థాన్ ఎడారులలో అము-ధార్యా నదీ జలాలతో బ్రహ్మాండమైన మానవకల్పిత సముద్రం నింపబడింది. ఈ నదిమీదుగా రాతి డామ్ నిర్మాణంలో ఏర్పడిన కృత్రిమ రిజర్వాయర్ ఒక మిలియన్ హెక్టేరుల నేలకు నీటి వసతి కలిగిస్తుంది.

- శ్రీకొండ



కొంతమంది విద్యార్థినులు మృధులను, మరికొంతమంది ప్రిన్సిపాల్‌ను అనుసరించారు.

మృధుల ఆడిటోరియం దగ్గరకు చేరుకుని గ్రీన్‌రూంలోకి ప్రవేశించింది.

నాటికలో పాల్గొంటున్న పాత్రధారులకు మేకప్ జరుగుతూ వుంది. కొంతమంది నాటికలో తమ పోర్షన్‌ని రిహార్సల్స్ చేసుకుంటూ తిరుగుతున్నారు.

మృధుల మేకప్‌మ్యాన్ దగ్గరకు నడిచింది.

''ఆరు గంటలకంతా అందరి మేకప్ పూర్తయిపోతుందికదూ!'' అని అడిగింది.

''తప్పకుండా!'' బదులిచ్చాడు అతను.

మృధుల సంతృప్తిగా తల పంకించి నాటికలో పాల్గొంటున్న తన ఫ్రెండ్స్ దగ్గరకు నడిచింది.

''ఏమీ ప్రాబ్లెమ్స్ లేవుకదా! అందరికీ పోర్షన్స్ కంఠతా వచ్చేసినట్లేగదా!'' అని ప్రశ్నించింది ఒక అమ్మాయిని.

''నో ప్రాబ్లెమ్ మృధులా! అందరం పర్‌ఫెక్ట్‌గా వున్నాము'' అని సమాధానం ఇచ్చింది ఆ అమ్మాయి.

మగవేషం ధరించివున్న ఒక అమ్మాయి పరుగున వచ్చి మృధులను కౌగిలించుకుంది.

''ఏయ్ రాధికా! ఏమిటిది?'' ఆమె కౌగిలినుండి విడిపించుకునే ప్రయత్నం చేస్తూ అడిగింది మృధుల.

రాధిక నవ్వుతూ ''ఈ వేషం ప్రభావం అనుకుంటాను. నిన్ను చూడగానే కౌగిలించుకోవాలని మూడ్ వచ్చేసిందోయ్ మృధులా'' అన్నది.

మృధుల రాధిక భుజం మీద గట్టిగా గిచ్చింది.

''ఈ మూడ్స్, నటన అంతా స్టేజిమీద ప్రదర్శించవే తల్లీ! ప్రైజ్ అయినా వస్తుందేమో!'' అన్నది.

అంతా ఫక్కున నవ్వారు.

ఇంతలో ప్రిన్సిపాల్ సుకుమారి ఆ గదిలోకి ప్రవేశించింది.

''మృధులా! జడ్జి స్వర్ణకుమారిగారి ఇంటిదగ్గరనుండి ఇప్పుడే ఫోన్‌కాల్ వచ్చింది. ఆవిడ సరిగ్గా ఆరుంబావుకంతా కాలేజీలో వుంటారట. మనం సరిగ్గా ఆరున్నరకి ప్రోగ్రాం స్టార్ట్ చేయొచ్చుగదా!'' అని ప్రశ్నించింది మృధులను.

''ష్యూర్ మేడమ్! మన వాళ్లంతా రెడీగానే వున్నారు. నేను స్టేజి దగ్గరకు వెళ్లి అక్కడ అరేంజ్‌మెంట్స్ చూస్తాను. మీరూ రండి'' అని ప్రిన్సిపాల్‌తో కలిసి స్టేజిమీదకు వెళ్లింది మృధుల.

అప్పటికే స్టేజి అలంకరణ పూర్తయింది.

స్టేజిమీద వెనుక కర్టెన్‌మీద బంతిపూలతో ''అంతర్జాతీయ మహిళా దినోత్సవం'' అనే అక్షరాలు అందంగా కూర్చబడి వున్నాయి. స్టేజి ముందుభాగాన ''కాలేజ్ డే'' అనే అక్షరాలతో బ్యానర్ కట్టబడి వుంది. స్టేజిమీద టేబిల్, కుర్చీలు సర్ది వున్నాయి. చాలామంది విద్యార్థినులు ఆడిటోరియంలో కుర్చీలు వరుసలో సర్దుతున్నారు.

అక్కడి అరేంజ్‌మెంట్స్ మృధులకు సంతృప్తినిచ్చాయి. ప్రిన్సిపాల్ అభినందనపూర్వకంగా మృధులవంక చూస్తూ, ''ఏమో అనుకున్నానుగానీ మన కోతి మూక బాగానే చేస్తున్నారు మృధులా!'' అన్నది.

మృధుల నవ్వి ఊరుకుంది.

ఆరుగంటలకంతా ఆడిటోరియం దాదాపుగా నిండిపోయింది. రకరకాల దుస్తులు ధరించిన విద్యార్థినులతో హాలు కళకళలాడుతూ వుంది. కొంతమంది విద్యార్థినుల తల్లిదండ్రులుకూడా వచ్చారు. విద్యార్థినుల నవ్వులతో కేరింతలతో ఆడిటోరియం అంతా కోలాహలంగా వుంది.

జడ్జి స్వర్ణకుమారి రాకకోసం ఎదురుచూస్తూ ప్రిన్సిపాల్, మృధుల ఆడిటోరియం బయట నిలుచుని వున్నారు.

సరిగ్గా ఆరుంబావుకి కాలేజీ ఆవరణలో ప్రవేశించింది జడ్జిగారి నల్ల అంబాసిడర్ కారు.

ఆడిటోరియం ముందు ఆగింది కారు. డ్రైవర్ దిగి డోర్ తెరిచి పట్టుకోగానే కారులోనుండి దిగింది జడ్జి స్వర్ణకుమారి.

ఆమెకు ఎదురెళ్లి నమస్కరించి ఆహ్వానం పలికింది ప్రిన్సిపాల్! మృధులకూడా ఆమె వెనకే నడిచి స్వర్ణకుమారికి వినమ్రంగానమస్కరించింది. స్వర్ణకుమారి చిరునవ్వుతో వారిరువురికీ ప్రతినమస్కారం చేసింది.

''ఐ థింక్ అయామ్ నాట్ లేట్!'' వాళ్లతోబాటు నడుస్తూ అన్నది స్వర్ణకుమారి.

''లేదండీ! ప్రోగ్రామ్ సరిగ్గా ఆరున్నరకి ప్రారంభించాలని అనుకుంటున్నాం'' అని బదులిచ్చింది ప్రిన్సిపాల్.

ఆ తర్వాత ప్రిన్సిపాల్ మృధులను స్వర్ణకుమారికి పరిచయం చేసింది.


''ఈ అమ్మాయి మృధుల. ఫైనలియర్ స్టూడెంట్! కాలేజీ కల్చరల్ కమిటీ సెక్రటరీ!'' అన్నది.

స్వర్ణకుమారి మృధులవంక చూస్తూ ''అవునవును గుర్తుంది. ఆరోజు నన్ను ఆహ్వానించడానికి మీతోపాటు మాయింటికి వచ్చింది కదూ!'' అన్నది.

అవునన్నట్లుగా తలాడించింది మృధుల!

జడ్జి స్వర్ణకుమారి మృధులను బాగా ఆకట్టుకుంది. ఆమెను ఎంత చూసినా తనివితీరటంలేదు మృధులకు. దాదాపు నలభై ఐదేళ్లుంటాయి స్వర్ణకుమారికి. పట్టుచీరలోనిండుగా, హుందాగా వుంది. ఎర్రసింధూరం ఆమెనుదుటిమీద వింతశోభను చేకూరుస్తూ వుంది. ముఖంలో అనిర్వచనీయమైన తేజస్సు! కళ్లలో గాంభీర్యం, తీక్షణత తొణికిసలాడుతున్నాయి. జడ్జిగా ఆమె పేరు ప్రఖ్యాతులను, ప్రతిభా పాటవాలను గురించి విన్నది మృధుల. మనసులో ఆమె అంటే మంచి అభిప్రాయం ఏర్పడిపోయింది. ఇప్పుడు ఆమెను ప్రత్యక్షంగా చూడంతో ఆ అభిమానం ఆరాధనగా మారింది.

స్టేజికి ముందు వేసివున్న కుర్చీలలో జడ్జిగారిని కూర్చోబెట్టింది ప్రిన్సిపాల్. తర్వాత తనూ ఆమె ప్రక్కనే



ఆసీనురాలైంది.

ప్రోగ్రాం ఏర్పాట్లు చూడడానికి స్టేజిపైకి ఎక్కింది మృధుల!

జడ్జి స్వర్ణకుమారి ఆడిటోరియంలో ప్రవేశించడంతో విద్యార్థినులుగలభా తగ్గించి క్రమశిక్షణతో కూర్చున్నారు.

స్టేజిమీద ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ హడావిడిగా క్రిందికీ, పైకీ తిరుగుతున్నది మృధుల!

కాలేజీకి సంబంధించిన విషయాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకుంటూ వుంది స్వర్ణకుమారి. అప్పుడప్పుడు ఆమె దృష్టి మృధులమీదికి వెళుతూ వుంది. అరేంజ్‌మెంట్స్ చూస్తూ, అందరికీ ఆదేశాలిస్తూ చకచకా తిరుగుతున్న మృధుల జడ్జి స్వర్ణకుమారిని బాగా ఆకర్షించింది. అందంగా వుంది అని చెప్పలేంకాని మృధులలో ఏదో తెలియని ఆకర్షణ వుంది. కట్టుకున్నది కాటన్ చీరే అయినా చాలా పొందికగా, చక్కగా వుంది. మంచి కమాండింగ్ పవర్ వున్న అమ్మాయిగా అనిపించింది స్వర్ణకుమారి మనసుకి. ఎందుకో ఆ అమ్మాయిని గురించి మరికొన్ని వివరాలు తెలుసుకోవాలనిపించింది ఆమెకి!

''ఈ అమ్మాయి మంచి యాక్టివ్‌గా వుంది కదండీ?'' మృధులవంక చూపిస్తూ ప్రిన్సిపాల్‌ని అడిగింది స్వర్ణకుమారి.

''అవునండీ! కల్చరల్ యాక్టివిటీస్‌లోనేకాదు. చదువులో కూడా చాలా చురుకైన అమ్మాయి మృధుల. తప్పకుండా ఫస్ట్ క్లాస వస్తుంది. చాలా తెలివితేటలున్నాయి. అణకువ, మంచితనం, అవసరం అయినప్పుడు మొండిధైర్యం అన్నీ వున్నాయి మృధులలో. మిడిల్ క్లాస ఫ్యామిలీ! వాళ్ళ నాన్న పోలీస్ కానిస్టేబుల్! ఈరోజు ప్రోగ్రాం మొత్తం తనే ఆర్గనైజ్ చేసింది. అంతేకాదు. తను మంచి రచయిత్రి కూడా. ఈరోజు ప్రదర్శించబోయే నాటికను తనే వ్రాసి, డైరెక్ట్ చేసింది.''

ప్రిన్సిపాల్ ఉత్సాహంగా చెప్పుకుపోతున్నది మృధులను గురించి.

శ్రద్ధగా వింటున్నది జడ్జి స్వర్ణకుమారి.

మృధుల స్టేజిమీదకు వచ్చి మైక్‌ముందు నిలుచుంది.

''గుడ్ ఈవెనింగ్! ఈనాటి మన కాలేజ్‌డే ఫంక్షన్‌కి ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ స్వర్ణకుమారిగారికి, కళాశాల ప్రిన్సిపాల్ సుకుమారిగారికి, సహ విద్యార్థినులకు, వారి తల్లిదండ్రులకు నా నమస్కారములు!

ముఖ్య అతిథి జడ్జి స్వర్ణకుమారిగారిని, ప్రిన్సిపాల్‌గారిని వేదికపైకి వచ్చి తమ స్థానాలను స్వీకరించవలసినదిగా ఆహ్వానిస్తున్నాను''

అని ఆహ్వానం పలికి పక్కకు తప్పుకుంది మృధుల!

స్వర్ణకుమారి తన కుర్చీలోనుండి లేచి నిలబడి వేదిక ఎక్కసాగింది. ప్రిన్సిపాల్ ఆమెను అనుసరించింది.

విద్యార్థినుల కరతాళ ధ్వనులతో ఆడిటోరియం మార్మోగింది.

స్వర్ణకుమారి సభికులకు నమస్కరించి వేదికమీద మృధుల చూపించిన కుర్చీలో కూర్చుంది. ఆ ప్రక్కనే వున్న ఇంకో కుర్చీలో ప్రిన్సిపాల్ కూర్చున్నది.

మృధుల మళ్లీ మైక్ ముందుకు వచ్చింది.

''ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఇలాంటి ఉత్కృష్టమైన రోజునే మన కాలేజ్‌డేకూడా జరుపుకోవడం చాలా ముదావహం. పైగా ఇలాంటి రోజున మహిళాలోకం గర్వించదగ్గ జడ్జి స్వర్ణకుమారిగారు



మన కార్యక్రమానికి చీఫ్‌గెస్ట్‌గా రావడం మనకందరికీ గర్వకారణం!''

విద్యార్థినుల చప్పట్లు!

ఒక్క క్షణం ఆగిమళ్లీ కొనసాగించింది మృధుల!

''సమాజంలో మహిళల స్థానం, వారి పరిస్థితులు ఎంతటి దయనీయ స్థితిలో వున్నాయో నేను ప్రత్యేకించి

చెప్పనవసరంలేదు. స్త్రీలపై అత్యాచారాలు, వరకట్న చావులు, హత్యలు గురించి మనం ప్రతిరోజూ పేపర్లలో చూస్తున్నాం, వింటున్నాం. ప్రభుత్వం ఎన్ని శాసనాలు చేసినా, ఎంత సహకారం అందించినా మహిళల జీవన స్థితిలో మెరుగు కనిపించడంలేదు. తరతరాలుగా దోపిడికి గురవుతున్న ఒకే ఒక వర్గం - స్త్రీలు అని కారల్‌మార్క్స్ ఏనాడో చెప్పిన మాట ఈనాటికీ వాస్తవమై వుందంటే మనం సిగ్గుపడాల్సిన విషయం ఇది. మహిళలలో చైతన్యం, మానసిక విప్లవం ఎంతో అవసరం. సాంప్రదాయపు సంకెళ్లను ఛేదించుకుని ప్రగతిపథంలో మహిళాలోకం పయనించాలి. అందుకు పునాదులు మన విద్యార్థిలోకం వేయాలి. మనం ఆదర్శవంతంగా, ఆశయాలకు అంకితమై జీవనపథాన నడవాలి.

''యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా!'' అనే ఆర్యోక్తి సమాజంలో భాసిల్లేటట్లుగా మనం కృషిచేయాలి. ఈ విషయంలో జడ్జి స్వర్ణకుమారిగారు మనకు తన అమూల్యమైన సందేశాన్ని అందించవలసిందిగా కోరుచున్నాను'' అంటూ స్వర్ణకుమారివైపుచూసి ప్రక్కకు తప్పుకుంది మృధుల!

జడ్జి స్వర్ణకుమారి మైక్‌ముందుకు వచ్చి నిలబడి సభికులకు నమస్కరించింది.

తర్వాత తన ప్రసంగాన్ని ప్రారంభించింది.

''అంతర్జాతీయ మహిళా దినోత్సవంరోజునే ఈ మహిళా కళాశాల వార్షికోత్సవం నిర్వహించడం కాకతాళీయమో కాదో నాకు తెలీదుకానీ చాలా సందర్భోచితంగా వుందని మాత్రం చెప్పగలను. సమాజంలో నేటి మహిళల స్థితిగతులనుగురించి, వారి సమస్యలనుగురించి మీ కల్చరల్ సెక్రటరీ మృధుల అతి క్లుప్తంగా చెప్పినా భావగర్భితంగా, ఆలోచింపజేసేవిధంగా చెప్పింది. తను చెప్పినట్లుగా నేటి మహిళా లోకంలో మానసిక విప్లవం, భావచైతన్యం ఎంతో అవసరం. ఇది చట్టాలద్వారానో, శాసనాలద్వారానో సాధ్యమయ్యేదికాదు. ఈ మార్పుసమాజంలోనుండి రావాలి. మహిళల మనస్సుల్లోనుండి జనించాలి. అన్యాయాలను ఎదిరించడం, అణగద్రొక్కే విధానాలను, సంప్రదాయాలను నిరసించడం జరగాలి. కర్మ సిద్ధాంతం చైతన్యభావాలకు సమాధి కడుతున్నది. మన బ్రతుకు, మన భవిష్యత్తు మన చేతుల్లో వుందనే సత్యాన్ని ప్రతి మహిళ గుర్తించాలి. ప్రభుత్వపరంగా, చట్టపరంగా సహాయ సహకారాలు అందించడానికి మాలాంటి అధికారులు ఎప్పుడూ సంసిద్ధంగా వుంటారు''

స్వర్ణకుమారి ఉపన్యాసధోరణి సభికులను బాగా ఆకట్టుకుంది. ఆమె వాగ్ధాటి, సోదాహరణంగా కొన్ని సమస్యలను, వాటి పరిష్కారాలను ఆమె వెల్లడించిన తీరుకి సభికులు ఆనందాతిశయంతో హర్షధ్వానాలు చేశారు.

స్వర్ణకుమారి ఉపన్యాసంవల్ల మృధుల బాగా ప్రభావితురాలైంది.

లాయర్ కావాలనే ఆలోచనకు ఆ క్షణంలోనే మనసులో బీజం పడింది.

ఆ తర్వాత ప్రిన్సిపాల్ రెండు మాటలు మాట్లాడి కళాశాల వార్షిక నివేదిక చదివింది.

మృధుల మళ్లీ మైక్ ముందుకొచ్చింది.

''ఇప్పుడు కళాశాల విద్యార్థినులచే ఫాన్సీ డ్రస్సులు, ఆ తర్వాత మేలుకొలుపు అనే నాటిక ప్రదర్శింపబడతాయి. అందరూ తిలకించి ఆనందించి ప్రోత్సహించవలసిందిగా ప్రార్థన!'' అని అనౌన్స్ చేసింది.

స్వర్ణకుమారి, ప్రిన్సిపాల్ స్టేజి దిగి ముందువరుసలోని తమ స్థానాల్లో ఆశీనులయ్యారు.

పది నిమిషాల అనంతరం ఫాన్సీ డ్రస్సులు ప్రారంభం అయ్యాయి. దాదాపు పదిహేనుమంది విద్యార్థినులు

రకరకాల వేషధారణగావించి అందరినీ అలరించారు. ఫ్యాన్సీ డ్రస్సులలో కేవలం వినోదాన్ని అందించే చార్లీ చాప్లిన్, సోది చెప్పే మనిషి, పిచ్చివాడు, రాజకీయ నాయకుడు లాంటి పాత్రపోషణే కాకుండా ఉత్తేజపరిచే ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు, ఇందిరాగాంధీ, మదర్ థెరిస్సాలాంటి పాత్రలుకూడా ప్రదర్శించడం స్వర్ణకుమారి మనసుని బాగా ఆకట్టుకుంది.

ఫ్యాన్సీ డ్రస్సుల కార్యక్రమం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయని చెప్పడానిక ఇసభలో మార్మోగిన హర్షధ్వానాలే తార్కాణం!

ఆ తర్వాత 'మేలుకొలుపు' నాటిక ప్రదర్శన ప్రారంభమయింది. ఎనిమిది మంది పాత్రధారులతో దాదాపు నలభై నిమిషాలు సాగింది ఆ నాటిక. సమాజాన్ని ప్రతిబింబించే రీతిలో సాగింది ఆ నాటిక రచన. పాత్రలు పాత్రలుగా కాకుండా నేటి సమాజంలోని వివిధ వ్యక్తులను ప్రతిబింబించాయి. అన్యాయానికి గురవుతున్న వివిధ వర్గాల స్త్రీ పాత్రలు ఆ నాటికలో ప్రధాన ఆకర్షణ. అన్యాయానికి తలఒగ్గి బ్రతకకుండా, జీవితం బలితీసుకోకుండా విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకుని బ్రతుకుని, భవిష్యత్తుని తీర్చిదిద్దుకున్న మహిళల కథ ఆ నాటిక ఇతివృత్తం.

నాటిక జరుగుతున్నంతసేపు ప్రేక్షకులు మంత్రముగ్ధులైనట్లు కుర్చీలలో కదలకుండా కూర్చున్నారు. సహజంగా ఎంతో అల్లరిచేసే ఆకతాయి విద్యార్థినులుకూడా ఆ నాటికలో లీనమైపోయారు. నాటిలో సంభాషణలు తుపాకీ గుళ్లలా పేలాయి. ప్రతి సంభాషణ గుండెలను స్పృశించే శక్తి కలిగి వుంది. కొన్నికొన్ని సంభాషణలకు విద్యార్థినులు తీవ్రంగా స్పందించి హర్షధ్వానాలతో, కరతాళ ధ్వనులతో తను ఆనందాన్ని వ్యక్తం చేశారు.

జడ్జి స్వర్ణకుమారిని కూడా ఆ నాటిక బాగా ఆకట్టుకుంది.

'రియల్లీ ఫెంటాస్టిక్!' ప్రిన్సిపాల్‌తో అన్నది.

ఆ తర్వాత బహుమతి ప్రదానం కార్యక్రమం ప్రారంభమయింది. వివిధ పోటీలలో గెలుపొందిన అనేకమంది విద్యార్థినులకు జడ్జిగారి చేతులమీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమమే దాదాపు అర్ధగంట

## భయం

''ఏమండీ, ఆఫీసుకా?''

''అవునే...''

''ఓ పదిరూపాయలు ఇవ్వండి''

''లేవే''

''పోనీ ఒక ఐదైనా చూడండి''

''లేవే''

కనీసం ఒక రెండ్రూపాయలైనా''

''అబ్బా పైసాకూడా లేవే''

''అమ్మయ్య, ఇక ఆఫీసుకి వెళ్లిరండి, నాకు భయంలేదు''



– కలగ విజయలక్ష్మి (విస్సన్నపేట)

పైన పట్టింది.

బహుమతి ప్రదానం చేసిన తర్వాత స్వర్ణకుమారి మైక్‌ముందుకు వెళ్లి నిలుచుని ప్రేక్షకులనుద్దేశించి మాట్లాడసాగింది.

"సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలలో బహుమతి ప్రదానం జరిగాక ఉపన్యాసాలంటే ఏవీ వుండవు. వుండకూడదు. కానీ నేనిలా మాట్లాడడానికి తగిన కారణం వుంది. ఇప్పుడు చూసిన మేలుకొలుపు అనే నాటిక నన్నిలా మాట్లాడేలా చేస్తున్నది. ఈ నాటిక వ్రాసిందీ, డైరెక్ట్ చేసి ప్రదర్శింపజేసిందీ ఒక విద్యార్థిని అంటే నేను అంత సులభంగా నమ్మలేకపోతున్నాను. నిజంగా అంత గొప్పగా వుంది ఈ నాటిక. స్త్రీల సమస్యలనుగురించి ఎంతో గొప్ప అవగాహన, వాటి పరిష్కారం పట్ల శ్రద్ధ, ఆసక్తి ఈ రచయిత్రిలో వున్నాయి. భావాలు కలిగి వుండడమేకాదు. వాటిని వ్యక్తీకరించిన తీరుకూడా ఎంతో ఘనంగా వుంది. సమస్యను ప్రతిబింబించడమే కాకుండా దానికి పరిష్కారమార్గాన్నికూడా చూపించగలిగింది. స్త్రీలలో భావచైతన్యానికి, మానసిక పరిణతికి ఇలాంటి నాటికలు ఎంతో దోహదం చేస్తాయి. ఈ నాటిను వ్రాసిన మిస్ మృధులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను" అని చెప్పడంతో విద్యార్థినులు ఆనందంతో కేరింతలుకొట్టారు.

మృధుల స్టేజిమీదకు వచ్చి సవినయంగా అందరికీ నమస్కరించింది.

"కంగ్రాట్యులేషన్స్ మిస్ మృధులా! యు హ్యేవ్ డన్ ఎ గుడ్ జాబ్!" అంటూ మృధులను అభినందించింది స్వర్ణకుమారి.

జడ్జిగారి అభినందనలను అందుకున్న ఆనందం మృధుల ముఖంలో ప్రతిఫలించింది.

స్వర్ణకుమారి బయలుదేరడానికి సిద్ధం అయింది. ఆమెతోపాటు కారుదాకా ప్రిన్సిపాల్‌తో కలిసివెళ్లింది మృధుల.

కారులో కూర్చుని అందరికీ నమస్కరించింది స్వర్ణకుమారి. అందరూ వీడ్కోలు చెబుతుండగా కారు బయలుదేరి వెళ్లిపోయింది.

ఫంక్షన్‌కు వచ్చిన విద్యార్థినులు, తల్లిదండ్రులు అందరూ వెళ్లిపోయారు.

మృధులతోపాటు నలుగురైదుగురు విద్యార్థినులు ఆడిటోరియంలో వున్నారు.

ప్రిన్సిపాల్ అక్కడికి వచ్చింది.

"టైం తొమ్మిది దాటింది. ఈ కుర్చీలు ఇవన్నీ రేపుసర్దుకోవచ్చు. ఇక బయలుదేరి ఇళ్లకు వెళ్లండి" అని చెప్పింది.

తనకోసం వేచివున్న ఆటో ఎక్కి వెళ్లిపోయింది ప్రిన్సిపాల్ సుకుమారి.

మృధుల ఆడిటోరియం బయటకు వచ్చి తనకోసం తండ్రిగాని, తమ్ముడుగాని వచ్చారేమోనని చూసింది. ఎవరూ కనిపించలేదు.

తల్లితోతను ప్రత్యేకించి చెప్పివచ్చినా తనకోసం ఎవరూరాకపోవడం మృధులకు ఆశ్చర్యం అనిపించింది. ఆలోచిస్తూ మళ్లీ ఆడిటోరియం లోపలికి నడిచింది.

మిగిలిన ఫ్రెండ్స్ ఇళ్లకు బయల్దేరడానికి తయారుగా వున్నారు.

"ఏమే మృధులా! ఇంటికి రావా ఏమిటి? ఇంకా బయటికి లోపలికి తారట్లాడుతున్నావు?" అని అడిగింది అరుణ.

''మా నాన్ననిగాని, తమ్ముడిని గాని పంపించమని అమ్మతో చెప్పివచ్చానే! కాని ఇంతవరకు ఎవ్వరూ రాలేదు. అదే నాకు ఆశ్చర్యంగా వుంది. టైంకూడా తొమ్మిదిన్నర దాటింది'' అని బదులిచ్చింది మృధుల.

''పోనీ మనమే మృధులని వాళ్లింటిదగ్గర దింపేసి, ఆ తర్వాత మన ఇళ్లకు వెళితేనో!'' సరళ సలహా ఇచ్చింది.

''వెధవ సలహా నువ్వూను. మృధుల వుండేది పోలీస్ క్వార్టర్స్‌లో! పోలీసులమీద పత్రికలలో పడే జోక్స్, కార్టూన్స్‌చూశాకకూడా మనలాంటి వయసులో వున్న ఆడపిల్లలు అటువైపు వెళ్లడం ఏమంత శ్రేయస్కరం?'' ఒకమ్మాయి జోక్ చేసింది.

ఆ జోక్‌కి మిగిలినవాళ్లంతా ఫకాలున నవ్వారు.

మృధుల ఆ జోక్స్ ఎంజాయ్ చేయలేకపోతున్నాది. వాళ్ల నవ్వులలో పాలుపంచుకోలేకపోతున్నది. ఇదీ అని తెలియని అస్థిమిత భావం ఏదో ఆమె మనసులో కలకలం సృష్టిస్తూ వుంది.

ఇంతలో ఆడిటోరియం ముందు స్కూటర్ ఆగిన శబ్దం వినిపించింది.

ఆత్రంగా మృధుల బయటకు నడిచింది. ఆమెను అనుసరించారు అరుణ, సరళ!

స్కూటర్ దిగుతున్న తమ ప్రక్కింటి సుబ్బారావుగారుకనిపించాడు మృధుల కళ్లకి!

ఏదో తెలియనిభయంతో మృధుల గుండెలు దడదడలాడాయి.

''ఏమిటంకుల్ ఇలా వచ్చారు? నాకోసమా?'' అతనికి ఎదురెళ్లి ఆత్రంగా ప్రశ్నించింది మృధుల.

ఆయనకు దాదాపు మృధుల తండ్రి నారాయణరావు వయసే వుంటుంది. చాలా మంచి వ్యక్తి. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ వుంటాడు. ఎవరికి ఎలాంటి సహాయం అవసరమైనా ముందుంటాడు.

ఎప్పుడూ చూడనివిధంగా ఆయన ముఖం గాంభీర్యంతో నిండివుండడం మృధులకు భయం కలిగించసాగింది.

''అమ్మా మృధులా! నాతోరా! మనం అర్జంటుగా ఆసుపత్రికి వెళ్లాలి!'' జీరవోయిన స్వరంతో చెప్పాడు సుబ్బారావు.

## ముల్లంగి మహిమ



కాయగూరలలో సంవత్సరం పొడుగునా వచ్చేది ముల్లంగి దుంప. ముల్లంగి రసం మంచి ఆకలి పుట్టిస్తుంది. ఉడకబెట్టిన ముల్లంగి మలబద్ధతను నివారిస్తుంది. కడుపుబ్బరానికి కూడా ముల్లంగి పంచదార కలిపి ఇవ్వవచ్చు. అనేక అజీర్ణ రోగాలకు ముల్లంగి ఆకులు మంచివి. తాజా ముల్లంగి రసం వల్ల అగ్నిదీప్తి కలుగుతుంది. ఆకలి పుడుతుంది. మంచి జీర్ణకారి. తాజా ముల్లంగి ముంపలు మూలశంక (మూలలు) వ్యాధితో బాధపడేవారికి ఎంతో మేలుచేస్తుంది.

- శ్రీకొండ

మృధులకు ప్రైప్రాణాలు పైనే పోయాయి.

''ఏమైంది అంకుల్? త్వరగా చెప్పండి. నాకు భయంగా వుంది'' అన్నది భయంగా.

ఎలా చెప్పాలో, ఏం చెప్పాలో అర్థంకానట్లు ఆయన మౌనంగా నిలుచుండిపోయాడు. ఒక్క క్షణం ఆలస్యంకూడా భరించలేనట్లు ఆయన భుజాలు పట్టుకుని ఏడుస్తూ ''చెప్పండి అంకుల్! ప్లీజ్! ఏమైంది?'' అని ప్రశ్నించింది.

సుబ్బారావు మృధుల తలపై చెయ్యివేసి నిమురుతూ, ''అధైర్యపడకమ్మా! భయపడవలసింది ఏమీ లేదు. మీ అమ్మా నాన్న ఏదో మాట మాట అనుకున్నట్లున్నారు. మీ అమ్మ కాస్త తొందరపడి కిరోసిన్ పోసుకుని అంటించుకుంది. అందరం కలిసి వెంటనే హాస్పిటల్‌కి తీసుకెళ్లాం'' అని చెబుతున్న సుబ్బారావును గట్టిగా పట్టుకుని ''అమ్మా!'' అంటూ పెద్ద కేకవేసింది మృధుల!

అరుణ, సరళ ఇద్దరూ చప్పున వెళ్లి మృధులను పట్టుకున్నారు.

''నన్ను తీసుకెళ్లండి! అర్జంటుగా అమ్మను చూడాలి!'' అంటూ రోదించసాగింది మృధుల.

''మృధులా! ఏమిటిది? నిన్ను తీసుకెళ్లడానికేగా ఆయన వచ్చారు. పద! వెళ్లి స్కూటర్ ఎక్కు!'' అంటూ సర్దిచెప్పారు.

సుబ్బారావుస్కూటర్ ఎక్కి కూర్చుని స్టార్ట్ చేశాడు.

మృధుల వెనుక సీట్లో కూర్చుంది.

స్కూటర్ బయలుదేరింది.

''అంకుల్! మా అమ్మకి ఏం కాలేదుగదూ?'' మళ్లీ అడిగింది మృధుల.

''ఏం కాదమ్మా! భయపడకు. కాసేపట్లో మీ అమ్మను చూస్తావుగదా!'' అంటూ స్కూటర్‌ని వేగంగా హాస్పిటల్ వైపు పోనివ్వసాగాడు సుబ్బారావు.

పది నిమిషాల తర్వాత హాస్పిటల్ కాంపౌండ్‌లోకి ప్రవేశించింది స్కూటర్!

అది ప్రభుత్వ ఆసుపత్రి!

ఆసుపత్రి ఆవరణలో ఎక్కడా లైట్లు వెలగడంలేదు. పెద్ద పెద్ద చెట్లు ఆ చీకట్లో భయం సృష్టించేవిధంగా వున్నాయి. అక్కడి వాతావరణమే ఏదో విధంగా వున్నాయి. అక్కడి వాతావరణమే ఏదోవిధంగా అనిపించసాగింది మృధులకి.

స్కూటర్‌ను నేరుగా ఎమర్జెన్సీ వార్డు దగ్గరకు తీసుకెళ్లి ఆపాడు సుబ్బారావు.

చప్పున స్కూటర్ దిగి ఆ వార్డువైపు పరుగుతీసింది మృధుల. వార్డు బయటనే ఆమెకి కనిపించారు తండ్రి, తమ్ముడు.

మృధులను చూడగానే పరుగున వచ్చి వాటేసుకుని ''అక్కా!'' అంటూ ఏడవసాగాడు కిషోర్!

మృధులకు కూడా దుఃఖం ఆగడంలేదు.

తండ్రివైపు నడుస్తూ ''నాన్నా! ఎలా వుంది అమ్మకు?'' అని ప్రశ్నించింది.

నారాయణరావు బాగా డీలా పడివున్నాడు. వయసు రెట్టింపు అయినట్లు నీరసించి వున్నాడు. కదిలిస్తే కన్నీళ్లు టపటపా రాలేవిధంగా వున్నాడు. తండ్రిని గట్టిగా పట్టుకుంది మృధుల!

''ఆపరేషన్ థియేటర్లో వుందమ్మా! కొన్ని గంటలు గడిస్తేకాని ఏ సంగతి చెప్పలేం అంటున్నారు'' గద్గద

స్వరంతో కూతురికి చెప్పాడు నారాయణరావు.

''అసలేం జరిగింది నాన్నా?'' అని ప్రశ్నించింది మృధుల.

అతను సమాధానం చెప్పబోతుండగా సుబ్బారావు అక్కడికి వచ్చాడు.

''అమ్మాయ్! ఇక్కడెందుకుకు మీరు? నాన్ననూ, తమ్ముడినీ తీసుకుని దూరంగా వున్న ఆ వరండాలో కూర్చో. నేను ఆపరేషన్ థియేటర్‌దాకా వెళ్లి పరిస్థితి కనుక్కుని వస్తాను'' అని మృధులతో చెప్పి చకచకా మెట్లెక్కి థియేటర్‌వైపువెళ్లాడు.

తండ్రినీ, తమ్ముడినీ చెరొక చేత్తో పట్టుకుని నడిపించుకుంటూ ఆ వార్డుకి చివరగా వున్నవరండాలోకి వచ్చింది. అక్కడ వున్నబల్లమీద కూర్చున్నారు ముగ్గురూ.

అమ్మ ఎందుకిలా చేసింది? ఎందుకింత తొందరపడింది? అంత అవసరం ఏమొచ్చింది ఆమెకు?

ఈ ప్రశ్నలు మృధుల మనస్సులో అల్లకల్లోలం సృష్టిస్తున్నాయి. తండ్రి ఇప్పుడున్న పరిస్థితులలో అవన్నీ అడిగి ఆయన్ని బాధపెట్టడంకూడా సమంజసంగా తోచలేదు.


కిషోర్ బల్లమీద నిస్సత్తువగా వాలిపోయి పడుకున్నాడు.

నారాయణరావు కూతురు భుజంమీద తల వాల్చాడు. ఎంత నిగ్రహంగా వుందామనుకున్నా అతనికి సాధ్యం కావడంలేదు. భార్య ఎందుకిలా తొందరపడిందా అనే ప్రశ్న ఒకవైపు, భార్య బ్రతుకుతుందా లేదా అనే భయం మరొకవైపు నారాయణరావు మనసుని కలతపెట్టసాగాయి.

ఇంతలో అక్కడికి సుబ్బారావు వచ్చాడు.

''ఆపరేషన్‌చేస్తున్నారు. పరిస్థితి ఆందోళనకరంగానే వుందంటున్నారు. మరణవాఙ్మలం తీసుకోవడంకోసం మేజిస్ట్రేట్‌గారికి కూడా మెసేజ్ పంపించారు ఇప్పుడే! మీరు గుండెధైర్యంతో వుండండి. నేను డాక్టర్లతో మాట్లాడి వస్తాను'' అంటూ హడావిడిగా వెళ్లిపోయాడు.

నారాయణరావు దుఃఖాన్ని నిగ్రహించుకోలేక సతమతమవుతూ వున్నాడు. మృధులకు కూడా దుఃఖం ఆగడంలేదు. కాని తను బెంబేలుపడి ఏడుస్తూ కూర్చుటే తండ్రికీ,తమ్ముడికీ ధైర్యం చెప్పేదెవరు? అందుకే



బలవంతాన దుఃఖాన్ని అదిమిపెట్టుకుంది. ఏనాడూ చలించని తండ్రి ఈరోజు ఈవిధంగా ఆవేదన చెందడం, ఆక్రోశించడం ఆమె మనస్సుని కలిచివేస్తున్నాయి.

''నాన్నా! అసలేం జరిగింది?'' తండ్రిని ప్రశ్నించింది మృదుల.

నారాయణరావు దుఃఖాన్ని నిగ్రహించుకుంటూ చెప్పసాగాడు.

◆ ◆ ◆

ఆ రాత్రి డ్యూటీనుండి నారాయణరావు ఇంటికి వచ్చేసరికి ఎనిమిది దాటింది.

కిషోర్ పుస్తకాలకోసం ఎవరో ఫ్రెండ్ రూమ్‌కి వెళ్లి అప్పటికింకా తిరిగి రాలేదు.

కృష్ణవేణి వంట పనంతా పూర్తిచేసుకుని హాల్లో కూర్చుని వుంది.

''అమ్మాయి కాలేజీకి వెళ్లిపోయిందా? ఏవో ప్రోగ్రామ్స్ వున్నాయనుకుంటాను ఈరోజు కాలేజీలో'' ఇంట్లోకి రాగానే భార్యను అడిగాడు నారాయణరావు.

''వెళ్లింది. మీరొస్తే అక్కడికి పంపమనికూడా చెప్పి వెళ్లింది'' భర్తకు బదులిచ్చింది కృష్ణవేణి.

ఇంట్లో పిల్లలిద్దరూ లేకపోవడంతో భర్తతో తన నగల విషయం ఆరోజు గట్టిగా తేల్చుకోవాలని నిర్ణయించుకుంది కృష్ణవేణి. ఆమె మెడలోని తాళిబొట్టు సరుదుని కూతురు పరీక్ష ఫీజుకోసం, బట్టలకోసం కుదువపెట్టి చాలాకాలం అయింది. ఇంకో పది రోజుల్లో కృష్ణవేణి తమ్ముడి కూతురి పెళ్లి. ఆ పెళ్లికి వెళ్లడంకోసం తన నగ తెచ్చివ్వమని చాలా రోజులుగా భర్తను సాధిస్తున్నది కృష్ణవేణి. అయితే డబ్బు సర్దుబాటుకాక ఆమె కోర్కెను తీర్చడంలేదు నారాయణరావు.

ఆ విషయంగా భర్తతో చాలా తీవ్రస్థాయిలో వాగ్వివాదానికి దిగింది కృష్ణవేణి. మనసులోని అసంతృప్తిని, అశాంతిని అసహ్యం రూపంలోకి మార్చి భర్తను నానా మాటలు అన్నది. చాలాసేపు సహనం వహించాడు నారాయణరావు. అసలే ఆరోజు అతని మనసంతా చికాకుగా వుంది. స్టేషన్లో ఎస్.ఐతో గొడవపడి వచ్చాడు.

తను ఎన్ని విధాలుగా రెచ్చిపోతున్నా భర్తలో ఎలాంటి చలనం కనిపించకపోవడం కృష్ణవేణి ఉక్రోషాన్ని రెట్టింపు చేసింది.

''నేనుగనక ఇన్నాళ్లూ మీతో, ఈ దరిద్రంతో కాపురం చేస్తున్నాను. ఇంతకంటే చావు నయం!'' అన్నది అక్కసుతో.

ఏనాడూ ఆవేశపడని, మాటజారని నారాయణరావు ఆ క్షణంలో తొందరపడ్డాడు. స్టేషన్లో ఎస్.ఐతో పడిన గొడవ అతని మనసుని బాధిస్తూ వుండడంకూడా అందుకు కారణం అయింది.

''ఛస్తే చావు. ఎవడ్ని బెదిరిస్తావు?''

నారాయణరావు నోటివెంట ఆ మాట రావడమే తడవు. కృష్ణవేణి ఆవేశంగా వంటింట్లోకి వెళ్లి తలుపేసుకుంది. భార్య నిజంగా అన్నంతపనీ చేస్తుందని ఏమాత్రం ఊహించలేదు నారాయణరావు.

భార్య కేకలతో చుట్టుప్రక్కలవాళ్లు వచ్చి చేరారు. తలుపులు పగలగొట్టి వంటింట్లోకి వెళ్లారు. మంటలలో చిక్కుకుని హాహాకారాలు చేస్తుంది కృష్ణవేణి. ఎవరో వెళ్లి అంబులెన్స్‌కి ఫోన్‌చేసి వచ్చారు. పదినిమిషాల్లో అంబులెన్స్ వచ్చింది.

కృష్ణవేణిని హాస్పిటల్‌కి తీసుకొచ్చారు.

◆ ◆ ◆

చెప్పడం ఆపి రోదించసాగాడు నారాయణరావు.

తండ్రిని ఆ స్థితిలో చూసి మృధుల మనసు ద్రవించింది.

తల్లి ఎందుకిలా చేసింది? తర్వాత పరిణామాలను గురించికానీ, బిడ్డలనుగురించికానీ ఆలోచించలేకపోయిందా? తల్లి మనసు ఇంత బలహీనమైందా? ఆమెలో అసంతృప్తి, అశాంతి అంత తీవ్రస్థాయికి చేరిందా? ఇంత చిన్న విషయానికి తల్లి ఈ విధంగా తొందరపడి తమ జీవితాలని అశాంతిపాలు చేయడం ఆమె మూర్ఖత్వం కాదా?

మృధుల ఆలోచనలను భగ్నం చేస్తూ నారాయణరావు అడిగాడు.

''ఏం తల్లీ మౌనంగా వుండిపోయావు? నేను తొందరపడ్డాననీ, తప్పుచేశాననీ నువ్వు అనుకుంటున్నావా?''

తండ్రి అలా దీనంగా అడుగుతుంటే మృధులకు కన్నీళ్లు వచ్చాయి.

''లేదునాన్నా! ఇందులో మీ దోషం లేదనీ, వుండదనీ నాకు తెలుసు'' అన్నది తండ్రిని ఓదారుస్తూ.

ఇంతలో ఆ వార్డు ముందు కారు ఆగింది. అందులోనుండి జడ్జి స్వర్ణకుమారి దిగింది.

మృధుల ఆశ్చర్యపోయింది. తన తల్లిదగ్గర మరణవాఙ్మలం తీసుకోవడంకోసం వచ్చిందన్నమాట అనుకుంటూ ఆమెకు ఎదురుగా వెళ్లింది.

మృధులను చూస్తూనే స్వర్ణకుమారి ఆశ్చర్యపోయింది.

''మృధులా! ఈవేళప్పుడు ఇక్కడ నువ్వు...'' అంటూ ఆగిపోయింది.

''ఆత్మహత్యా ప్రయత్నం చేసి ఇప్పుడు హాస్పిటల్‌లో వున్నది మా అమ్మ మేడమ్!'' జీరబోయినగొంతుతో పలికింది మృధుల.


''ఈజిట్! అయాం సారీ మృధులా!'' అన్నది సానుభూతిగా.

ఇంతలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హడావిడిగా వచ్చాడు అక్కడికి.

''పేషంట్ మరణించింది మేడమ్!'' జడ్జి స్వర్ణకుమారితో చెప్పాడు అతను.

నారాయణరావు భోరున విలపిస్తూ అక్కడే కూలబడిపోయాడు.

## పెన్షన్



**పెన్షన్ డబ్బులు తీసుకునేందుకు ట్రెజరీ ఆఫీసుకు వెళ్లాడు** నారాయణరావు.

అక్కడి గుమాస్తా నారాయణరావు వైపు చూసి ''నోట్లు చాలా పాతబడిపోయి మురికిగా వున్నాయి సార్'' అన్నాడు.

''ఫర్వాలేదు. ఇవ్వు'' అన్నాడు నారాయణరావు

''వాటిమీద బాక్టీరియా వుంటుందేమో సార్'' జోక్ చేస్తున్నట్లుగా అంటూ నోట్లిచ్చాడు గుమాస్తా.

''నీ పిచ్చిగానీ... మీరిచ్చే పెన్షన్ డబ్బులమీద ఆవిమాత్రం ఎట్లా బతుకుతాయయ్యా?''

**-పి.ఆర్.బద్దిగం (కరీంనగర్)**

మృధుల మనసు మొద్దుబారిపోయింది.

ఈ నిజాన్ని ఆమె మనసు జీర్ణించుకోలేకపోతున్నది.

కొన్ని గంటల తేడాతో తన జీవితంలో ఇంత పెద్ద విషాదం చోటుచేసుకోవడం ఆమెకు నమ్మశక్యంగా లేదు.

కిషోర్ ఏడుస్తూ వచ్చి మృధులను వాటేసుకున్నాడు.

మృధులకు దుఃఖం ఆగలేదు. చేతులతో ముఖాన్ని కప్పుకుని బల్లమీద కూర్చుండిపోయింది.

జడ్జి స్వర్ణకుమారి ఆమె దగ్గరకు వచ్చి భుజంమీద చెయ్యివేసింది.

''గుండె దిటవు చేసుకో మృధులా!'' అన్నది అనునయంగా.

''అమ్మా!'' అంటూ ఆక్రోశించింది మృధుల!

◆ ◆ ◆

తల్లిమరణం మృధులను మానసికంగా చాలా కృంగదీసింది.

ఇదివరకు కాలేజీ క్యాంపస్‌లో ఎల్లప్పుడూ చాలా సంతోషంగా స్నేహితురాళ్లతో కలిసిమెలిసి తిరిగే మృధుల ఇప్పుడెంతో ముభావంగా వుంటోంది. పరీక్షలు దగ్గర పడ్డంవల్ల తప్పనిసరి పరిస్థితుల్లో కాలేజీకి వెళ్తోంది.

కాలేజీ ప్రిన్సిపాల్ సుకుమారి మృధులను తన రూంకి పిలిపించి -

''మృధులా... కాలేజీ క్యాంపస్‌లో నువ్విలా ముభావంగా వుండడం నాకెంతో బాధగా వుంది. నీ తల్లి మరణం నిన్ను ఎంతటి మానసిక వేదనకు గురిచేస్తుందో నేనూహించగలనమ్మా. నేనూ జీవితంలో ఇలాంటి పరిస్థితుల్ని ఎన్నో ఎదుర్కొని వున్నాను. మృధులా... ఇప్పుడు నిన్ను నేనెందుకు పిలిపించానో తెలుసా?

జీవితమంటే వడ్డించిన విస్తరిలాంటిది కాదని, జీవితపోరాటంలో ఎన్నో ఒడిదుడుకుల్ని ఎదుర్కొంటేగానీ మనం స్థిరపడలేమని చెప్పడానికే పిలిపించాను. గతించిపోయిన నిజాన్ని ఓ పీడకలగా మర్చిపో... భవిష్యత్తుని గూర్చి ఆలోచించు... పరీక్షలు దగ్గరపడుతున్నాయి. నీ మనసంతా చదువుమీదే కేంద్రీకరించి పరీక్షలకు బాగా ప్రిపేర్ అవ్వు...'' అని చెప్పింది.

''అలాగే మేడమ్''

''ఈసారికూడా నువ్వే కాలేజీ ఫస్టొస్తావని ఆశిస్తాను''


''థాంక్యూ మేడమ్... నే వెళ్లొస్తాను'' అంటూ ప్రిన్సిపాల్ రూమ్‌లోంచి బయటపడింది మృధుల.

ప్రిన్సిపాల్ సుకుమారి జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని వుంది. ఆమె చిన్న తనంలోనే తండ్రి చనిపోయాడు. తల్లిని బంధువులెవ్వరూ చేరదీయలేదు. తనే కష్టపడి కూలిచేసి సంపాదించి కూతుర్ని చదివించింది.

సుకుమారి మనసులో చిన్నతనంలోనే కాలేజీ లెక్చరర్ కావాలన్న కోరిక బలంగా వుండేది. అందువల్ల ఎంతో కష్టపడి రాత్రీ పగలూ పుస్తకాల పురుగులా చదవడం వల్ల పీజీలో గోల్డ్‌మెడల్ సంపాదించగలిగింది. ఎం.ఫిల్ పూర్తిచేసి లెక్చరర్‌గా చేరిన కొద్దికాలానికే ప్రిన్సిపాల్ కాగలిగిందంటే అది ఆమె కృషేనని చెప్పొచ్చు.

మృధుల పరీక్షలకోసం రాత్రింబవళ్లూ కష్టపడి చదవసాగింది. చదువుతూనే మధ్యమధ్యలో ఇంటిపనీ, వంటపనికూడా మృధులే చేయాల్సి వచ్చేది. చదువు ఆపి వంటచేస్తున్న అక్కనుచూసి -

''అక్కా... ఈ పరీక్షల సమయంలో వంట చేయడం మానెయ్యక్కా... నాన్నగారితో చెప్పి హోటల్‌నుంచి




క్యారియర్ తెచ్చుకుందాం...'' అన్నాడు కిషోర్.

''నాన్నగారికేమన్నా వేలల్లో వస్తుందా జీతం? దేవుడిలాంటి నాన్నకు ఏ చెడు అలవాట్లు లేకపోవడంవల్ల ఆయనకొచ్చే జీతంతో మనిద్దరికి కాలజీ ఫీజులు కుడుతూ ఎలాగోలా మనమింత తినేలా చేయగలుగుతున్నాడు. కిచ్చీ... మనింటి పరిస్థితేంటో బాగా తెలుసుకో... నాన్నగారి దగ్గర పొరపాట్నకూడా క్యారియర్ తెచ్చుకుంటాం

నాన్నే అనకు'

''అలాగే అక్కా.. కానీ నీవొక్కదానివే ఇంటిపని, వంటపని చేయడానికి మాత్రం నేను అంగీకరించను''

''ఇంటిపనీ వంటపని నేనొక్కదాన్నే చేయకపోతే ఎవరొచ్చి చేస్తార్రా?''

''ఎవరో వచ్చి చెయ్యక్కరలేదు. చిన్న చిన్న పనులన్నీ నేను చేస్తాను'' తమ్ముడు తనమీద చూపిస్తున్న అభిమానానికి చలించిపోయింది మృధుల.

''కిచ్చీ... ఈ వంటపని, ఇంటిపనీ నాకో లెక్కా(టా... ఓ అరగంట కాదనుకుంటే చాలు.. ఈ అరగంట పనికి నీ సహాయమేం నాకక్కరలేదుగానీ... నువ్వు కష్టపడి చదివి ప్రయోజకుడివి కారా చాలు. టెన్త్‌లో తెచ్చుకున్నట్లు ఫస్టుక్లాసు తెచ్చుకుంటే సరిపోదు. ఇప్పటినుంచే కష్టపడి చదివిఇంటర్‌లో స్టేట్ ర్యాంకు తెచ్చుకోవాలి. ఆ తర్వాత ఎంట్రెన్స్‌రాయాలి ఇంజనీరింగ్ చేరాలి...''

''అక్కా... నీ పగటి కలలకి అక్కడితోనే ఫుల్‌స్టాప్ పెట్టెయ్''

''కిచ్చీ... ఇవి పగటికలలు కాదురా. నువ్వు తప్పకుండా పెద్ద ఇంజనీరువి కావాలి. నాన్నగారు నీ భవిష్యత్తుమీద ఎన్నో ఆశలు పెట్టుకుని వున్నార్రా''

''ఎవరి భవిష్యత్తుమీదమ్మా నేను ఆశలు పెట్టుకుని వుండేది?'' అప్పుడే ఇంట్లో అడుగుపెట్టిన నారాయణరావు కూతుర్ని అడిగాడు.

''ఎవరిభవిష్యత్తుమీదా కాదుగానీ... మీరు యూనిఫారం విప్పి స్నానం చేసి రండి భోజనం వడ్డిస్తాను'' అంది మృధుల.

''అలాగేనమ్మా!'' అంటూ యూనిఫారం విప్పి పెరట్లోని బాత్రూంలో దూరాడు నారాయణరావు.

''అక్కా... నాన్నగారికి భోజనం వడ్డిస్తానంటున్నావ్. అప్పుడే వంట అయిపోయిందా?'' అనుమానంగా అడిగాడు కిషోర్.

''వంట వండడం పూర్తయి చాలాసేపయింది. ఇంకొద్దిసేపట్లో చల్లారిపోవచ్చుకూడా. నువ్వుకూడా వెళ్లి కాళ్లు చేతులు కడుక్కురా... అందరం కలిసి భోంచేద్దాం...''

నాన్నగారు వచ్చేంతవరకు నాతో మాట్లాడుతున్న అక్క మాటల్లోనే వంట పూర్తిచేసినందుకు ఆశ్చర్యపోతూ దొడ్లోకెళ్లాడు కిషోర్.

నారాయణరావు స్నానంచేసి వచ్చిన తర్వాత పిల్లలిద్దరితో కలిసి భోజనం చేశాడు. అతడికి పిల్లలతో కలిసి భోజనం చేయడమంటే ఎంతో ఇష్టం.

◆ ◆ ◆

ఆఖరు పరీక్ష రాసిన తర్వాత ప్రిన్సిపాల్ దగ్గరకెళ్లింది మృధుల.

''కమాన్ మృధులా... కూర్చో... ఎలా రాశావు పరీక్షలు?'' అనడిగింది సుకుమారి.

''చాలా బాగారాశాను మేడమ్''

''వెరీగుడ్... డిగ్రీ తర్వాత ఏం చెయ్యాలనుకుంటున్నావ్?''

మృధుల ఏం సమాధానం చెప్పకుండా మౌనంగా వుండిపోయింది.

''చూడు మృధులా నువ్వు కనుక ఐఏఎస్‌కి ప్రిపేర్ అయితే చాలా ఈజీగా సెలక్టవగలవు. నీమీద నాకా నమ్మకం వుంది. ఐఏఎస్‌మీద నీకు ఇంట్రెస్ట్ వుంటే హైదరాబాదులో నా ఫ్రెండ్ ఒకావిడ ఐఏఎస్ కోచింగ్ సెంటర్

నడుపుతోంది. ఆవిడకు లెటర్ రాసిస్తాను'' అంది సుకుమారి.

''నాకు ఐఎస్‌సీమీద ఇంట్రెస్ట్ లేదు మేడమ్''

''డిగ్రీ తర్వాత మరేం చేయాలనుకుంటున్నావ్? పీజీలో చేర్తావా?''

కాదన్నట్లు తలూపింది మృధుల.

''మరేం చేస్తావ్?''

''లా చదవాలనుకుంటున్నాను మేడమ్''

''లా చదవాలనుకుంటే నువ్వు మనూరి లాకాలేజీలోనే చదవచ్చు. అన్నట్టు లాసెట్ ఎంట్రన్స్‌కి అడ్వర్‌టైజ్‌మెంట్ వేశారనుకుంటాను'' అనుమానంగా అడిగింది.

''అవును మేడమ్. నిన్నటి పేపర్లో వేశారు. అప్లయ్చెయ్యడానికి ఈ నెలాఖరువరకు టైముంది''

''అచ్చా... టైముందిలే అని ఆగావనుకో మర్చిపోయే అవకాశముంది. ఈ రోజే వెళ్లి అప్లయ్ చేసెయ్''

''అలాగే మేడమ్... వస్తాను'' అంటూ పైకి లేచింది మృధుల.

''మృధులా... ఈ కాలేజీ చదువైపోయిందని మమ్మల్ని మర్చిపోకు'' నవ్వుతూ అంది సుకుమారి.

''మిమ్మల్ని నేను ఎన్నటికీ మర్చిపోలేను మేడమ్... వస్తాను'' అంటూ ప్రిన్సిపాల్ రూంలోంచి బయటకొచ్చింది మృధుల.

◆ ◆ ◆

''ఊతలమర్రిలా నలుదిశలా విస్తరించిన అవినీతి నీడలో 'నీతి' అనే తులసిమొక్క పెరగడం అసాధ్యం!

నారాయణరావు మదినిండా రకరకాల ఆలోచనలు.

పోలీస్ స్టేషన్‌కి ఇన్స్‌పెక్షన్‌కి వచ్చిన ఎస్పీగారు నారాయణరావుని విచారిస్తున్నారు.

''వ్యభిచార గృహాలదగ్గర నువ్వు మామూళ్లు వసూలుచేశావని రిపోర్ట్సు వచ్చింది. దానికి నీ సంజాయిషీ ఏంటి?'' ఎస్పి నారాయణరావుని అడిగాడు.

''ఎస్.ఐగారు వద్దన్నా వినకుండా ఎంఎల్ఏ బావమరిది నడిపిస్తున్న వ్యభిచార గృహాన్ని రైడ్‌చేసిన నేను

## కొయ్యచక్కెర

1926లో జర్మనులు కొయ్యనుండి చక్కెరను ఉత్పాదించే అపూర్వ సిద్ధాన్ని అభివృద్ధిచేశారు. కొయ్యలో వుండే పీచు లేక సెల్యులోజ్ రసాయనిక రచనా విధానం, పిండి రసాయనిక రచనా విధానాన్ని పోలి వుంటుంది. కొయ్యనుండి చక్కెరను తయారుచేయడానికి కొయ్యను పూర్తిగా రంపపు పొట్టులా తయారుచేయాలి. తరువాత ఈ రంపపుపొట్టును 40 శాతం హైడ్రోక్లోరిక్ ఆమ్ల ద్రావణంలో సెల్యులోజ్‌చక్కెర మారుతుంది. కొయ్యచక్కెర ఎక్కువ మధురంగా వుండదు. అయినా ఇది మంచి పుష్టికరము, ఆరోగ్యకరము కూడా ఇది.



- శ్రీకొండ

వ్యభిచార గృహాలదగ్గర మామూళ్లు వసూలు చేశానని... మీరు నమ్ముతున్నారా సార్?'' ఎంతో విస్మయంగా అడిగాడు.

''నువ్వుమామూళ్లు వసూలు చేస్తుండగా చూసిన సాక్షుల్ని విచారించిన తర్వాతకూడా నమ్మకుండా ఎలా వుండగలను?'' కోపంగా చెప్పాడు ఎస్.పి.

ఏం మాట్లాడకుండా మౌనంగా వుండిపోయాడు నారాయణరావు.

''నిన్ను సస్పెండ్ చేస్తున్నాను'' అన్నాడు ఎస్.పి.

ఏం మాట్లాడకుండా ఎస్.పివారివంక సూటిగా చూస్తూ సెల్యూట్ కొట్టి తలమీది టోపీ తీసి టేబిల్‌మీద పెట్టి తలవంచుకుని స్టేషన్‌లోంచి బయటకొచ్చాడు నారాయణరావు. నీతికి సమాధికట్టి అవినీతిని స్వేచ్ఛా విహంగాన్ని చేసి ఎగిరించగల సమర్థులున్న సమాజం ఇది.

ఈ సమాజంలో నారాయణరావులాంటి నిజాయితీపరులైన కానిస్టేబుల్ మనగలగడం చాలా కష్టం!

అస్తవ్యస్తమైన ఆలోచనలతో ఇల్లు చేరాడు నారాయణరావు. ఇంట్లోకి అడుగుపెట్టిన తండ్రినిచూసి -

''నాన్నా ... మీకో శుభవార్త... మా డిగ్రీ రిజల్ట్స్ వచ్చాయి. ఈసారికూడా నేనే మా కాలేజీ ఫస్టొచ్చా నాన్నా...'' అంటూ ఎంతో సంతోషంగా చెప్పింది మృధుల.

ఇరవై ఏళ్లుగా నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా ఉద్యోగధర్మం నిర్వర్తించిన అతడికి ఈనాడు బలవంతంగా అవినీతి కళంకం అంటించారన్న బాధ నిలువునా దహిస్తోంది. కూతురు చెప్పిన శుభవార్తకూడా అతడ్నేమాత్రం సంతోషపెట్టలేకపోయింది.

తండ్రి అదోలా వుండడం గమనించిన మృధుల - ''నాన్నా ఏమైంది మీకు? ఎందుకదోలా వున్నారు?'' భయపడ్తూ అడిగింది.

''నీతికి ప్రతిరూపంగా బ్రతికిన నాకు అవినీతి కళంకాన్ని అతిబలవంతంగా రుద్ది ఉద్యోగంలోంచి బయటకు గెంటేశారమ్మా'' అని భోరున ఏడ్చాడు. తర్వాత జరిగిందంతా చెప్పాడు.

''బాధపడకండి నాన్నా. మీరు అవినీతిపరుడంటే ఈ వూర్లో ఎవరూ నమ్మరుగాక నమ్మరు'' ఎంతో గట్టిగా చెప్పింది మృధుల.

కూతురు అంత గట్టిగా చెప్పిన తర్వాత - ''నిజమే... నేనంటే ఈ వూర్లో అందరికీ తెలుసు. నన్ను అవినీతిపరుడని ఎవరూ నమ్మరు'' అనుకుని తృప్తిపడ్డాడు నారాయణరావు.

''మృధులా డిగ్రీ పూర్తయిందికదమ్మా... తర్వాతేం చదవాలనుకుంటున్నావు?'' కూతుర్ని అడిగాడు నారాయణరావు.

'లాట్ ఎంట్రన్స్ రాశానుకదనాన్నా. రేపో ఎల్లుండో ఆ రిజల్ట్స్‌కూడా వస్తాయి. నాకు తప్పకుండా 'లా'లో సీటొస్తుంది కనుకనేను లా చేస్తాను నాన్నా...'' అంది. నీతికి ప్రతిరూపంగా నిలబడి అవినీతిపై పోరాడాలనుకునే కూతురి ధ్యేయం ఎంతో సంతోషం కలిగించిందతడికి.

''అక్కా.... నువ్వు ఈసారికూడా కాలేజీ ఫస్టొచ్చావటగా...?'' ఇంట్లోకొస్తూనే ఎంతోసంతోషంగా మృధులని అడిగాడు కిషోర్.

''అవునుగానీ... నీకు ఫస్టియర్ పర్సెంటేజీ ఎంతొచ్చింది?'' తమ్ముడ్ని అడిగింది.

''నైంటీ పర్సెంట్''

''వెరీగుడ్... ఈ సంవత్సరం ఇంకొద్ది కష్టపడ్డావంటే తప్పకుండా స్టేట్ ర్యాంక్ తెచ్చుకోవచ్చు''

''స్టేట్ ర్యాంక్ కోసం నావంతు కృషిమాత్రం తప్పకుండా చేస్తాను''

కాలాన్ని ఏమాత్రం వృధా చేయకుండా చదువుయొక్క విలువ తెలుసుకుని చదువుతున్న కూతుర్నీ, కొడుకునీ చూసి నారాయణరావు ఎంతో సంతోషించాడు. తను సస్పెండ్ కాబట్టానన్న విషయంకూడా అంతా క్షణంలో మర్చిపోయాడు. రోజులు చాలా భారంగా గడవసాగాయి. లాసెట్ రిజల్ట్స్ వచ్చాయి. మృధులకు ఫస్ట్ ర్యాంక్ వచ్చింది.

కూతురికి ఫస్ట్ ర్యాంక్ వచ్చినందుకు ఎంతో సంతోషించాడు నారాయణరావు. తన అభిమాన స్టూడెంట్ మృధులకు లాసెట్ ఎంట్రన్స్‌లో ఫస్ట్ ర్యాంక్ వచ్చిందని తెలుసుకున్న ప్రిన్సిపాల్ సుకుమారికూడా ఎంతో సంతోషంతో కించిత్ గర్వపడిందికూడా! కాలేజీ ప్యూన్‌ని మృధుల ఇంటికి పంపించి పిలిపించి -

''మృధులా! లా కాలేజీకి సీటుకోసం అప్లయ్ చేశావా?'' అడిగింది సుకుమారి.

''లేదు మేడమ్''

''ఎందుకని?''

''నేను ఇకపై చదవదలచుకోలేదు మేడమ్'' ఎంతో నెమ్మదిగా చెప్పింది.

''ఆ! నువ్వు చదవదలచుకోలేదా?'' ఆశ్చర్యంతో కళ్లు పెద్దవి చేస్తూ అడిగిందామె.


''అవును మేడమ్''

''ఎందుకని ఇలాంటి నిర్ణయం తీసుకున్నావ్ మృధులా?''

''ప్రస్తుతం మా ఇంటి పరిస్థితులు... ఐ మీన్ మా ఇంటి ఆర్థిక పరిస్థితులు బాగాలేవు మేడమ్... అందుకని ఏదో చిన్న ఉద్యోగం చూసుకుందామనుకుంటున్నాను''

''మృధులా... నీ లా చదువుకి కావలసిన ఆర్థిక సహాయం మొత్తం నేను చేస్తాను. ఎట్టి పరిస్థితుల్లో నువ్వు చదువు మానడానికి మాత్రం నేను అంగీకరించను'' ఖచ్చితంగా చెప్పిందామె.

ఎన్నో సంవత్సరాలుగా ఎంతోమంది పేద విద్యార్థినులకు తన జీతంలోంచే ఫీజులుకట్టి చదివిస్తోంది



సుకుమారి.

''మేడమ్. మీరు నాకాలేజీ ఫీజులు వగైరాలు కట్టి నా చదువు కొనసాగించేందుకు ఆర్థిక సహాయం చేసినా... నా కుటుంబ పరిస్థితుల దృష్ట్యా నేను ఉద్యోగంలో చేరడమే మంచిది. ఎందుకంటే నేను ఉద్యోగంలో చేరి ఎంతో కొంత సంపాదిస్తే అది నా తమ్ముడి చదువుకు తోడ్పడుతుంది మేడమ్''

ఇంత చిన్న వయస్సులోనే మృధుల అంతగొప్పగా కుటుంబ బాధ్యతల్ని తననెత్తిన వేసుకోడం చూస్తుంటే ఎంతో ఆనందం కలిగింది సుకుమారికి.

కానీ ఎలాగైనా ఆ అమ్మాయిని లా చదివించే తీరాలి అనికూడా నిర్ణయించుకుందామె. కొద్దిసేపు బాగా ఆలోచించి -

''చూడమ్మా మృధులా...! నువ్వనుకున్నట్టుగానే ఏదో ఉద్యోగంలో చేరు. కానీ లా చదవడం మాత్రం మానుకోవడానికి వీల్లేదు'' అంది సుకమారి.

''చదువుకీ ఉద్యోగానికీ పొంతనెలా కుదురుతుంది మేడమ్'' అనుమానంగా అడిగింది మృధుల.

''నువ్వు లా నైట్ కాలేజీలో చేరితే చదువుకీ ఉద్యోగానికీ చాలా తేలిగ్గా పొంతన కుదురుతుంది'' సుకుమారి సలహా మృధులకు నచ్చింది.

''నిజమే మేడమ్... ఈ ఐడియా నాకు రానే లేదు'' అంది.

''ఐడియా అందరికీ వచ్చేస్తే నాలాంటి సలహాలిచ్చేవాళ్ల గతేంకాను..'' అంటూ నవ్విందామె. మృధులకూడా ఆమె నవ్వుతో జతకలిపింది.

''సరేగానీ... ఇంతకీ నువ్వేం ఉద్యోగంచెయ్యాలనుకుంటున్నావ్?'' మృధులను అడిగింది సుకుమారి.

''ఉద్యోగం దొరకడమే గగనమైన ఈ రోజుల్లో ఏం ఉద్యోగం చెయ్యాలో ఎలా నిర్ణయించుకోగలం మేడమ్... ఏ ఉద్యోగం దొరికినా చెయ్యాలి''

''అలాగైతే నాకు తెలిసిన ఒకాయనకు న్యూస్ పేపర్ వుంది. నువ్వు అందులో చేరతానంటే చెప్పు ఇప్పుడే నేనాయనతో మాట్లాడతాను''

''తప్పకుండా చేరుతానుమేడమ్'' ఎంతో సంతోషంగా చెప్పింది మృధుల.

వెంటనే ఫోన్ రిసీవర్ చేతికి తీసుకుని ఆశాజ్యోతి దినపత్రికాఫీసుకి ఫోన్‌చేసింది సుకుమారి. ప్రొప్రైటర్ లేడని చెప్పేసరికి ఫోన్ పెట్టేసి -

''చూడమ్మా... ఆఫీసులో ప్రొప్రయిటరుగారు లేటర. నేను మళ్లీ ఇంకోసారి ఆయనతో ఫోనులో మాట్లాడేందుకు ప్రయత్నిస్తాను. నీకు తప్పకుండా ఉద్యోగం ఇస్తారాయన. నేనిప్పుడు నీకో లెటర్ రాసిస్తాను. అది తీసుకుని నువ్వు రేపు ఉదయాన్నే ఆశాజ్యోతి పత్రికాఫీసుకి వెళ్లి ప్రొప్రయిటర్‌గారిని కలువు'' అని లెటర్ రాసి మృధుల చేతికిచ్చింది సుకుమారి.

''థాంక్యూ మేడమ్... నేను రేపు ఉదయం పత్రికాఫీసుకి వెళ్లి ప్రొప్రయిటర్‌గారిని కలుస్తాను'' అంటూ పైకి లేచింది.

''బెస్టాఫ్ లక్ మృధులా'' అంది సుకుమారి.

''థాంక్యూ వన్సగైన్ మేడమ్... వస్తాను'' అంటూ ప్రిన్సిపాల్ ఇంటిమంచి బయటికొచ్చింది మృధుల.

◆ ◆ ◆

లాసెట్‌లో ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకున్న కూతురు లా కాలేజీకి వెళ్లకుండా ఉద్యోగ ప్రయత్నానికి బయలుదేరడం చూసి ఎంతో బాధపడుతూ -

"మృధులా... ఇప్పుడే ఉద్యోగ ప్రయత్నం ఎందుకమ్మా... నా మాట విని నువ్వు లా కాలేజీలో చేరమ్మా...'' అని కూతుర్ని బ్రతిమాలాడు నారాయణరావు.

నాన్నా నేను ఎంత విడమరచి చెప్పినా నా పరిస్థితి అర్థం చేసుకోరేం నాన్నా... మీకు పూర్తి జీతం చేతికొచ్చే రోజుల్లోనే నాకూ తమ్ముడికి కాలేజీ ఫీజులకు, పుస్తకాలకు మీరెంతెంత అవస్థలు పడ్డారో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. అలాంటి పరిస్థితుల్ని ఆనాడే అనుభవించిన మీరు మీకిప్పుడొచ్చే సగం జీతంతో నాకూ తమ్ముడికీ కాలేజీ ఫీజులు, పుస్తకాలు సమస్తం సమకూర్చగలరా... ఆలోచించండి నాన్నా... నేనిప్పుడు ఉద్యగం చెయ్యకపోతే మన కుటుంబం... ఎలా గడుస్తుందో మీరే చెప్పండి?'' అంది.

కూతురు చెప్పింది అక్షరాలా నిజమని అతడికి తెలుసు. కానీ కూతురు ఉద్యోగంలో చేరడానికి మాత్రం అతడి మనసెందుకో అంగీకరించడంలేదు.

''మృధులా... నాకొచ్చే సగం జీతంతో నీకూ, తమ్ముడికీ ఫీజులు కడ్తూ చదివించి కుటుంబాన్ని పోషించలేనని తెలుసు. కానీ లా చదవాలన్న నీ ఆశయాన్ని మొగ్గలోనే తుంచేశానేమో అన్న బాధ నా మనసుని నలిపేస్తుందమ్మా''

''నాన్నా... నేను ఉద్యోగం చేస్తూ నైట్ కాలేజీలో లా చదువుతాను. అదీ మీరంగీకరిస్తేనే''

ఇంత చిన్న వయసులో ఉద్యోగం, చదువు, ఇంటిపని ఇవన్నీ నువ్వెలా చెయ్యగలవమ్మా...''

''నేనింకా చిన్నపిల్లనే అనుకుంటున్నారా నాన్నా..'' అంది మృధుల.

''నువ్వు చిన్నపిల్లవు కాదని తెలుసమ్మా...''

''మరెందుకు నాన్నా సంకోచం... నన్నాశీర్వదించి పంపండి'' అని తండ్రి ఆశీర్వాదంకోసం ఆయన ముందుకు వంగి నిలబడింది మృధుల.

''నిన్ను ఆశీర్వదించే శక్తిగానీ, ధైర్యంగానీ నాకు లేవమ్మా... ఆ భగవంతుడే నిన్ను మంచి మనసు చేసుకుని

## సౌందర్యం

''నా రాజు అందరితో ఏం చెప్తున్నాడో తెలుసా?'' అంది రాణి స్నేహితురాలితో

''ఏం చెబుతున్నాడు?''

''తను ప్రపంచంలోకల్లా అందమైన సౌందర్యరాశిని పెళ్లిచేసుకోబోతున్నాడని'' గర్వంగా చెప్పింది రాణి.

''ఎంత సిగ్గుచేటు! మీ ఇద్దరికీ పెళ్లి నిశ్చయమైన తర్వాతకూడా ఆ మాట అంటున్నాడా?''

- పి.ఆర్.బర్దిగం (కరీంనగర్)



ఆశీర్వదించాలి తల్లీ'' అంటూ కూతుర్ని మెల్లగా పైకి లేపి కౌగలించుకుని కన్నీళ్లు కార్చసాగాడు నారాయణరావు.

''నాన్నా మీరేం దిగులుపడకండి. తప్పకుండా మనకు మంచిరోజులొస్తాయి'' అంది మృధుల. తండ్రినే ఓదార్చే స్థితికెదిగిన కూతురివంక ఓసారి గర్వంగా చూసుకున్నాడు నారాయణరావు.

''నాన్నా నేనెళ్లొస్తాను'' అంటూ పత్రికాఫీసుకు వెళ్లడానికి సిద్ధపడింది మృధుల.

◆ ◆ ◆

ఆశాజ్యోతి దినపత్రిక యజమాని మృధుల ఇచ్చిన ఉత్తరం చదివి -

''బి.ఎ కాలేజీ ఫస్టన్నమాట... వెరీగుడ్...'' అంటూ మృధులను అభినందించి...

''పత్రికాఫీసులో ఉద్యోగమంటే కొంచెం కష్టంగానే వుంటుంది. ఆడపిల్లవు. నువ్వు కష్టపడగలవా?'' అనడిగాడు.

''ఎంతటి కష్టాలైనా ఎదుర్కొని ఉద్యోగం చెయ్యగలనుసార్'' ఎంతో ధైర్యంగా చెప్పింది.

ఆమె అంత ధైర్యంగా ధీమాగా సమాధానం చెప్పేసరికి అతడికెంతో ఆనందం వేసింది.

ఆడపిల్లకదా కష్టం అనేసరికి బెదిరిపోయి ఉద్యోగం చెయ్యడానికి కాస్త వెనుకంజ వేస్తుందేమో అనుకున్నాడతడు

''వెరీగుడ్'' అని ఇంటర్‌కంలో ఎడిటర్ నంబర్ నొక్కి -

''మీ దగ్గరకు మృధుల అని ఓ అమ్మాయిని పంపిస్తున్నాను... ఆ అమ్మాయిని ఆర్టికల్ రీడింగ్ సెక్షన్‌లో సబ్ ఎడిటర్‌గా పోస్ట్ చెయ్యండి'' అని చెప్పి ఇంటర్‌కం రిసీవర్ టేబిల్‌మీద పెట్టి ''చూడమ్మా నువ్వెళ్లి ఎడిటర్‌గారిని కలువు'' అన్నాడు.

''థాంక్యూ సర్'' అని ఆయన క్యాబిన్‌లోంచి బయటకొచ్చి ఎడిటర్‌గారి క్యాబిన్‌లోకెళ్లింది.

''ప్లీజ్ బీ సీటెడ్'' అన్నాడు ఎడిటర్.

''థాంక్యూ సర్'' అంటూ కూర్చుంది మృధుల.

''మృధులా నువ్వేం చదువుకున్నావ్?'' అడిగాడు ఎడిటర్.

''బి.ఎ డిస్టింక్షన్‌లో పాసయ్యాను సర్'' అంటూ డిగ్రీ సర్టిఫికెట్స్ ఆయన ముందుంచింది.

సర్టిఫికెట్స్ అన్నీ చూసిన తర్వాత ఎంతో ఆశ్చర్యపోతూ -

''ఇంత బ్రైట్ స్టూడెంట్‌వి ఇకపై చదవదలచుకోలేదా?'' అనడిగాడు.

''చదవాలనే లాసెట్ ఎంట్రన్స్‌రాసి ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకున్నాను. కానీ పరిస్థితుల ప్రభావంవల్ల ఉద్యోగంలో చేరక తప్పడంలేదు''

''లాసెట్‌లో ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకున్న అమ్మాయివి నువ్వేనా?'' ద్విగుణీకృతమైన ఆశ్చర్యంతో అడిగాడు.

''అవునుసార్!''

''మరైతే నువ్వు లా చదవవా?''

''చదువుతాను సార్...''

''ఉద్యోగంలో చేరి లా ఎలా చదువుతావ్?'' అనుమానంగా అడిగాడు.

''లా.. నైట్ కాలేజీలో చదవాలనుకుంటున్నాను సార్''.

ఉద్యోగం చేస్తూ నైట్ కాలేజీలో లా చదవాలనుకుంటున్న ఆ అమ్మాయి పట్టుదలకు ఎంతో

శ్చర్యపోయాడతడు. ఆ అమ్మాయి సర్టిఫికెట్స్ చూసిన తర్వాత ఆ అమ్మాయి లాసెట్‌లో ఫస్ట్ ర్యాంకు తెచ్చుకున్నదని తెలిసిన తర్వాత ఆ అమ్మాయిమీద ఏదో తెలియని అభిమానం ఏర్పడిందతడికి.

''చూడమ్మా.. పత్రికాఫీసులో ఉద్యోగమంటే షిఫ్టుల్లో పనిచేయాల్సి వుంటుంది. కానీ నువ్వు నైట్ కాలేజీలో లా చదవాలంటున్నావు కనుక నిన్ను ప్రతిరోజూ జనరల్ షిఫ్టులోనే వెయ్యమని చెప్తాను. అన్నట్టు ప్రస్తుతం ఆర్టికల్ రీడింగ్ సెక్షన్‌లో సబ్‌ఎడిటర్ పోస్టు ఖాళీగా వుంది. అక్కడ పనిచేసే సబ్‌ఎడిటర్ రెండువారాల క్రితమే రిజైన్ చేసి వేరే పత్రికలో చేరాడు. నిన్ను ఆ ప్లేస్‌లో వెయ్యమని ప్రొప్రైటర్‌గారు చెప్పారు. ఆ ప్లేస్‌లో అయితే నువ్వు రెగ్యులర్‌గా జనరల్ షిఫ్టులోనే రావలసి వుంటుంది. అందుకు నేకం అభ్యంతరం వుండదనుకుంటాను'' అనడిగాడాయన.

''తప్పకుండా వస్తాను సార్'' అంది మృధుల.

''మన దినపత్రికకు రకరకాల జనరల్ ఆర్టికల్స్ వస్తుంటాయి. అవన్నీ ఆర్టికల్ రీడింగ్ సెక్షన్‌కి పంపిస్తారు. అక్కడ నువ్వు వాటిని చదివి నీకు నచ్చినవాటిని నా టేబిల్‌కు పపిస్తే నేను వాటిని పరిశీలించి పబ్లిష్ చేస్తుంటాను'' అని ఇంటర్‌కం చేతికి తీసుకుని ఆర్టికల్ రీడింగ్ సెక్షన్ నెంబర్ డైల్‌చేసి ప్రస్తుతానికి అక్కడ ఇన్‌చార్జిగా వున్న సబ్‌ఎడిటర్‌ని తన దగ్గరకు రమ్మని చెప్పాడు ఎడిటర్.

ఆర్టికల్ రీడిగ్ సెక్షన్ ఇన్‌ఛార్జి సబ్‌ఎడిటర్ వచ్చిన తర్వాత ''మిస్టర్ మురళీకృష్ణా! ఈరోజునుంచి ఈమె ఆర్టికల్ రీడింగ్ సెక్షన్ చూసుకుంటుంది. అక్కడి ఫార్మాలిటీస్ అన్నీ ఈమెకు వివరించి చెప్పు... ఆ! అన్నట్టు చెప్పడం మరచాను ఈ అమ్మాయిపేరు మృధుల'' అన్నాడు ఎడిటర్.


''నమస్తే!'' అన్నాడు మరళీకృష్ణ.

''నమస్తే!'' అంటూ ప్రతినమస్కారం చేసింది మృధుల.

''రండి సెక్షన్‌కి వెళ్దాం'' అన్నాడు మురళీకృష్ణ.

మురళీకృష్ణతో కలసి సెక్షన్‌కు వెళ్లింది మృధుల.

సెక్షన్‌లోని స్టాఫందరికీ మృధులను పరిచయం చేశాడతడు.



## శునక భీమా

పైట్పూబ్లూన్ అనే ఆమె పెంపుడు జంతువులకోసం ముఖ్యంగా కుక్కలకోసం ఇన్సూరెన్స్ పాలసీలు అమ్మే పనిని చేపట్టింది. ఇంగ్లాండ్‌లో అనేకసార్లు కుక్కకాటువల్ల సంభవించే నష్టాల్ని భరించేందుకై కేవలం 500 పౌండ్లతో ప్రారంభమైన ఈ కంపెనీ ఇప్పుడు ఒక కోటి పౌన్లపైగా నడుస్తోందిట.

\- అచ్యుతుని రాజ్యశ్రీ

పరిచయ కార్యక్రమం పూర్తయిన తర్వాత ఆమెను క్యాంటీన్‌కు తీసుకెళ్లాడు. క్యాంటీన్‌లో టీ తాగి వచ్చిన తర్వాత సెక్షన్‌ని గూర్చి వివరించి చెప్పాడామెకు.

అతడు చెప్పిందంతా విన్నతర్వాత -

''వెరీ ఇంట్రస్టింగ్ జాబ్'' అంది మృధుల.

''కొత్తల్లో అలానే అన్పిస్తుంది. కానీ పోనుపోను తెలుస్తుంది. చదవడమంటే ఎంత బోరో... ఎవరికి తోచింది వాళ్లు ఎడాపెడా రాసిపడేస్తుంటారు. కొందరు మంచి మంచి ఆర్టికల్స్‌కూడా రాస్తారనుకోండి. ఎనీహౌ చదవండి మీకే తెలుస్తుంది'' అని వెళ్లిపోయాడు మురళీకృష్ణ.

టేబిల్‌మీదున్న ఆర్టికల్స్‌చదవడం మొదలుపెట్టింది.

మధ్యాహ్నం లంచ్ సమయానికి ఓ ఐదు ఆర్టికల్స్ సెల్క్ట్ చేసి ఎడిటర్‌గారికి పంపించింది మృధుల.

మురళీకృష్ణ లంచ్‌టైంలో సెక్షన్‌కొచ్చి ఆమెను క్యాంటీన్‌కు తీసుకెళ్లాడు.

''ఎలా వుంది?'' అనడిగాడు.

''కూరలు కొద్దిగా చప్పగా అన్పిస్తున్నాయి'' అంది మృధుల.

''నేనడిగింది భోజనాన్ని గూర్చికాదు''

''మరి?''

''మీ ఉద్యోగం ఎలా వుంది?''

''ఓహ్ ఉద్యోగాన్ని గూర్చా మీరడిగింది... అన్నం తింటూ వుండేటప్పుడు ఎలా వుంది అనేసరికి కూరల్ని గూర్చి కాబోలు అనుకున్నాను. ఉద్యోగం నిజంగా చాలా ఇంటరెస్టింగ్‌గా వుందండీ'' ఎంతో సంతోషంగా చెప్పింది.

నిజంగా కూడా ఆమెకు ఆర్టికల్స్ చదువుతున్నంతసేపూ వేరే ధ్యాస లేకుండా ఎంతో ఏకాగ్రతతో ఆర్టికల్స్ చదివిందామె.

ఇద్దరూ కలసి భోజనాలు పూరితచేశాకు ఆమె తిరిగి తన సెక్షన్‌కెళ్లింది.

◆ ◆ ◆

''ఎలా వుందమ్మా ఉద్యోగం?'' సాయంత్రం ఇంటికి తిరిగొచ్చిన కూతుర్ని అడిగాడు నారాయణరావు.

''చాలా బాగుంది నాన్నా''

''మృధులా నువ్వు ఉద్యోగం చేస్తూ నైట్ కాలేజీలో చదవగలవామ్మా'' అనుమానంగా కూతుర్ని అడిగాడు.

''ఏం నాన్నా... ఉద్యోగం చేస్తూ చదవలేననుకుంటున్నారా?''

''సరే నీ ఇష్టవమ్మా...!''

''అలాగైతే నేను నైట్ కాలేజీలో చదివేందుకు మీకేం అభ్యంతరం లేదన్నమాట...''

''లేదమ్మా...''

''లేదమ్మా...''

''అలాగైతే నేను నైట్ కాలేజీలో చదివేందుకు మీకేం అభ్యంతరం లేదన్నమాట''

''లేదమ్మా...''

''అలాగైతే రేపే లంచ్‌టైమ్‌లో లా కాలేజీకి వెళ్లి అప్లికేషన్ తెచ్చుకుంటాను'' అంది.



''నీ లా కాలేజీ అప్లికేషన్ నేనీరోజు మధ్యాహ్నమే తీసుకొచ్చానమ్మా'' అంటూ కూతురిచేతికి అప్లికేషన్ ఇచ్చాడు నారాయణరావు.

అప్లికేషన్‌వైపు ఎంతో ఆనందంగా చూస్తూ.

''మీరెంత మంచివారు నాన్నా'' అంది మృదుల.

''నీ ఆశయమేంటో నాకు తెలుసు కదమ్మా... అందుకనే నేను స్వయంగా కాలేజీకి వెళ్ళి అప్లికేషన్ తీసుకొచ్చాను. అప్లికేషన్ పూర్తిచేసి ఇచ్చావంటే రేపు నేను కాలేజీలో ఇచ్చేస్తానమ్మా''

''అలాగే నాన్నా'' అని అప్లికేషన్ నింపడం మొదలు పెట్టింది మృధుల. నారాయణరావు బయటకెళ్లాడు. అప్లికేషన్ ఫిలప్ చేస్తున్న మృధుల దగ్గరకు వచ్చిన కిషోర్...

''అక్కా... నువ్వు ఉద్యోగంలో చేరావటగా?'' అనడిగాడు.

''అవును... పత్రికాఫీసులో సబ్‌ఎడిటర్ ఉద్యోగం''

''ఇప్పుడు నువ్వు ఉద్యోగంలో చేరకపోతే ఏం?'' కొంచెం కోపంగా అడిగాడు.

అప్లికేషన్ ఫారం మడిచి ప్రక్కన పెట్టి - ''నేను ఉద్యోగంలో చేరకపోతే కుటుంబం ఎలా జరుగుతుందనుకున్నావురా?'' అంది మృధుల.

''ఎలాగోలా జరుగుతుంది. నువ్వు కష్టపడడానికిమాత్రం నేనంగీకరించను'' మొండిగా చెప్పాడు. తమ్ముడికి తనమీద వున్న అభిమానానికి పొంగిపోయిందామె.

''కిచ్చీ... నాన్నగారికి పూర్తి జీతం వచ్చే రోజుల్లోనే మనిద్దరికీ కాలేజీ ఫీ కట్టలేక పుస్తకాలు కొనలేక నానా అవస్థలు పడేవాడు. అలాంటిది ఇప్పుడాయనకొచ్చే సగం జీతంతో కుటుంబాన్ని పోషించడం కూడా కష్టమేరా... ఇక నీ చదువుకి ఆయనేం చేయగలడు. అందుకనే నేను ఉద్యోగంలో చేరాను'' అంది.

''అలాగైతే నేనూ ఏదో చిన్న ఉద్యోగం చూసుకుంటాను'' అన్నాడు కిషోర్.

''కిచ్చీ... అలా అనకురా... నా ఆశలన్నీ నీ చదువుమీదేరా... నువ్వు బాగా చదివి పెద్ద ఇంజనీరువు కావాలిరా... అందుకు నేనెంత కష్టపడ్డానికైనా సిద్ధమే! ఇంకెప్పుడూ నువ్విలాంటి మాటలు మాట్లాడకుండా చదువుమీదే నీ దృష్టి కేంద్రీకరించు... అన్నట్టు ఇప్పటినుంచే ఎంసెట్‌కి కూడా ప్రిపేర్ అవుతుండు. అందుకు కావాల్సిన మెటీరియల్ అంతా ఇంకొద్ది రోజుల్లో నీకు తెచ్చిస్తాను'' అంది మృధుల.

కిషోర్ ఏం మాట్లాడకుండా మౌనంగా వుండిపోయాడు. అక్క తనకోసం కష్టపడడం అతడి మనసెందుకో అంగీకరించలేకపోతోంది. కానీ తప్పనిసరి పరిస్థితి. ఒప్పుకోక తప్పడంలేదతడికి.

రోజులు చాలా వేగంగా గడుస్తున్నాయి.

ఉద్యోగం చేస్తూ నైట్ కాలేజీ చదువుకి మంచి పేరు తెచ్చుకుంది మృధుల. ఎలాంటి ఆర్టికల్స్ ప్రచురిస్తే పాఠకులు నచ్చుతారో మృధులకు చాలా బాగా తెలుసిప్పుడు. అందుకనే ఆమె సెలక్ట్ చేసి పంపిన ఆర్టికల్స్‌ని ఏమాత్రం చదవకుండా సింపుల్‌గా టిక్‌పెట్టి ప్రింటింగ్‌కి పంపేస్తున్నాడు ఎడిటర్.

ఓరోజు -

''మహిళలకు జరుగుతున్న అన్యాయాలమీద నేనెందుకు ఆర్టికల్ రాయకూడదు?'' అనుకుంది మృధుల. అలా అనుకున్న ఒక గంట తర్వాత ఆర్టికల్ తీసుకెళ్లి ఎడిటర్‌గారికి చూపించిందామె.

ఆ ఆర్టికల్ పూర్తిగా చదివి...

''రియల్లీ ఇటీజ్ ఎ మార్వలెస్ ఆర్టికల్. ఇంత మంచి స్టాండర్స్ ఆర్టికల్ ఇప్పటివరకు మన పత్రికలో ప్రచురించలేదంటే నమ్ము... దీన్ని రేపటి పేపర్‌లో ప్రచురించమని నోట్‌రాసి ప్రింటింగ్ సెక్షన్‌కి పంపుతాను'' అంటూ మృధులని ఆకాశానికెత్తేసి మాట్లాడారు.

నిజంగా కూడా మృధుల రాసిన ఆర్టికల్ చాలా బాగుంది.

మరుసటిరోజే పేపర్లో ఆమె రాసిన ఆర్టికల్ ప్రచురించారు. అది చదివిన ఆఫీస్ స్టాఫంతా ఆమెని అభినందనల్లో ముంచెత్తారు.

''మీరింత గొప్ప ఆర్టికల్ రాస్తారని నేనూహించలేదు'' అన్నాడు మురళీకృష్ణ.

''అంత గొప్పగా ఉందా ఆర్టికల్?'' అంది మృధుల.

''చాలా గొప్పగా వుందా ఆర్టికల్?'' అంది మృధుల.

''చాలా గొప్పగా వుంది. రేపటికి మీకే తెలుస్తుంది చూడండి.''

చాలా గొప్పగా వుంది. రేపటికి మీకే తెలుస్తుంది చూడండి''

'ఎలా తెలుస్తుంది?''

''ఏముంది... పాఠకుల దగ్గరనుంచి కట్టలుకట్టలుగా అభినందన ఉత్తరాలు వస్తాయండీ''

''నిజంగానా?''

రేపటివరకు ఆగి చూడండి మీకే తెలుస్తుంది''

''థాంక్యూ'' అందామె.

మురళీకృష్ణ చెప్పినట్లుగానే మరుసటిరోజు కట్టలకు కట్టలు ఉత్తరాలు మృధుల ఆర్టికల్స్‌ని అభినందిస్తూ ఎడిటర్‌గారికొచ్చాయి.

మృధులను పిలిచి -

''ఇవన్నీ నీ ఆర్టికల్‌ని అభినందిస్తూ వచ్చిన ఉత్తరాలమ్మా'' అనెంతో సంతోషంగా మధులతో చెప్పాడు ఎడిటర్.

మురళీకృష్ణ చెప్పినాకూడా పాఠకులనుంచి తను రాసిన ఆర్టికల్‌కి ఇంత గొప్ప రెస్పాన్స్ వస్తుందని ఆమె ఊహించలేదు.

ఆమె మనసంతా ఏదో తెలియని అవ్యక్తానందంతో నిండిపోయింది.

''మృధులా... మహిళలకు సంబంధించిన ఆర్టికల్ రెగ్యులర్‌గా రాయకూడదూ... ఎలాగూ లా



చదువుతున్నావు కనుక మహిళలకోసం న్యాయ వ్యవస్థ ఎలాంటి చట్టాల్ని రూపొందించింది, వాటివల్ల మహిళలకెలాంటి ఉపయోగాలుంటాయి. అన్నీ నీకు వివరంగా తెలుసుకోగలిగే అవకాశం వుంది. కనుక రెగ్యులర్‌గా ఆర్టికల్స్ రాస్తుండు. వాటిని 'మృధుల మహిళా కాలమ్' అన్న శీర్షికన రోజుకొక ఆర్టికల్ ప్రచురిస్తుంటాము. నువ్వు ఓకే అంటే ఈ రోజే త్వరలో మృధుల మహిళా కాలమ్ శీర్షిక ప్రారంభం అని అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చేస్తాము'' అన్నాడు ఎడిటర్.

''రెగ్యులర్‌గా నేను ఆర్టికల్స్ రాయగలవా సార్...?'' అనుమానంగా అడిగింది.

''నువ్వు రాయలేకపోయినా నీచేత రాయించే పూచీ నాది. పెళ్లి ముందు ఆర్టికల్స్ రాయి. నేను మాత్రం ఈరోజే అడ్వర్టయిజ్‌మెంట్ ఇస్తున్నాను'' అన్నాడాయన.

వారం రోజుల తర్వాతనుండి మృధుల రాసిన ఆర్టికల్స్ వరుసగా 'మృధుల మహిళా కాలమ్' శీర్షికన ప్రచురించసాగారు.

ఆ ఆర్టికల్స్‌కి పాఠకుల దగ్గరనుంచి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా మహిళల దగ్గరనుంచి ఊహించనంత రెస్పాన్స్ వచ్చింది.

పత్రిక సర్క్యులేషన్‌కూడా పెరిగింది.

ఎడిటరే కాకుండా పత్రిక యజమానికూడా మృధులను పిలిచి అభినందించాడు. మృధుల రాసిన ఆర్టికల్స్ చదివిన తర్వాత సుకుమారికూడా మృధులను పిలిచి అభినందించింది. తన స్టూడెంట్ చదువుతూ ఉద్యోగం చేస్తూ ఇలాంటి మంచి ఆర్టికల్స్‌రాసి పాఠకలోకంచే ఓ గుర్తింపు తెచ్చుకున్నందుకు ఎంతో గర్వపడిందికూడా! అందరి అభినందనల సంతోషంతో ఇంటికొచ్చిన మృధులకు ఇంకో శుభవార్త మరీ సంతోషాన్ని కలిగించింది.

ఆ శుభవార్త...

తమ్ముడు కిషోర్ ఎంసెట్ ఎంట్రెన్స్‌లో స్టేట్ ర్యాంకు సంపాదించడం!

''కిచ్చీ... నాకు ముందే తెలుసురా... నీకు తప్పకుండా స్టేట్ ర్యాంక్ వస్తుందని నేను ముందే ఊహించానురా... కిచ్చీ... నాకెంత సంతోషంగా వుందో తెలుసా... వుండు... ముందు పాయసం తయారుచేస్తాను'' అంటూ వంటింట్లోకి వెళ్లింది మృధుల.

అప్పుడే ఇంట్లోకొచ్చిన నారాయణరావుకూడా కొడుకుని మనస్ఫూర్తిగా అభినందించాడు.

మృధుల తను తయారుచేసిన పాయసాన్ని రెండు కప్పుల్లో పోసి తండ్రికీ, తమ్ముడికీ ఇచ్చింది.

''నువ్వు కూడా తెచ్చుకోమ్మా... ముగ్గురం కలిసే తిందాం'' అన్నాడు నారాయణరావు. ముగ్గురూ కలిసి సంతోషంగా పాయసం తిన్నారు.

కిషోర్ హైదరాబాద్‌కి కౌన్సిలింగ్‌కి వెళ్లడం, హైదరాబాద్ జెఎన్‌టియులో కంప్యూటర్ సైన్స్‌లో సీటు రావడం, అతడు కాలేజీలో చేరిపోవడం, చకచకా జరిగిపోయాయి.

మృధులకు జీతంతోపాటు ఆర్టికల్స్‌రాసినందుకు రెమ్యునరేషన్‌కూడా వస్తుండడంవల్ల నెలనెలా తమ్ముడికి డబ్బు పంపడం ఆమెకు పెద్ద కష్టం అన్పించలేదు. కానీ ఇంటి బాధ్యతంతా కూతురి నెత్తిమీదనే పడిందని మానసిక వేదన మాత్రం నారాయణరావుని వదిలేదికాదు.

పెళ్లిచేసి అత్తారింటికి పంపాల్సిన వయసులో దానిమీద ఇలా ఇంటిబాధ్యతంతా వేశానే అని బాధపడ్తుండేవాడు.

మృధులమాత్రం ఉద్యోగం, ఆర్టికల్స్ రాయడం, తమ్ముడి చదువుని గూర్చి ఉత్తరాలద్వారా విచారించడం, డబ్బు నెలనెలా పంపించడం, తన లా చదువు చూసుకోవడం తప్ప మరి వేటిని గూర్చీ ఆలోచించేదికాదు.

ఓరోజు ఆఫీసులో మృధులదగ్గరకొచ్చిన మురళీకృష్ణ -

''ఏవండీ మృధులగారూ... రేపటినుంచి ఈ ఆఫీసుకు నేను రాను'' అని నవ్వుతూ చెప్పాడు.

''ఎందుకండీ?'' అనుమానంగా అడిగిందామె.

''ఉద్యోగానికి రాజీనామా చేసేశాను''

''ఆ! నిజంగానా?'' ఆశ్చర్యపోతూ అడిగింది.

''అవునండీ!''

''ఎందుకని. వేరే కొత్త ఉద్యోగంలో చేరబోతున్నారా?''

''కొత్తఉద్యోగంలో చేరడంలేదండీ''

''మరేం చేయాలనుకుంటున్నారు?''

''నేనే స్వయంగా ఓ న్యూస్‌పేపర్ ప్రారంభించాలనుకుంటున్నాను''

''వెరీగుడ్'' అందామె.

''నేను పెట్టబోయే న్యూస్ పేపర్‌కి కూడా అప్పుడప్పుడు ఆర్టికల్ రాయండి'' నవ్వుతూ అడిగాడు.

''తప్పకుండా రాస్తానండీ!''

''మృధులగారూ... మీతో ఓ విషయం మాట్లాడాలి... సాయంత్రం ఆఫీసునుంచి ఇంటికెళ్లేటప్పుడు... నీలిమా రెస్టారెంట్‌కి రాగలరా?'' అనడిగాడు.

''తప్పకుండా వస్తానండీ''

''థాంక్యూ'' అంటూ వెళ్లిపోయాడు మురళీకృష్ణ.

అతడు వెళ్లిపోయిన తర్వాత మృధుల ఆలోచనల్లోపడింది.

''మురళీకృష్ణ ఏ విషయం గూర్చి నాతో మాట్లాడాలనుకుంటున్నా?''


## నచ్చిందా?

''విన్న ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో మీ పెయింటింగ్ ముందే అరగంటసేపు నిల్చున్నాను'' అంటూ చెప్పుకుపోతున్నాడు కళాక్రిటికుడు.

''అలాగా... నే గీసిన బొమ్మ మీకు అంత నచ్చిందా?'' సంతోషంతో పొంగిపోతూ అన్నాడు చిత్రకారుడు.

''ఏం చెయ్యను... మిగతా పెయింటింగ్స్ ముందు జనం విపరీతంగా ఉన్నారాయె'' ముగించాడు క.క్రి.

-పి.ఆర్. బద్దిగం (కరీంనగర్)



''ఈ ఉద్యోగానికి రిజైన్ చేసి నేను ప్రారంభించబోయే పత్రికలో చేరమని అడుగుతాడా? అలా అడిగితే ఎలా సమాధానం చెప్పాలి? ఈ ఉద్యోగానికి రాజీనామా చేసి మురళీకృష్ణ దగ్గర చేర్తానంటే నన్నింతగా ప్రోత్సహించిన ఎడిటర్‌గారు ఏమనుకుంటారు? అడగ్గానే ఉద్యోగమిచ్చిన యజమానిగారు ఏమనుకుంటారు... ఇలా రకరకాల ఆలోచనలతో సాయంత్రంవరకు గడిపింది మృధుల.

సాయంత్రం ఆఫీసునుంచి మురళీకృష్ణతో కలిసి నీలిమా రెస్టారెంట్‌కెళ్లింది మృధుల.

''చెప్పండి... ఏం తీసుకుంటారు... స్వీటా హాటా?'' అడిగాడు మురళీకృష్ణ.

''స్వీటూ హాటూ రెండూ వద్దు. చల్లగా ఐస్‌క్రీం తిందాం'' అంది మృధుల.

''ఓకే... రెండు బ్లాక్ మాజిక్'' అని సర్వర్‌కి చెప్పాడు.

''ఏం మాట్లాడాలనుకున్నారు?'' నవ్వుతూ అడిగింది.

కొద్దిసేపు ఏం మాట్లాడకుండా మౌనంగా వుండిపోయాడు మురళీకృష్ణ. సర్వర్ రెండు బ్లాక్ మాజిక్ ఐస్‌క్రీంలు తెచ్చి టేబుల్‌మీద పెట్టి వెళ్లారు. బ్లాక్ కలర్ డ్రింక్‌లో తేలుతున్న ఐస్‌క్రీం బాల్‌ని స్పూన్‌తో గుచ్చుతూ -

''గత సంవత్సరం రోజులుగా మీతో పరిచయం... మీరు ఆఫీసులో పనిచేసే విధానం మీ నడవడిగా గత సంవత్సరంనుండి నన్నెంతో ఆకట్టుకున్నాయి... నాకు తెలియకుండానే మీమీద ఆకర్షణ పెంచుకున్నాను. ఆ విషయం మీతో ఎన్నోసార్లు చెప్పాలని ప్రయత్నించి చెప్పలేకపోయాను. మీకేవిధమైన అభ్యంతరం లేకపోతే నేను మిమ్మల్ని వివాహం చేసుకుంటాను'' తల వంచుకునే చెప్పాడు మురళీకృష్ణ.

ఊహించని ఈ ప్రపోజల్‌కి నిజంగానే ఆశ్చర్యపోయింది మృధుల.

ఐస్‌క్రీం మెల్లగా తింటూ బాగా ఆలోచించింది. ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చి ''మురళీ కృష్ణగారూ! మీలాంటి మంచి మిత్రులు అందించిన సహాయ సహకారాలవల్లే నేనీనాడు ఉద్యోగంలో నాకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోగలిగాను. నాగూర్చి మీకు పూర్తిగా ఎప్పుడూ చెప్పలేదు. మా కుటుంబ బాధ్యతంతా నామీదే వుంది. మా తమ్ముడు ఈ సంవత్సరమే ఇంజనీరింగ్‌లో చేరాడు. వాడికి అది పూర్తవడానికి నాలుగేళ్లు పడుతుంది. ఇకపోతే నాకంటూ కొన్ని ఆశయాలున్నాయి. అందుకనే నేను ఉద్యోగం చేస్తూకూడా నైట్ కాలేజీలో లా చదువుతున్నాను. అందుకని ప్రస్తుతం నేనున్న ఈ పరిస్థితుల్లో ఎవరినీ ప్రేమించలేను. ఎవరి ప్రేమనూ అంగీకరించలేను. ఎవరినీ పెళ్లిచేసుకోలేను'' ఎంతో ఖచ్చితంగా చెప్పింది.

''మీ బాధ్యతలు తీర్చుకుని ఆశయాలు నెరవేర్చుకునేంతవరకు నేను ఆగడానికి సిద్ధపడతాను. అప్పుడు నన్ను పెళ్లిచేసుకోవడానికి మీకేవిధమైన అభ్యంతరం వుండదుగా?'' అనడిగాడు.

ఏం సమాధానం చెప్పాలో తెలియక నవ్వేసి...

''కమాన్ లెటజ్‌గో...'' అంది మృధుల.

ఆమె నవ్వుని అంగీకారంగా భావించాడు మురళీకృష్ణ.

◆ ◆ ◆

కాలచక్రం మూడేళ్లు తిరిగింది.

మృధుల జీవితంలో చెప్పుకోతగ్గ మార్పేమీ కనిపించలేదు. సస్పెండ్‌లో వున్న ఆమె తండ్రికేసుని గూర్చిన ఎంక్వైరీ నత్తనడక నడుస్తూనే వుంది. నిజాయితీయేతప్ప ఏవిధమైన రాజకీయ పరపతీ లేని ఉద్యోగులమీద ఎంక్వైరీలు తొందరగా జరగవనడానికి నారాయణరావు ప్రత్యక్షసాక్షి!

మృధుల తను ఆశించిన లా డిగ్రీని యూనివర్శిటీ ఫస్టు ర్యాంకుతో సాధించింది. నైట్ కాలేజీలో ఉద్యోగం చేస్తూ బాధ్యతల్ని మోస్తూ చదివినా ఫస్టుర్యాంకు సాధించినందుకు ఆమెను కొలీగ్స్ అందరూ అభినందించారుకూడా!

''నాన్నా... ఈ రోజు సాయంత్రం ఆఫీసునుంచి తొందరగా వచ్చి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కి హైదరాబాద్ వెళ్తాను'' ఆఫీసుకి బయలుదేరుతూ తండ్రితో చెప్పింది మృధుల.

''అలాగేనమ్మా...!'' అన్నాడు నారాయణరావు.

ఆఫీసుకెళ్లిన మృధుల సాయంత్రం నాలుగింటికే ఇంటికి తిరిగొచ్చి బట్టలు సర్టిఫికెట్స్ వగైరా సర్దుకోసాగింది.

''మృధులా... తమ్ముడ్ని స్టేషన్‌కి రమ్మని ఉత్తరం రాశావుకదమ్మా...'' అనుమానంగా కూతుర్ని అడిగాడు నారాయణరావు.

''వారం క్రితమే రాశాను నాన్నా... వాడి రేపు సాయంత్రం చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌కి రిటర్న్ టికెట్‌కూడా రిజర్వు చేయించమని రాశాను. ఎట్టి పరిస్థితుల్లో ఎల్లుండి ఉదయానికంతా తిరిగి ఇక్కడుంటాను'' అంది.

''అలాగేనమ్మా ప్రయాణంలో జాగ్రత్త''

''నాకేం కాదు. నేను హాయిగా వెళ్లి హాయిగా తిరిగొస్తాను... మీరుమాత్రం రేపొక్క రోజు హోటల్ భోజనం తినాలి'' అని బాత్రూంలో దూరింది మృధుల. స్నానంచేసి డ్రస్ చేసుకుని.

నాన్నా రాత్రికి కావలసిన భోజనం అంతా సిద్ధం చేశాను. అన్నం కూరలు అన్నీ వంటింట్లోనే వున్నాయి. జాగ్రత్తగా వడ్డించుకుని తినండి... మనస్సులో నన్నుగూర్చిన ఆలోచనలు పెట్టుకోకండి'' అంది.

''అలాగేలేమ్మా...!''


''మరి నేను బయలుదేరుతాను నాన్నా'' బ్రీఫ్‌కేసు చేతిలోకి తీసుకుంటూ అంది మధుల.

''నేనూ స్టేషన్‌వరకు వస్తానమ్మా''

''ఎందుకు నాన్నా... నేనొక్కదాన్నే వెళ్లలేననుకున్నారా?''

''వెళ్లలేవని కాదమ్మా... నేనొచ్చి సాగనంపితే అదో తృప్తి నాకు....''

## మూడు కాన్పులు



34 సంవత్సరాల కాంగోకి చెందిన బర్నాదితే ఓబెలే బాక్లో అనే స్త్రీ వరుసగా మూడురోజులు ముగ్గురు పిల్లల్ని కని రికార్డు నెలకొల్పింది. ఈవిడ యాత్రలో ఆడే విహారయాత్రకి బైలుదేరింది. ఓస్టలాకా అనే ఓ గ్రామంలో మొదట ఒక శిశువుని ప్రసవించింది. తిరిగి భర్తతో యాత్ర మొదలుపెట్టి 50 కిలోమీటర్ల ప్రయాణం తర్వాత మర్నాడు ఇంకో శిశువుని ప్రసవించింది. అంతలో ఊరుకోకుండా 'త్రై'మని ప్రయాణం చేసి మూడోరోజు ఇంకో ప్రాంతంలో ఇంకో శిశువుని భూమిమీద పడేసింది. పిల్లల్లో ఒక మగపిల్లాడు, ఇద్దరు ఆడశిశువులు.

- అచ్యుతుని రాజ్యశ్రీ

''మీ ఇష్టం. రండి వెళ్దాం'' అని ఇంటి తలుపుకి తాళం వేసి తాళం చెవి నాన్నకిచ్చి అతడితో కలిసి స్టేషన్‌వైపు నడవసాగింది.

సాధారణంగా దగ్గరి దగ్గరి ప్రదేశాలకు రిక్షా ఎక్కడం మృధులకు అలవాటులేదు.

రైల్వే స్టేషన్ ఎంక్వైరీ కౌంటర్ దగ్గరకెళ్లి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ ఏ ప్లాట్‌ఫాంమీదకొస్తుందో అడిగి తెలుసుకుంది మృధుల.

ప్లాట్‌ఫాంమీదకెళ్లిన తర్వాత -

''మృధులా... హైదరాబాద్‌నుంచి లాయర్ మృధులగా తిరిగొస్తావన్నమాట...'' ఎంతో సంతోషంతో అన్నాడు నారాయణరావు.

తన కూతురి జీవితాశయమే లా చదివి న్యాయవాద వృత్తిలో స్థిరపడడమని అతడికి తెలుసు.

''నేను లాయర్ మృధులగా తిరిగొచ్చినా నీకు కూతుర్నేగా నాన్నా'' నవ్వుతూ చెప్పింది. అప్పుడే హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కోసం బెల్ కొట్టారు.

ప్లాట్‌ఫాంమీదున్న పాసింజర్స్ అందరూ హడావిడి పడ్తూ లగేజీలు చేతికెత్తుకున్నారు.

''నాన్నా... ఒక్క నిమిషం సూట్‌కేస్ చూస్తుండండి'' అని తండ్రితో చెప్పి హడావిడిగా బుక్‌స్టాల్‌దగ్గరకెళ్లి 'ఉమన్స్ ఎరా' మాగజైన్ కొనుక్కుని తండ్రిదగ్గరకొచ్చి ట్రైన్‌లో కాలక్షేపంగా వుంటుందని'' అంది పుస్తకం తండ్రికి చూపిస్తూ-

హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ వచ్చి ప్లాట్‌ఫాం మీద ఆగింది. కోచ్ నెంబర్ చూసుకుని అందులోకి ఎక్కి తన బెర్తు దగ్గరకెళ్లి కిటికీలోంచి తండ్రిని చూస్తూ -

''నే వెళ్లొస్తా నాన్నా'' అంది.

''మంచిదమ్మా... జాగ్రత్తగా వెళ్లిరా'' అన్నాడు నారాయణరావు.

గార్డు విజిల్ ఊది పచ్చజెండా వూపడంతోటే ట్రెయిన్ కదిలింది.

కొన్న మేగజైన్ చదువుతూ రాత్రి తొమ్మిదిన్నరవరకు కాలక్షేపం చేసి ఆ తర్వాత నిద్రకుపక్రమించింది మృధుల.

తెల్లారి ఆరున్నరకు సికింద్రాబాద్ స్టేషన్ వచ్చేంతవరకు మెలకువ రాలేదామెకు.

''అరె ఎంత మొద్దునిద్ర పట్టేసింది'' అనుకుని గబగబ బెడ్‌షీట్ సర్దుకుని సూట్‌కేసులో పెట్టి తల పైపైనే దువ్వుకుని తన సీట్లో కూర్చుంది. చాలామంది పాసింజర్స్ సికింద్రాబాద్ స్టేషన్‌లోనే దిగిపోయారు. తమ్ముడ్ని నాంపల్లి స్టేషన్‌కి రమ్మని లెటర్ రాసి వుండడంవల్ల మృధుల ట్రైన్‌లోనే కూర్చుంది.

అర్ధగంట తర్వాత ట్రైన్ నాంపల్లి స్టేషన్‌లో ఆగింది. ట్రైన్ దిగి ప్లాట్‌ఫాంమీద నిలబడ్డ మృధులనుచూసి -

''అక్కా... ప్రయాణం బాగా జరిగిందా...? అన్నట్టు లా యూనివర్శిటీ ఫస్టు వచ్చినందుకు కంగ్రాట్స్!'' అంటూ అక్కను అభినందించి -

''అక్కా! ఈ అమ్మాయి పేరు శిరీష. నా క్లాస్‌మేట్... కెమికల్ ఇంజనీరింగ్ చేస్తుంది'' అంటూ తన పక్కన నిలబడి వున్న అమ్మాయిని అక్కకు పరిచయం చేశాడు కిషోర్.

''నమస్తే!'' అంది శిరీష.

''నమస్తే!'' అంటూ ప్రతినమస్కారం చేసింది మృధుల.

''మీగురించి చాలా చెప్పాడండీ మీ తమ్ముడు... నిజంగా మీరింత చిన్నవయసులోనే ఇంటి బాధ్యతల్ని నెత్తినేసుకుని ఉద్యోగం చేస్తూ చదువుతూ మీ తమ్ముడ్ని చదివిస్తూ... అబ్బ నిజంగా మిమ్మల్ని చూస్తుంటే ఎంతో ఆనందం వేస్తుందండీ'' అని మనస్ఫూర్తిగా మృధులను ప్రశంసించింది శిరీష.

సమాధానంగా నవ్వి వూరుకుంది మృధుల.

''అక్కా... నువ్వు మళ్లీ సాయంత్రం చార్మినార్‌కి తిరిగి వెళ్లిపోవాలన్నావ్‌గా అందుకని హోటల్‌లో ఎక్కడా రూం బుక్‌చేయలేదు. నేరుగా మా కాలేజీ హాస్టల్‌కి వెళ్లిపోదాం. అక్కడ నువ్వు లేడీస్ హాస్టల్లోని శిరీషావాళ్ల రూంలో స్నానం చేసి రెడీ అయ్యావంటే అట్నుంచి మన ముగ్గురం కలిసి హైకోర్టుకి వెళ్దాం'' అన్నాడు కిషోర్.

''సరే పద వెళ్దాం'' అంది మృధుల.

ముగ్గురూ కలసి స్టేషన్ బయటకొచ్చి ఆటో ఎక్కారు.

శిరీషా వీడు కలిసి స్టేషన్‌కొచ్చారంటే... అదీ శిరీషను నాకు పరిచయం చేశాడంటే... బహుశా వీళ్లిద్దరూ ప్రేమలో పడ్డారా... ఛఛ వీడిలా ప్రేమా గీమా వ్యవహారాల్లో తలదూర్చే రకంకాదు... ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలో అమ్మాయిలూ అబ్బాయిలూ సోషల్‌గా కలిసిపోతుంటారు కనుక నన్ను తన రూమ్‌కి తీసుకెళ్లమనేదానికి శిరీషను స్టేషన్‌కి పిల్చుకొచ్చుంటాడు...

మృధుల ఆలోచనల్ని అడ్డుకుంటూ -

''అక్కా... ఇదే పబ్లిక్ గార్డెన్స్...'' అన్నాడు కిషోర్'' ఆటోలోంచి పబ్లిక్‌గార్డెన్స్‌వైపు చూపిస్తూ

అటువైపుకి చూసింది మృధుల.

''అక్కా... ఇదేమో అసెంబ్లీ... అది రవీంద్రభారతి... ఇదిగో ఈ ఏరియాని లకడీకాపూల్ అంటారు... ఇదేమో అయోధ్యాహోటల్ జంక్షన్...'' అలా చూపిస్తూ చెప్తూనే వున్నాడు కిషోర్.

ఆటో జెఎన్‌టియు లేడీస్ హాస్టల్ క్యాంపస్ గేటుదగ్గర ఆగింది.

ఆటో మీటరు రీడింగ్ చూసి డబ్బులిచ్చి పంపేశాడు కిషోర్.

''అక్కా... నువ్వు శిరీషతో వెళ్లి తొందరగా స్నానం చేసి రా... ఈ లోపల నేనూ స్నానం చేసి రెడీ



అయ్యోస్తాను'' అనేసి వెళ్లిపోయాడు కిషోర్.

''రండి వెళ్దాం'' అంటూ మృధులను తన రూంకి తీసుకెళ్లింది శిరీష.

అర్ధగంటలో మృధులా శిరీషలు స్నానాలుచేసి రెడీ అయ్యారు.

కిషోర్ రెడీ అయి వచ్చాక ముగ్గురూ కలిసి హోటల్ ద్వారాకాకెళ్లి టిఫిన్ చేశారు.

''రెండుమూడు రోజులు హైదరాబాద్‌లోవుండి హైదరాబాద్ మొత్తం చూసి వెళ్లొచ్చుగా...'' అంది శిరీష.

''ఆఫీసులో ఇద్దరు సబ్ఎడిటర్స్‌లీవులో వున్నారు... అదీగాకనేను జాబ్‌కి రిజైన్‌చేసి ప్రాక్టీస్ స్టార్ట్ చేయాలి'' అంది మృధుల.

''అక్కా ఇక మనం హైకోర్టుకి వెళ్దామా?'' అనడిగాడు కిషోర్.

''వెళ్దాం''

ముగ్గురూ కలిసి ఆటో ఎక్కి హైకర్టు చేరుకున్నారు.

హైకోర్టు ఆవరణలోనల్లకోట్లు వేసకున్న న్యాయవాదులుగుంపులుగుంపులుగా కన్పించారు. నల్లకోటు వేసుకున్న న్యాయవాదులంతా న్యాయాన్నిరక్షిస్తే దేశంలో ఇన్ని అరాచకాలు జరుగుతాయా?

మృధులకు హైకోర్టు ఆవరణలో అన్ని వందలమంది న్యాయవాదుల్ని ఒకేదగ్గర చూడ్డం ఎంతో ఆనందంగా వుంది.

దాదాపు నలభై ఐదునిమిషాల్లో మృధులపేరు బార్‌కౌన్సిల్లో ఎన్‌రోల్ చేయబడింది.

ఈరోజునుంచి లాయర్‌గా తను ప్రాక్టీస్ చేసుకోవచ్చు. మృధుల బి.ఎ. బి.ఎల్. అడ్వొకేట్ అన్న బోర్డు ఇకపై ఆమె ఇంటిముందు వేలాడదీయబడుతుంది.

మృధుల మనసునిండా ఏదో తెలియని ఆనందం!

''అక్కా... ఇక వెళ్దామా?'' మృధులను అడిగాడు కిషోర్.

''వెళ్దాం...'' అన్న మృధుల కంటికి కార్లోంచి దిగుతున్న జడ్జి స్వర్ణకుమారి కన్పించేసరికి గబగబా కారుదగ్గరకెళ్లి -

''నమస్తే మేడమ్!'' అంది.

''నమస్తే... నువ్వు... నువ్వు...''

''మృధులని మేడమ్... మీరు నెల్లూరులో పనిచేసేటప్పుడు మిమ్మల్ని మా కాలేజీకి చీఫ్‌గెస్టుగా ఆహ్వానించాను''

''ఎస్. ఎస్... నీకు లాసెట్‌లో ఫస్ట్‌ర్యాంక్ వచ్చిందని మీ ప్రిన్సిపాల్ ఒక ఫంక్షన్‌లోకలిసినప్పుడు చెప్పింది. లా పూర్తయిందా?''

''అయింది మేడమ్... యూనివర్శిటీ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. బార్‌కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్‌కోసం హైదరాబాద్ వచ్చాను''

''వెరీగుడ్... సాయంత్రం ఇంటికిరారాదూ...?''

''సారీ మేడమ్... సాయంత్రం చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌కి వెళ్లిపోతున్నాను''

అల్లాగైతే లంచ్‌టైమ్‌లో ఐ మీన్ ఒంటిగంటకో ఒకటిన్నరకో నా చాంబర్‌లో కాస్త రిలాక్స్‌డ్‌గా వుంటాను.



ఆ టయిమ్‌లో వచ్చి కలవరాదూ?'' తప్పకుండా కలుస్తాను మేడమ్''

''ఫిఫ్టీన్త్ కోర్టులో వుంటాను'' అనేసి హడావిడిగా వెళ్లిపోయింది స్వర్ణకుమారి.

''అక్కా.. ఎవరక్కా ఆవిడ?'' మృధులను అడిగాడు కిషోర్.

''మన ఊర్లో జడ్జిగా పనిచేసింది''

''ఆమెపేరు స్వర్ణకుమారికదూ'' అనుమానంగా అడిగింది శిరీష.

''అవును నీకెలా తెలుసు?'' అడిగింది మృధుల.

''మా క్లాస్‌మేట్ ఒకమ్మాయి ఫాదర్‌కూడా హైకోర్టు క్రిమినల్‌లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఆ అమ్మాయి ఓరోజు ఈవిడ్ని సినిమాహాల్లో చూపించి ఈవిడ జస్టిస్ స్వర్ణకుమారి... ఈవిడ్ని చూస్తే కోర్టులో అందరికీ హడల్... పెద్ద పెద్ద పేరుసంపాదించిన లాయర్లుకూడా జస్టిస్ స్వర్ణకుమారి దగ్గరకేసంటే భయపడిపోతుంటారని చెప్పింది''

''అచ్ఛా... జడ్జి స్వర్ణకుమారి జస్టిస్ స్వర్ణకుమారి అయిందన్నమాట...'' అనుకుంది.

శిరీష చెప్పిన మాటలు విన్నతర్వాత స్వర్ణకుమారిమీద ఆమెకున్న గౌరవం రెట్టింపయింది. వీలైనంత త్వరగా ఆమెను కలవాలనికూడా అనుకుంది మృధుల.

''అక్కా...సాలార్‌జంగ్ మ్యూజియం ఇక్కడకు దగ్గర. వెళ్లి చూద్దామా?'' మృధులని అడిగాడు కిషోర్.

''సాలార్‌జంగ్ మ్యూజియం నిజంగా చాలా బాగుంటుందండీ'' అంది శిరీష.

''ఓకే అలాగైతే వెళ్లి చూద్దాం'' అంది మృధుల.

ముగ్గురూ హైకోర్టు దగ్గరనుంచి నడిచి సాలార్‌జంగ్ మ్యూజియం చేరుకున్నారు.

మధ్యాహ్నం పన్నెండున్నర వరకు సాలార్‌జంగ్ మ్యూజియం చూశారు.

''కిచ్చీ... ఇక మనం భోజనానికి వెళ్దామా?'' అంది మృధుల.

''ఇక్కడ దరిదాపుల్లో ఎక్కడా మంచి హోటల్స్ లేవు. మళ్లీ మనం లకడీకాపూల్‌కి వెళ్లాల్సిందే!'' అన్నాడు కిషోర్.

''అమ్మో... అంత దూరం వెళ్లి మళ్లీ తిరిగి రావాలంటే చాలా టైం వేస్టయిపోతుందిరా... ఇక్కడే ఏదో హోటల్లో తినేసి కోర్టు దగ్గరకు వెళ్దాం'' అంది మృధుల.

''కోర్టు దగ్గరకు మళ్లీ ఎందుకు?'' అనుమానంగా అడిగారు.

''స్వర్ణకుమారిగారు వచ్చి కలవమన్నారురా...''

''అలాగైతే ఇక్కడే ఏదో ఒకటి తినేద్దాం'' అన్నాడు.

దగ్గరలో వున్న ఇరానీ రెస్టారెంట్‌లో దూరారు ముగ్గురూ.

వున్నదేదో తిని లంచ్ పూర్తయిందనిపించారు.

ముగ్గురూ కలిసి మళ్లీ హైకోర్టుదగ్గరకెళ్లారు.

''అక్కా మేం ఆవిడ దగ్గరకు రాం గానీ... నువ్వెళ్లిరా'' అన్నాడు కిషోర్.

''మరి మీరెక్కడుంటారు?''

''అదిగో ఆ లా పబ్లికేషన్స్‌లో దూరి ఏదో పుస్తకాలు తిరగేస్తుంటాం'' అన్నాడు.

''ఓకే...'' అని దార్లో ఎవర్నో అడిగి ఫిఫ్టీన్త్ కోర్టు ఎక్కడో తెలుసుకుని వెళ్లింది మృధుల.

ఫిఫ్టీన్త్ కోర్టుని ఆనుకుని వున్న ఛాంబర్ ఎదురుగా జస్టిస్ స్వర్ణకుమారి అన్న బోర్డువంక తదేకంగా చూడసాగింది.

''ఎవరుకావాలి?'' మృధులను అడిగాడు అక్కడి అటెండర్.

''మేడమ్‌గారిని కలవాలి'' అంది మృధుల.

''మీ పేరు?''

''మృధుల!''

''సరే వుండండి... మేడమ్‌కు చెప్పొస్తాను'' అని లోపలికెళ్లాడు అటెండర్.

లోపలికెళ్లిన అటెండర్ వెంటనే బయటకు తిరిగొచ్చి -

''మేడమ్‌గారు మిమ్మల్ని రమ్మన్నారు'' అన్నాడు.

చాంబర్‌లోకెళ్లి -

''నమస్తే మేడమ్!'' అంది మృధుల.

''కమాన్... కమాన్... కూర్చో'' అంది స్వర్ణకుమారి.

''థాంక్యూ మేడమ్'' అంటూ కూర్చుంది మృధుల.

''ఊ... అలాగైతే నల్లకోటు తగిలించి న్యాయవాదిగా కొత్త జీవితం ప్రారంభించబోతున్నావన్నమాట'' అంది స్వర్ణకుమారి.

''అవును మేడమ్''

స్వర్ణకుమారి బెల్‌నొక్కి- అటెండర్‌ని పిలిచి రెండు కూల్‌డ్రింక్స్ తెమ్మంది.

''మృధులా... న్యాయవాద వృత్తిలో నిజాయితీగా వుంటే చాలా కష్టాల్ని ఎదుర్కోవలసి వస్తుంది. ఎందుకంటే చాలామంది న్యాయవాదులు డబ్బుకోసం తప్పుడు సాక్ష్యాల్ని సృష్టించి దోషుల్ని చట్టపరంగా రక్షిస్తుంటారు. అలాంటివారివల్ల నిజాయితీగా వుండేవారు కష్టాల్ని ఎదుర్కోవలసి వస్తుంది. ఎన్ని కష్టాల్ని ఎదుర్కొన్నా నిజాయితీగా న్యాయం తరపున పోరాడే న్యాయవాదికి చాలా ఆత్మసంతృప్తితోపాటు న్యాయాన్ని రక్షించాడన్న పేరుకూడా వస్తుంది'' అని ఆగి -

''ఇంతకీ నువ్వు ఎవరిదగ్గర జూనియర్‌గా చేరదలచుకున్నావ్?'' అనడిగిందామె.

''ఎవరిదగ్గర చేరాలో ఇంకా నిర్ణయించుకోలేదుమేడమ్... ప్రస్తుతానికి ఆశాజ్యోతి దినపత్రికలో సబ్‌ఎడిటర్‌గా పనిచేస్తున్నాను. వెళ్లి ఆ జాబ్‌కి రిజైన్ చేసి తర్వాత ఎవరిదగ్గరైనా జూనియర్‌గా చేరాలి''

## బెడ్‌షీట్

''ఈ బెడ్‌షీట్స్ నాకు నచ్చాయి. కానీ మావారు ఏమంటారో'' అంది ఓ రెండు బెడ్‌షీట్స్ చూపిస్తూ రమణి సేల్స్‌మేన్‌తో

''రెండూ ఇంటకి తీసుకువెళ్లండి మేడమ్. మీవారికి నచ్చకపోతే రేపు ఉదయం పంపించెయ్యండి'' అన్నాడు సేల్స్‌మేన్.

''అదీ బాగానే వుందమ్మా... మన బంధువులు వుండేది ఇవాళ రాత్రి మాత్రమేగా'' అన్నాడు పక్కనే వున్న కుమారరత్నం.

-పి.ఆర్.బద్దిగం (కరీంనగర్)



''ఆశాజ్యోతిలో 'మృధుల మహిళాకాలమ్'లో ఆర్టికల్స్ రాసేది నువ్వేకదూ?''

''అవునుమేడమ్!''

''నీ ఆర్టికల్స్ రియల్లీ ఫెంటాస్టిక్''

''థాంక్యూ మేడమ్!''

''ప్రాక్టీసు మొదలుపెట్టిన తర్వాత ఆర్టికల్స్ రాయడం మాత్రం మానేయకు. నీ ఆర్టికల్స్‌కి చాలా మంచి రెస్పాన్స్‌వస్తుంది''

''అలాగే మేడమ్''

''మీ ఊర్లో రామ్మోహనరావని ఒక అడ్వొకేట్ వున్నాడు. ఆయనకు మిగిలిన న్యాయవాదులకంటే తక్కువ ప్రాక్టీస్ వుండొచ్చేమోగానీ... ఈ హైకోర్టు లాయర్లకంటేకూడా ఎక్కువ లా తెలుసు. నువ్వెళ్లి ఆయన దగ్గర జూనియర్‌గా చేర్తానంటే నేనాయనకు లెటర్ రాసిస్తాను. ఆయన చాలా సిన్సియర్ లాయర్. కేసులో న్యాయం వుంటే ఫీజుకూడా తీసుకోకుండా న్యాయంవైపు పోరాడే మనస్తత్వం ఆయనది''

''అటువంటి గొప్ప వ్యక్తిదగ్గర జూనియర్‌గా చేరడం అదృష్టంగా భావిస్తాను మేడమ్...''

అటెండర్ రెండు కూల్‌డ్రింక్స్ తెచ్చి ఓపెన్‌చేసి చెరొకటి ఇచ్చి వెళ్లిపోయాడు.

కూల్ డ్రింక్స్ తాగిన తర్వాత -

లెటర్‌హెడ్ తీసుకుని రామ్‌మోహన్‌రావుకి లెటర్ రాసి మృధుల చేతికిస్తూ -

''వెళ్లి ఈ లెటర్ ఆయనకిచ్చి నేను పంపానని చెప్పు'' అంది స్వర్ణకుమారి.

''థాంక్యూ మేడమ్... మరువలేని సహాయం చేశారు'' కృతజ్ఞతాపూర్వకంగా చెప్పింది మృధుల.

''లాయర్‌గా నీకు మంచి భవిష్యత్తుని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తాను''

''థాంక్యూ వెరీమచ్ మేడమ్... మీలాంటి పెద్దవారి ఆశీర్వచనాలు నాకు తోడుగా వుంటే తప్పకుండా లాయర్‌గా నాకు మంచి భవిష్యత్తు వుంటుంది. వస్తాను మేడమ్'' అని బయటకొచ్చింది మృధుల.

లా పబ్లికేషన్స్ దగ్గరకెళ్లి కిషోర్‌ని శిరీషని కలిసింది.

ముగ్గురూ కలిసి దగ్గర్లో వున్న చార్మినార్ దగ్గరకెళ్లారు. అక్కడో గంట గడిపి నేరుగా జెఎన్‌టియూ హాస్టల్‌కెళ్లారు.

''కిచ్చీ... నేను శిరీషా రూంకెళ్లి ఫ్రెషప్ అయ్యి వస్తాను. ఈ లోపల నువ్వూ ఫ్రెషప్ అయ్యావంటే అందరం కలిసి ఎక్కడైనా కాస్త టిఫిన్‌చేసి రైల్వేస్టేషన్‌కెళ్దాం'' అంది మృధుల.

''ఓకే... అని రూంకెళ్లారు కిషోర్.

అర్ధగంట తర్వాత ముగ్గురూకలిసి హోటల్ ద్వారకాకెళ్లారు. అక్కడ టిఫిన్‌చేసి నేరుగా నాంపల్లి స్టేషన్‌కెళ్లారు.

కోచ్ నెంబర్ చూసి అందులోకెక్కి తన బెర్తు దగ్గర సూట్‌కేస్ పెట్టి క్రిందకు దిగింది మృధుల.

''కిచ్చీ... ఇంకో సంవత్సరంలో ఇంజనీర్‌గా ఇంటికి తిరిగొస్తావన్నమాట'' నవ్వుతూ అంది మృధుల.

''మామూలు ఇంజనీర్‌గా కాదండీ. కంప్యూటర్ ఇంజనీర్‌గా తిరిగొస్తాడు మీ తమ్ముడు'' అంటూ నవ్వింది శిరీష.

''అక్కా నేను ఇంజనీర్‌గా తిరిగొచ్చేటప్పటికి నిన్నో గొప్ప లాయర్‌గా చూడాలి'' అన్నాడు. అప్పుడే

చార్మినార్కి బెల్కొట్టారు.

''కిచ్చీ వస్తాను... శిరీషా వస్తానమ్మా'' అంటూ ట్రైన్ ఎక్కింది మృధుల.

కిషోర్, శిరీషలు ప్లాట్ఫాంమీద చేరి చేతులూపారు. ట్రైన్ కదిలింది.

◆ ◆ ◆

మృధుల రాజీనామా లెటర్ చూసి ఆశాజ్యోతి యజమాని ఎడిటర్ ఒకేదగ్గర చేరి ఆమెను పిలిపించారు.

''ఏమ్మా... ఎందుకని రాజీనామా చేశావు?'' అడిగాడు ప్రొప్రైటర్.

''లాయర్గా ప్రాక్టీసు చేయదలచుకున్నాను సార్''

''నువ్వు లాయర్గా నెలకు ఎంత సంపాదిస్తావో అంతకంటే ఎక్కువ జీతం నేనిస్తాను. కానీ నువ్వుమాత్రం ఈ ఉద్యోగానికి రాజీనామా చేయడానికి వీల్లేదు.'' అని ఎంతో ఖచ్చితంగా చెప్పాడు ప్రొప్రైటర్.

''నిజమేనమ్మా... నువ్వు మాత్రం ఈ ఉద్యోగానికి రాజీనమా చేయడానికి ససేమిరా వీల్లేదు'' అన్నాడు ఎడిటర్.

''సర్... డబ్బుకోసం లాయర్గా ప్రాక్టీస్ మొదలుపెట్టాలనుకోవడంలేదుసార్... నాకంటూ కొన్ని ఆశయాలున్నాయి. నా ఆశయాలకోసం లాయర్గా ప్రాక్టీస్ చేయాలనుకుంటున్నాను. ఇంతకాలం నా బాధ్యతలకోసం ఈ ఉద్యోగం చేశాను''

''నీ బాధ్యతలకోసం ఉద్యోగం చేసినా ఎంతో బాధ్యతాయుతంగా ఉద్యోగాన్ని చేశావమ్మా...'' అన్నాడు ఎడిటర్.

''మృధులా... నువ్వీ ఉద్యోగానికి రాజీనామా చేయక తప్పదంటావా?'' అడిగాడు ప్రొప్రైటర్.

''తప్పదు సర్'' ఖచ్చితంగా చెప్పింది.

''మృధులా... నువ్వంత ఖచ్చితంగా రాజీనామా చేసి ప్రాక్టీస్ చేయాలనుకుంటున్నప్పుడు నేనూ కాదనను. కానీ నువ్వు 'మృధుల మహిళాకాలమ్'కి రాస్తున్న ఆర్టికల్స్ని మాత్రం కంటిన్యూ చేస్తావుకదూ?'' రిక్వెస్టింగ్గా అడిగాడు ప్రొప్రైటర్.

## ఖరీదైన పాప



హేలీ అనే పాపపై మూడున్నర కోట్లు ఖర్చుచేయబడ్డాయంటే మీరు నమ్ముతారా? ఆ పాప నాలుగు నెలలు ముందుగా పుట్టడంతో ఈ ఖర్చంతా ఇన్సూరెన్స్ కంపెనీ భరిస్తోందిట! తల్లి, తండ్రి కేవలం నాలుగు వేల రూపాయలు ఇన్సూరెన్స్ తీసుకున్నారు. కానీ వారు సెలవుపై వెళ్లిన టైంలో ఆ పాప పుట్టడంతో ఇన్సూరెన్స్‌వారే ఆ మొత్తం చెల్లించాల్సి వచ్చింది.

- అచ్యుతుని రాజ్యశ్రీ

''తప్పకుండా చేస్తానుసార్''

''మృధులా పత్రికారంగంలో మంచి ఎడిటర్‌గా పేరుప్రఖ్యాతులు తెచ్చుకునే స్థాయికి ఎదుగుతావని ఊహించాను. అందుకనే ఇప్పటి నీ రాజీనామాను నేను జీర్ణం చేసుకోలేకపోతున్నానమ్మా...'' బాధపడ్తూ చెప్పాడు ఎడిటర్.

''సార్ మీలాంటి పెద్దల ప్రోత్సాహంతో ఎడిటర్‌గా ఎదగగలనన్న నమ్మకం నాకూ వుందిసార్... కానీ నా ఆశయం మాత్రం న్యాయవాద వృత్తి సార్'' అంది.

''ఆ వృత్తిలో కూడా నువ్వు ఊహించనంత ఎత్తుకి ఎదగగలవన్న నమ్మకం నాకుందమ్మా'' మనస్ఫూర్తిగా చెప్పాడు ఎడిటర్.

ఒక మంచి సబ్ ఎడిటర్ పత్రికను వదిలిపోతున్న బాధమాత్రం ఆయన మనసుని బాధిస్తోంది.

''మృధులా... మా పత్రికను నువ్వు వదలకుండా నీ వృత్తిలోకి నువ్వు వెళ్లేలా వుండాలంటే నాకొక మార్గం కనిపిస్తోందమ్మా'' అన్నాడు ప్రొప్రైటర్.

''ఏమిటి సార్ ఆ మార్గం?'' ఆతృతగా అడిగాడు ఎడిటర్.

''సబ్ ఎడిటర్ ఉద్యోగానికి రాజీనామా చేసి నీ ప్రాక్టీసు నువ్వు స్టార్ట్ చేసుకో. కానీ మా పత్రికకు నిన్ను లీగల్ అడ్వయిజర్‌గా వుండమని రిక్వెస్ట్ చేస్తున్నానమ్మా... దానికి నువ్వు అంగీకరిస్తే నువ్వు మాతోనే వున్నావన్న ఆనందం మాకుంటుంది'' అన్నాడు ప్రొప్రైటర్.

''తప్పకుండా మీ పత్రికకు లీగల్ అడ్వయిజర్‌గా వుంటానుసార్'' అంది.

''థాంక్యూ!'' అన్నాడు ప్రొప్రైటర్.

''వస్తాను సర్...'' అంటూ ఇద్దరికీ నమస్కరించి బయటకొచ్చింది మృధుల.

లాయర్‌గా కొత్త జీవితం ప్రారంభించబోతున్నందుకు మృధులకెంతో ఆనందంగా వుంది.

◆ ◆ ◆

రామ్మోహనరావు దగ్గరజూనియర్‌గా మృధుల కొత్త జీవితం ప్రారంభమయింది.

మొదటిరోజు -

''చూడమ్మా! మన దగ్గరకు న్యాయంకోసం వచ్చిన క్లయింటు ఆర్థిక పరిస్థితి ఏంటా అని మనం ఎప్పుడూ అంచనా వెయ్యకూడదు. ఆ క్లయింటు న్యాయంవైపు ఉన్నాడా లేదా అనే మనం చూడాలి. న్యాయంవైపుఉన్నాడని మనకనిపిస్తే ఆ కేసు తీసుకునేందుకు సిద్ధపడాలి. ఒక్కసారి మనం కేసు తీసుకున్న తర్వాత ఎన్ని కష్టాల్ని ఎదుర్కొని అయినా ఆ క్లయింట్‌కి న్యాయం జరిగేలా మనం పోరాడాలి...'' అంటూ క్లయింట్లని గూర్చి, న్యాయాన్నిగూర్చి చట్టాన్నిగూర్చి ఎంతో వివరించి చెప్పాడు రామ్మోహనరావు.

మంత్రముగ్ధురాలిలా ఆయన మాటల్ని విన్నది మృధుల.

''రామ్మోహనరావుగారు నిజంగా నా ఆశయాలకు తగిన వ్యక్తి'' అనుకుందామె. ఊర్లోని మిగిత లాయర్లలా డబ్బు సంపాదించకపోయినా ఎంతో పేరుని సంపాదించి వున్నాడాయన.

చట్టంతో చెలగాటమాడుతూ అన్యాయాల్నీ అక్రమాల్నీ చేస్తూ కార్లలో తిరిగే క్లయింట్లెవరూ ఆయన దగ్గరకు రానే రారు.

ఆయనదగ్గరకొచ్చేవారంతా చిరిగిన చొక్కాలతో అన్యాయానికి బలైన వ్యక్తులు మాత్రమే!

''మృధులా! ఈ కేసు ఫైలు తీసుకెళ్ళి ఇంటిదగ్గర బాగా స్టడీ చెయ్యి... రేపు ఉదయం ఇక్కడకు వచ్చావంటే ఈ కేసు కోర్టులో ఎలా వాదించాలో చెప్తాను'' అంటూ ఓ కేసుఫైలు ఆమెకిచ్చాడు.

''వస్తామసర్'' అంటూ ఆ ఫైలు తీసుకుని ఇంటిముఖం పట్టిందామె.

ఇంటికెళ్ళాక వంట కార్యక్రమం పూర్తిచేసి తండ్రితో కలిసి భోంచేసింది మృధుల.

ఆ తర్వాత రాత్రి చాలా పొద్దుపోయేవరకు రామ్మోహనరావుగారిచ్చిన ఫైలు చదవసాగింది. ఫైలు చదువుతూనే నిద్రాదేవి ఒడిలోకి జారిపోయిందామె.

తెల్లవారి పాలకుర్రాడు తలుపుతట్టాక నిద్రలేచింది మృధుల. పాలకుర్రాడి దగ్గర పాలు తీసుకుని తండ్రికి కాఫీ పెట్టిచ్చింది. తర్వాత చకచకా టిఫిన్ తయారుచేసి, మధ్యాహ్నం తండ్రికి కావలసిన భోజనంకూడా వండేసి స్నానానికి వెళ్ళిందామె. స్నానంచేసి డ్రస్ చేసుకుని రెండు ప్లేట్లలో టిఫిన్ పెట్టుకుని తండ్రి దగ్గరకొచ్చి ఆయనకో ప్లేటిచ్చి తనూ టిఫిన్ తినసాగింది.

''నాన్నా... మధ్యాహ్నం నేను కోర్టునుండి ఇంటికి రావడానికి కాస్త ఆలస్యమవుతుందేమో... మీకుభోజనం వండేశాను. మీరు వడ్డించుకుని తినేయండి...'' అని ఖాళీ టిఫిన్ ప్లేట్ తీసుకెళ్ళి వంటింట్లో పెట్టొచ్చి -


''కొత్తగా కుట్టించుకున్న నల్లకోటు తగిలించుకుని -

''నాన్నా... మొట్టమొదటిసారిగా కోర్టుకి వెళ్లబోతున్న నన్ను ఆశీర్వదించండి నాన్నా...'' అంటూ తండ్రి ముందు వంగింది మృధుల.

ఎప్పుడైనా క్రిందెరీ ఫైల్సు కోర్టులో ఇచ్చిరావడానికి వెళ్ళినప్పుడుమాత్రమే లాయర్లని చూసిన నారాయణరావు ఇప్పుడు ఇంట్లోనే స్వంత కూతుర్నే నల్లకోటులాయరుగా చూస్తుండే సరికి ఏదో తెలియని ఆనందానికి లోనయ్యాడు.

''ఈ వృత్తిలో అందరికంటే మంచి పేరుతెచ్చుకోవాలని మనసారా కోరుకుంటున్నాను తల్లీ!'' అంటూ కూతుర్ని ఆశీర్వదించాడాయన.

''నే వెళ్లొస్తాను నాన్నా...'' అంటూరామ్మోహనరావుగారింటివైపుకి కదిలిందామె. మృధుల



రామ్మోహనరావుగారింటికి వెళ్లేసరికి ఆయనప్పుడే స్నానంచేసి పూజా కార్యక్రమాలు ముగించి ఆఫీసు రూంలోకొస్తూ -

''రామ్మా... రా... ఫైలంతా స్టడీ చేశావా...?'' అంటూ కూర్చున్నాడు.

''చేశాను సర్...'' అంటూ ఫైల్లో ఆమె నోట్‌చేసిన కొన్ని పాయింట్స్ అతడితో చెప్పింది.

''వెరీగుడ్... అన్నట్టు మన ఎక్స్‌పార్టీ లాయర్ కొంతమంది తప్పుడు సాక్షుల్ని ప్రవేశపెడ్తాడు. వాళ్లని నువ్వు క్రాస్ ఎగ్జామిన్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ఏమాత్రం చిన్న పొరపాటు చేసినా వాళ్లు కేసు గెలుస్తారు. ఐ మీన్ అన్యాయంగెలుస్తుంది. న్యాయం కటకటాల వెనక్కి వెళ్తుంది. అందుకని...'' అంటూ సాక్షుల్ని ఎలా క్రాస్ ఎగ్జామిన్ చేయాలో వివరించారాయన.

తర్వాత కొంతమంది క్లయింట్స్ వస్తే వారందరికీ మృధులను తన జూనియర్‌గా పరిచయం చేసి -

''మీ కేసులన్నీ ముందు ఈమెతో డిస్కస్ చేయండి. తర్వాత నేనామెతో మాట్లాడుతాను'' అని చెప్పారాయన.

తొమ్మిదిన్నరవరకూ వాదించబోయే కేసుని గూర్చి మృధులతో ట్రయల్స్ చేయించి ''ఇఖ మనం కోర్టుకి బయలుదేరుదాం'' అన్నాడు రామ్మోహనరావు.

''సరే సర్'' అంది మృధుల.

''రమణయ్యా'' అంటూ అటెండర్‌ని కేకేశాడురామ్మోహనరావు.

''సార్'' అంటూ వెంటనే ఆఫీసురూంలోకొచ్చాడు రమణయ్య.

''ఈరోజు ఫైల్సన్నీ తీసుకో'' అన్నాడాయన.

రమణయ్య ఈ రోజు కోర్టుకి తీసుకెళ్లాల్సిన ఫైళ్లన్నీ సర్దసాగాడు.

''మృధులా... రమణయ్య గత ఇరవై ఏళ్లుగా నా దగ్గర పనిచేస్తున్నాడు. చాలా నమ్మకస్తుడు'' అంటూ రమణయ్యను పొగిడాడాయన.

రమణయ్య ఫైల్సన్నీ కట్టగట్టి చేతికి తీసుకున్న తర్వాత ముగ్గురు కలిసి కోర్టుకెళ్లారు.

మొట్టమొదటిసారిగా కోర్టు ఆవరణలోకి అడుగుపెట్టింది మృధుల.

బార్ రూంలోకెళ్లిన తర్వాత తోటిలాయర్లందరికీ మృధులను తన జూనియర్‌గా పరిచయం చేశాడురామ్మోహనరావు.

కోర్టుకొచ్చిన మొట్టమొదటిరోజే మృధుల ఓ కేసు వాదించబోతోందని తెలుసుకుని తోటి లాయర్లందరూ ఎంతో ఆశ్చర్యపోయారు.

అదీ సీనియర్ లాజికల్ లాయర్‌గా పేరుబడ్డ రాజారెడ్డికి వ్యతిరేకంగా ఆమె వాదించబోతోందని తెలుసుకున్న క్షణంలో మరీ ఆశ్చర్యపోయారు.

''రాజారెడ్డితో ఈ కొత్తమ్మాయి వాదించడమా... నెవ్వర్... ఆయన్ని ఓడించడం చాలా కష్టం వందమంది గట్టి సాక్షుల సమక్షంలో హత్యచేసినవాడ్నికూడా అర్ధగంటలో నిర్దోషని నిరూపించగల సమర్థుడు రాజారెడ్డి. అటువంటి రాజారెడ్డిని ఈ కొత్తమ్మాయి ఏం ఎదుర్కోగలదు'' అనుకున్నారందరూ.

జడ్జిగారు బెంచ్‌మీదకొచ్చారు.

లాయర్లందరూ గౌరవంగా లేచి నిలబడ్డారు.

జడ్జిగారు కూర్చున్న తర్వాత లాయర్లందరూ కూర్చున్నారు.

రాజారెడ్డికి సంబంధించిన కేసు విచారణ ప్రారంభమైంది.

సాక్షుల్ని ఒక్కొక్కర్నీ బోనులోకి పిలిపించి విచారించాడురాజారెడ్డి.

రాజారెడ్డి అడిగే ప్రశ్నల్నీ, సాక్షులు చెప్పే సమాధానాల్నీ జాగ్రత్తగా గుర్తుపెట్టుకోసాగింది మృధుల.

రాజారెడ్డి సాక్షులందరినీ విచారించిన తర్వాత - మెల్లగా కుర్చీలోంచి పైకి లేచి ''కెన్ ఐ క్రాస్ ది విట్నెసెస్ యువరానర్?'' అనెంతో మర్యాదగా జడ్జిగారిని అడిగింది మృధుల.

''ప్రొసీడ్'' అన్నారాయన -

ఒక్కో సాక్షిని విచారించడం మొదలుపెట్టిందామె.

ఈమేం విచారించగలదు అనుకున్నవారందరూ ఐదునిమిషాల తర్వాత సాక్షుల్ని ఆమె విచారిస్తున్న తీరుకి ఎంతో ఆశ్చర్యపోయారు. అర్ధగంట తర్వాత ఈ కేసు ఈమే గెలిచితీరుతుందని నిర్ణయానికి వచ్చారందరూ. జడ్జికూడా ఆమె వాదనా పటిమకు అబ్బురపోయాడు.

రామ్మోహనరావుకూడా ఈ అమ్మాయి ఇంత లాజికల్‌గా ఇంత గట్టిగా కోర్టులో మొట్టమొదటి రోజే వాదించగలదని ఏమాత్రం ఊహించలేదు. కేసు వాదోపవాదాలన్నీ పూర్తయ్యాయి.

లంచ్ టైంలో మృధులను లాయర్లందరూ అభినందించారు.

రాజారెడ్డికూడా మృధులను ప్రత్యేకంగా ప్రశంసించాడు. 'ఇలాంటి జూనియర్ నా దగ్గరుంటే ఎంత బాగుణ్ణు' అనికూడా అనుకున్నాడతడు.

సాయంత్రం మృధులకు అనుకూలంగా జడ్జిమెంట్ వచ్చింది.

మొట్టమొదటిరోజు వాదించిన మొట్టమొదటి కేసు గెలిచింది మృధుల.

ఆమెకెంతో సంతోషంగా వుంది!

రోజులు గడిచేకొద్దీ లాయర్‌గా కొంత కొంత గుర్తింపు తెచ్చుకోసాగిందామె.

''మృధులా... నువ్వు ఇంటిదగ్గరే కొంతమంది క్లయింట్స్‌ని కలుస్తూ వుండు. అలా చేస్తుంటే కొద్దికాలానికి

## మాజీ

భార్యాభర్తలిద్దరూ బీచిలో సరదాగా నడుస్తున్నారు. ఇంతలో వారికి ఎదురుగా ఒకామె రావడం గమనించిన భర్త తన భార్యతో -

''కాస్త అందంగా నవ్వుతూ, హుందాగా నడు... ఆ ఎదురుగా వస్తున్నావిడ నిన్ను చూసి అసూయపడాలి'' అన్నాడు.

''నన్నుచూసి ఆవిడెందుకు అసూయపడాలి?'' విస్మయంగా అడిగింది భార్యామణి.

''ఆవిడ నా మాజీ భార్య కాబట్టి''

-పి.ఆర్.బిల్లింగం (కరీంనగర్)



నువ్వే స్వంతంగా ప్రాక్టీసు చేసుకోవచ్చు'' అని సలహా ఇచ్చాడు రామ్మోహనరావు. మృధులకు వృత్తిపరంగానేకాకుండా ఆర్థికంగా కూడా బాగా ప్రోత్సాహాన్నిచ్చేవాడాయన. ఆమె స్వంతంగా వాదించిన కేసులకు సంబంధించిన ఫీజు మొత్తాన్ని ఆమెనే తీసుకోమని చెప్పేవాడు.

ఆమె డీల్ చేసిన చాలా కేసుల్లో గెలిచి రామ్మోహనరావుగారి దగ్గర అభిమానాన్ని, వచ్చిన క్లయింట్స్ దగ్గర నమ్మకాన్నీ పెంచుకుందామె.

''మృధులా... నువ్వు ప్రాక్టీసుతోపాటు లా సబ్జెక్ట్‌కూడా బాగా చదువుతున్నావంటే... మేజిస్ట్రేట్ సెలక్షన్స్‌లో ట్రై చెయ్యొచ్చు...'' అంటూ ఆమెకు సలహా ఇచ్చాడు రామ్మోహనరావు. ఆయన ఆఫీసులో లాకు సంబంధించిన పుస్తకాలకెటూ కొదవలేదుకనుక రోజుకో పుస్తకం తీసుకెళ్ళి రాత్రుళ్ళ చాలా ప్రొద్దుపోయేవరకు చదువుతుండేదామె.

రోజులు గడుస్తున్నకొద్దీ కూతురుకేదైనా మంచి సంబంధం చూసి పెళ్లి చేస్తే బాగుంటుంది అనుకోసాగాడు నారాయణరావు.

మృధుల మాత్రం కోర్టు, కేసులు, లా పుస్తకాలు చదవడం, వంటపని, ఇంటిపని చూడ్డం, ఏ కొద్ది తీరిక దొరికినా ఆర్టికల్స్ రాసి పత్రికకు పంపడం చేస్తుండేది. ఇవి తప్ప వేరే ఇతరత్రా ఎలాంటి ఆలోచనలూ ఆమె మదిలో మెదిలేవికాదు.

అలా కష్టపడుతూ తనకు ఎంతో ఇష్టమైన వృత్తిలో సంవత్సరం రోజుల్ని ఎంతో సునాయాసంగా గడిపేసిందామె.

ఇప్పుడు మృధులకు లాయర్‌గా పట్టణంలో ఓ గుర్తింపు, గౌరవం కూడా వుంది!

◆ ◆ ◆

కిషోర్ ఇంజనీరింగ్ పరీక్షలు వ్రాసి ఇంటికి తిరిగొచ్చాడు.

''ఎలా వ్రాశావురా పరీక్షలు?'' తమ్ముడిని చూస్తూనే అడిగింది మృధుల.

కిషోర్ నవ్వుతూ ''ఫస్ట్ క్లాస్ గ్యారంటీ అక్కా! యూనివర్శిటీ ఫస్ట్‌కూడా రావచ్చు. హోప్ వుంది'' అన్నాడు. తమ్ముడివంక గర్వంగా చూసింది మృధుల. ఇణతకాలం తను శ్రమించి వాడిని చదివించినందుకు ఫలితం లభించబోతోంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధాసక్తులతో చదువుతూ ప్రతి సంవత్సరం టాప్ ర్యాంక్‌లో వస్తున్న తమ్ముడంటే మృధులకు చాలా అభిమానం.

''నా సంగతి సరే! నువ్వేమిటి లా ప్రపంచంలో అద్భుత విజయాలని సాధిస్తున్నావటగా. చాలామంది నోట ఈ మాటే విన్నాను. ప్రతి ఒక్కరూ నిన్ను పొగడడమే అనుకో! నాకు చాలా గర్వంగా వుందక్కా!'' అన్నాడు కిషోర్.

''అంత గర్వపడవలసిన విషయాలేం లేవులే! ఏదో నాకు తెలిసినంతలో, తోచినంతలో న్యాయంకోసం ప్రాకులాడుతున్నాను. పోరాడుతున్నాను. అంతే!'' అన్నది మృధుల.

లాయర్‌గా పేరుప్రఖ్యాతులను సంపాదించుకున్న కూతురినీ, ఇంజనీరింగ్‌లో ర్యాంకులు సంపాదించుకుంటూ వస్తున్న కొడుకునీ చూసి నారాయణరావు మనసు గర్వంతో పొంగిపోయింది.

''తర్వాత ఏం చేద్దామని అనుకుంటున్నావురా కిషోర్! రిజల్ట్సు రాగానే ఏదైనా ఉద్యోగం దొరుకుతుందా'' అని కొడుకుని ప్రశ్నించాడు నారాయణరావు.



కొడుకు ఉద్యోగంలో స్థిరపడితే మృధుల పెళ్లిగురించి ఆలోచిస్తాడనీ, ఆమె పెళ్లి కళ్లజూడొచ్చనీ నారాయణరావు ఆశ.

''రిజల్ట్సు వచ్చేవరకు ఖాళీగా వుండడం ఎందుకని టోఫెల్‌కి ప్రిపేర్ అవుతున్నాను నాన్నా!'' చెప్పాడు కిషోర్!

''అటే'' కొడుకు చెబుతున్న టోఫెల్ అంటే ఏమిటో అర్థంకాక అడిగాడు నారాయణరావు.

''విదేశాలలో చదవాలంటే టోఫెల్ వ్రాయాలి. దానికోసం కృషిచేస్తున్నాను'' అన్నాడు కిషోర్!

''ఇంకా పై చదువులు చదువుతావా? అదీ విదేశాలలో! అంత స్తోమత మనకెక్కడిదిరా! ఇప్పటికే నీ చదువుకోసం మీ అక్క రెక్కలు ముక్కలు చేసుకున్నది. ఆ విషయం గమనించేది లేదా?'' కాస్తంత కోపంగా అడిగాడు నారాయణరావు.

మృధుల కల్పించుకుంది.

''నాన్నా నువ్వు ఆవేశపడకు. వాడు చదువుకుంటానంటే మనం ఎందుకు కాదనాలి?'' అని తమ్ముడివైపు తిరిగింది.

''ఎంతకాలం చదవాలిరా విదేశాలలో? ఎంత ఖర్చవుతుంది?'' అని ప్రశ్నించింది.

కిషోర్ ముభావంగా, ''నిన్నింక శ్రమపెట్టడం నాకు ఇష్టం లేదక్కా!'' అని లోపలికి వెళ్ళిపోయాడు.

తమ్ముడు ఏదో దాస్తున్నాడని మృధుల మనసు గ్రహించింది. అయితే అది ఏమై వుంటుందో ఆమె ఊహకు అంతచిక్కలేదు.

వారంరోజుల తర్వాత ఆమె అనుమానానికి సమాధానం లభించింది.

ఆరోజు ఆదివారం.

మృధుల ఇంట్లోనే వుంది. తండ్రితో కూర్చునిమాట్లాడుతూ వుంది. కిషోర్ లోపలి గదిలో చదువుకుంటున్నాడు.

వాకిట్లో కారు ఆగింది!

కారు దిగి లోనికి వస్తున్న వ్యక్తిని ఆశ్చర్యంగా చూడసాగారు తండ్రీకూతుళ్ళు!

ఆ వ్యక్తిని ఎప్పుడూ చూసిన గుర్తులేదు ఇద్దరికీ!

''నారాయణరావుగారిల్లు ఇదేకదూ?'' అంటూ ప్రశ్నించాడు ఆ వ్యక్తి.

''అవును. నేనే నారాయణరావుని. మీరెవరు?'' అంటూ అడిగాడు నారాయణరావు.

''కూర్చోండి!'' అంటూ కుర్చీ చూపించింది మృధుల. ఆ వ్యక్తి ఎవరో తెలియకపోయినా తండ్రిని వెతుక్కుంటూ వచ్చాడుకనుక మర్యాద చేసింది.

ఆ వ్యక్తి ఠీవిగా, దర్జాగా కుర్చీలో కూర్చున్నాడు. అతను చాలా ధనవంతుడని అతని వస్త్రధారణ, ఉంగరాలు, మెడలో గొలుసు తెలియజేస్తున్నాయి.

ఆ వ్యక్తి గొంతు సవరించుకున్నాడు.

''నాపేరు భుజంగరావు.కావలిలో పెద్ద కాంట్రాక్టర్‌ని. రాజకీయంగా అమితమైన పలుకుబడి వుంది'' అంటూ స్వంత డబ్బా కొట్టుకుంటున్న ఆ వ్యక్తి ధోరణి మృధులకు చిరాకు కలిగించసాగింది. ఇతరుల ఇంటికి వచ్చినప్పుడు కనీసం తను ఎవ్వరో పరిచయం చేసుకోవాలనే సంస్కారం తెలియని వ్యక్తికి ఎంత డబ్బుంటే మాత్రం, ఎంత పలుకుబడి నంటేమాత్రం ఏం లాభం అనుకుంది మనసులో

మనసులోని చిరాకుని ముఖంలో కనిపించనీయకుండా జాగ్రత్తపడుతూ ''ఇంతకీ మీరు ఎందుకు వచ్చారో చెప్పనే లేదు'' అన్నది.

భుజంగరావు నారాయణవంక తిరిగి ''ఈ అమ్మాయి నీ కూతురుకదూ! లాయర్‌గా భలే

పేరున్నట్లుందే!'' అన్నాడు.

తండ్రిని ఏకవచనంలో సంభోదించడం చూసి మృధుల మనసు భగ్గుమంది. ఏదో అనబోయింది. ఇంతలో ఆ వ్యక్తి నోరువిప్పాడు.

''నాకు ఒక్కతే కూతురు. పేరు శిరీష! ఇంజనీరింగ్‌లో మీ అబ్బాయి కిషోర్‌కి పరిచయం. మీకు చెప్పాడో లేదో తెలీదుకాని వాళ్లిద్దరూ ప్రేమించుకున్నారు'' అంటూ ఒక్క క్షణం ఆగాడు.

మృధులకు ఆరోజు హైదరాబాద్ స్టేషన్లో తన తమ్ముడితో పాటువచ్చిన అమ్మాయి గుర్తుకొచ్చింది.

''మీవాడు బ్రిలియంట్ స్టూడెంట్! కంప్యూటర్ సైన్సులో టాప్ ర్యాంకర్! ఇలాంటివాడు ఇండియాలోకంటే విదేశాలలో అయితే భేషుగ్గా రాణించగలడు. మా అమ్మాయికూడా కెమికల్ ఇంజనీర్. ఇద్దరినీ కలిపి అమెరికా పంపిస్తాను'' గర్వంగా చెప్పాడు భుజంగరావు.

మృధులకు అర్థమైంది అతడి ప్రపోజల్ ఏమిటో!

నారాయణరావుమాత్రం అర్థం చేసుకోలేక ''మావాడిని అమెరికా పంపించడలంమీకొచ్చే లాభం ఏమిటి?''

భుజంగరావు నారాయణరావువంక విచిత్రంగా చూశాడు.

''ఈమాత్రం అర్థంచేసుకోలేదా?'' అనే తిరస్కారభావం అతడిచూపుల్లో వుంది.

నారాయణరావువంక నవ్వుతూ చూసి ''ప్రయోజనం లేకుంటే ఎందుకు పంపిస్తాను? నీ కొడుకుని నా అల్లుడిని చేసుకుని ఇద్దరినీ కలిపి అమెరికా పంపించేస్తాను'' అన్నాడు.

ఈలోపున అక్కడికి కిషోర్ వచ్చాడు లోపలినుంచి.

భుజంగరావుని చూసి విష్ చేశాడు.

మృధులకి అర్థం అయింది. తమ్ముడి ప్రోద్బలం, ప్రోత్సాహంతోనే ఇదంతా జరుగుతున్నదని.

''వచ్చే నెలలో మంచి ముహూర్తాలున్నాయి. పెళ్లి జరిపించేద్దాం!'' అంటూ నారాయణరావు అంగీకారం కోసం చూడకుండానే వెళ్లిపోయాడు భుజంగరావు.

తర్వాత నారాయణ కొడుకుమీద విరుచుకుపడ్డాడు.




## చల్లని శవం

దక్షిణ శ్రీలంకలో ఈ మధ్య ఒక 17 సంవత్సరాల యువకుడు కొత్త పద్ధతిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక అమ్మాయిని ప్రేమించి భంగపడ్డ ఈ అపర దేవదాసు తన ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో కూచుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఊరంతా ఇల్లంతా వెతికిన పెద్దలు ఇంట్లో ఫ్రిజ్ తెరిచి, అతని శవాన్ని చూసి లబోదిబోమన్నారు!

- అచ్యుతుని రాజ్యశ్రీ

''నీకంటె పెద్దది, నీ చదువుకోసం అష్టకష్టాలు పడింది ఈ అమాయకురాలు. దాని పెళ్లిగురించి ఆలోచించకుండా నీ చదువు, నీ పెళ్లిగురించి నిర్ణయాలు తీసేసుకున్నావన్నమాట. నీకిది న్యాయంగా వుందిరా! ఆలోచించు!'' అన్నాడు.

కిషోర్ సమాధానం చెప్పలేదు! లోపలికి వెళ్లిపోయాడు.

మృధుల తండ్రికి నచ్చచెప్పసాగింది.

''విదేశాలలో చదువుకునే అదృష్టం చాలా తక్కువమందికి లభిస్తుంది నాన్నా! తమ్ముడి అదృష్టం కొద్దీ శిరీష రూపంలో ఆ అవకాశం వచ్చింది. మనం ఎందుకు అడ్డుకోవాలి చెప్పు! మనస్ఫూర్తిగా ఈ పెళ్లికి అంగీకరించు నాన్నా!'' అన్నది.

కొడుకు స్వార్థబుద్ధికి బాధపడాలో, కూతురు త్యాగగుణానికి పొంగిపోవాలో అర్థంకాలేదు నారాయణరావుకి.

నెలరోజుల్లో కిషోర్, శిరీషల వివాహం అతి వైభవంగా జరిగిపోయింది.

కిషోర్ టోఫెల్ఎగ్జామ్స్ పాస్ కావడం, అమెరికన్ యూనివర్శిటీలో సీటురావడం, భార్యతో కలిసి అమెరికా వెళ్లిపోవడం అన్నీ ఆర్నెల్లలోపుగానే జరిగిపోయాయి. మృధుల తన దైనందిక వృత్తి జీవితంలో మళ్లీ బిజీ అయిపోయింది.

''మృధులను పెళ్లి విషయం అడగాలి... ఎవరినైనా ప్రేమించిందో ఏమో తెలుసుకోవాలి... అసలు మృధులను ఆ విషయం ఎలా అడగాలి?'' అని ఆలోచించసాగాడు నారాయణరావు.

కూతురికంటే చిన్నవాడైన కొడుకు పెళ్లిచేసుకుని వెళ్లిపోవడం అతడి మనసుని చాలా బాధించసాగింది. ఆనాడు తనువద్దన్నా కాదని పెళ్లిచేసుకుని వెళ్లిపోయాడుకొడుకు. ఈనాడు కూతుర్ని పెళ్లిచేసుకోమంటే ఏమంటుందో అతడికి తెలియడంలేదు. పెళ్లి విషయం కూతురిదగ్గర ఎలా ప్రస్తావించాలోకూడా అర్థంకావడంలేదతడికి.

''నాన్నా... రామ్మోహనరావుగారు ఊళ్లో లేరు. అందుకని నేను ఆఫీసుకి త్వరగా వెళ్లాలి. ఇంటిదగ్గరకు క్లయింట్స్ వస్తే ఆఫీసు దగ్గరకు రమ్మని చెప్పండి'' అని తండ్రితో చెప్పింది మృధుల.

గత ఆర్నెల్లనుంచి ఇంటిదగ్గరకూడా కొన్ని కేసులు స్వంతంగా డీల్ చేస్తోంది మృధుల. ఆమె స్వంతంగా డీల్‌చేసే కేసుల్లో ఏదైనా అనుమానాలుంటే రామ్మోహనరావుగారిని అడుగుతుంది. ఆమె ఇప్పుడు పేరుతోపాటు ఆర్థికంగా కూడా కొంత బలపడింది. ఇంటిపని వంటపని ఆమె చూడ్డంవల్ల టైం వృధా అవుతోందని ఓ మంచి పనిమనిషిని పెట్టుకుందామె. ఇంటిపని, వంటపని పనిమనిషి చూసుకోవడంవల్ల మృధులకు చాలా టైమ్ ఆదా అయింది. అందువల్ల ఆమె ఎక్కువ కేసులుకూడా చూడగలుగుతోంది. కూతురు ఎక్కువ కేసులు డీల్ చేస్తూ మంచి పేరు ప్రఖ్యాతులుసంపాదిస్తూ వున్నా... ఆమె అలసిపోతుందని బాధపడేవాడు నారాయణరావు.

''అలాగే చెప్తానమ్మా... సాయంత్రం తొందరగా ఇంటికొచ్చేస్తావా?'' అనుమానంగా కూతుర్ని అడిగాడు.

''ఏం నాన్నా ఏమన్నా పనుందా?''

''పనేం లేదమ్మా... ఊరికే అడిగాను'' అన్నాడు.

కానీ అతడి మనసులోమాత్రం సాయంత్రం కూతురితో పెళ్లి విషయం మాట్లాడాలని

నిర్ణయించుకున్నాడు.

''సరే... నే వెళ్లొస్తాను నాన్నా'' అంటూ వెళ్లిపోయింది మృధుల.

రామ్మోహనరావుగారి ఆఫీసుకెళ్లాక క్లయింట్స్‌తో మాట్లాడుతూ కేసుల్ని గూర్చి డిస్కస్ చేస్తూ పదింటివరకు బిజీగా వుందామె. తర్వాత కోర్టుకెళ్లింది.

సాయంత్రం నాలుగింటివరకు కోర్టులో బిజీగా వుంది.

ఆ తర్వాత ఆఫీసుకి తిరిగొచ్చి అక్కడో గంట గడిపింది. తర్వాత ఆఫీసునుంచి నేరుగా ఇంటికొచ్చిందామె. ఇంటికొచ్చాక డ్రెస్ ఛేంజ్ చేసుకుని మని మనిషి ఫ్లాస్కులో పోసిపెట్టిన కాఫీ రెండు కప్పుల్లో పోసి తండ్రికో కప్పు ఇచ్చింది మృధుల. ఇద్దరూ కలిసి కాఫీ త్రాగసాగారు.

''మృధులా... కన్న తండ్రిగా నేను నీ పెళ్లి చూడాలని ఆశపడడంలో తప్పు లేదనుకుంటాను'' డైరెక్టుగా 'పెళ్లి చేసుకోమ్మా' అంటే ఏమంటుందోనని ఇండైరెక్టుగా చెప్పాడు నారాయణరావు.

మృధుల ఏం మాట్లాడకుండా మౌనంగా కాఫీ సిప్‌చేయసాగింది.

మృధుల ఏం మాట్లాడకపోసరికి ''నువ్వెవరినైనా ప్రేమించావా?'' అని అడగడం బాగుండదని -

''నీ మనసులో ఏదన్నా వుంటే నిస్సంకోచంగా చెప్పమ్మా'' అన్నాడు.

''నా మనసులో ఏదన్నా వుంటేనతో చెప్పడానికి ఎందుకు సంకోచిస్తాను నాన్నా'' అంది మృధుల.

''అది కాదమ్మా... నీ మనసులో ఎవరన్నా వున్నారా?'' ఎంతోనెమ్మదిగా అడిగాడు నారాయణరావు.

ఇది ఆమె ఊహించని ప్రశ్న!

ఆమెకేం సమాధానం చెప్పాలో తెలియలేదు.

ఆ క్షణంలో ఉన్నట్లుండి ఆమె మదిలో మురళీకృష్ణ మెదిలాడెందుకో.

దాదాపు మూడున్నర సంవత్సరాల క్రితం మీకు అభ్యంతరం లేకపోతే నేను మిమ్మల్ని వివాహం చేసుకుంటాను అని ప్రపోజ్ చేసిన మురళీకృష్ణ ఆ తర్వాత ఎందుకు మళ్లీ కలవలేదు.

ఆనాడు అతడిలో కేవలం ఆకర్షణే వుందా?



అతడు నిజంగా నన్ను ప్రేమించలేదేమో?

అతడు నిజంగానే నన్ను ప్రేమించి వుంటే... నిజంగానే నన్ను పెళ్లిచేసుకోవాలని వుంటే ఒక్కసారైనా వచ్చి కలిసివుండేవాడుగా?

రకరకాలుగా ఆలోచించసాగిందామె!

ఆమె ఆలోచనలను చెదరగొడుతూ ''మృధులా! ఎందుకో ఈ మధ్య నీ పెళ్లి చూడాలని నా మనసు తహతహలాడుతోందమ్మా... దయచేసి పెళ్లి విషయం ఆలస్యం చెయ్యకమ్మా'' అని ఎంతో బ్రతిమాలుతున్నట్లు కూతురితో చెప్పాడు నారాయణరావు.

''దాదాపు మూడున్నర సంవత్సరాల క్రితం పెళ్లి ప్రపోజ్ చేసిన మురళీకృష్ణ ఇప్పుడు గుర్తొచ్చాడంటే నా మనసు నాకు తెలియకుండానే పెళ్లిని కోరుకుంటోందా?'' అనుకుంది మృధుల.

''బాధ్యతలన్నీ ఎలాగూ తీరిపోయాయి. ఇక పెళ్లిచేసుకుంటే మాత్రం ఏం?'' అనికూడా అనుకుంది వెంటనే.

ఆ రాత్రంతా ఆలోచనలతో గడిపింది మృధుల!

విచిత్రంగా మరుసటిరోజు ఉదయం మురళీకృష్ణ వచ్చి ఆమెను కలిశాడు! ఆఫీసురూంలో కూర్చుని లా బుక్స్ చదువుతున్న ఆమె దగ్గరకు మురళీ కృష్ణ వచ్చి...

''నమస్తే!'' అన్నాడు.

తలెత్తి అడ్ని చూసి ఎంతో ఆశ్చర్యపోయింది.

''ఇది కలా నిజమా?'' అనికూడా అనుకుందామె.

''నమస్తే... నమస్తే! రండి కూర్చోండి'' అంటూ ఎంతో సంతోషంగా అతడ్ని ఆహ్వానించిందామె.

మురళీ కృష్ణ ఆమె ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు.

''నిన్ననే మీరు మదిలో మెదిలారెందుకో'' నవ్వుతూ అందామె.

''నిజంగానా?'' ఎంతో ఆశ్చర్యపోతూ అడిగాడు..

''నిజమేనండీ...''

''హమ్మయ్య... అయితే నేను అదృష్టవంతుడ్నే'' అన్నాడు ఊపిరి రిలాక్స్‌డ్‌గా పీల్చుకుంటూ.

''ఎందుకూ?''

''మీరీపాటికి నన్ను పూర్తిగా మర్చిపోయుంటారేమో అనుకున్నాను''

నిజం చెప్పాలంటే ఆమె అతడ్ని పూర్తిగా మర్చిపోయింది. కాని నిన్న మాత్రం ఎందుకో తండ్రి పెళ్లి ప్రస్తావన తెచ్చినప్పుడు హఠాత్తుగా అతడు గుర్తొచ్చాడు.

''మిమ్మల్నెలా మర్చిపోతానండీ'' అంది.

అలా అనకపోతే బాగోదని మొహమాటానికి అలా అందామె.

''మీరేమీ అనుకోకపోతే ఒక మాట''

''అడగండి''

''ఆరోజు నేను చేసిన ప్రపోజల్ గుర్తుందనుకుంటాను''

''దాదాపు మూడున్నరేళ్ల తర్వాత మళ్లీ గుర్తుచేస్తున్నారా?'' నవ్వుతూనే అంది.

''ఆరోజే మీకు చెప్పాగా ఎంతకాలమైన ఆగుతానని. అదీకాక మీరేవో బాధ్యతలూ అవీ అన్నారుకదా... అందుకని''

''మరైతే మధ్యలో ఎప్పుడూ వచ్చి కలవలేదేం?'' మళ్లీకూడా నవ్వుతూనే అడిగింది.

''నేను కలవకపోయిన మీరైనా నన్ను కలిసేందుకు ప్రయత్నించి వుండొచ్చుగా?'' అతడూ నవ్వుతూనే అడిగాడు.

''నిజమే!'' అనుకుందామె.

ఇద్దరిమధ్యా కొద్దిగంటలసేపు మాటలు కరువయ్యాయి. నిశ్శబ్దం ఇద్దరి మధ్యా నాట్యం చేయసాగింది.

కొద్దిసేపటితర్వాత నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ -

''మృధులగారూ! ఇంతకాలం తర్వాత మళ్లీ వచ్చి పెళ్లి ప్రపోజల్ ఎందుకు తెచ్చాడా? అని మీరు ఆలోచించవచ్చు. అలా ఆలోచించడం తప్పుకాదు. నేనింతకాలం మిమ్మల్ని కలవకపోవడం కూడా తప్పే... కానీ ఈ సమయంలో ఇప్పుడు ఇలా ఎందుకొచ్చి మళ్లీ ఆ ప్రపోజల్ తెస్తున్నానంటే...'' అని ఆగి ఆమెవైపు సూటిగా చూస్తూ మళ్లీ చెప్పడం మొదలుపెట్టాడు.

''ఇంకెంతకాలం పెళ్లి చేసుకోకుండా వుంటావురా... ఇన్నాళ్లూ ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాత చేసుకుంటానని వాయిదాలు వేస్తూ వచ్చావు. ఇప్పుడు ఆ న్యూస్ పేపరోదో పెట్టిన తర్వాత ఆర్థికంగా కూడా బాగా పుంజుకున్నావు. ఇఖ నీకు పెళ్లిచేసుకుని స్థిరపడడానికి అభ్యంతరమేమిటి? చాలా పెద్ద పెద్ద సంబంధాలు వస్తున్నాయిరా... నువ్వేదో ఒకటి తేల్చి చెప్పకపోతే లాభంలేదు'' అని నిన్న మా తల్లిదండ్రులు ఎంతో గట్టిగా చెప్పారు. అందుకని ఇప్పుడు మళ్లీ మీ దగ్గరకు రావలసి వచ్చింది'' అన్నాడు.

అతడి మాటలు మృధులను ఆలోచనల్లోకి నెట్టాయి. బాగా ఆలోచించిన మీదట అతడి మాటల్లో ఎంతో నిజాయితీ వుందనిపించిందామెకు.

ఇప్పుడామె మనసులో ఎంతో తృప్తిగా వుంది.

కానీ -

## పరిశుభ్రం



''మీ కొట్లో డెటాల్ వుందా?''

''వుంది''

''నల్లుల మందు వుందా?''

''ఉంది!''

''టిక్ ట్వంటీ వుందా?''

''ఉంది. ఇంతకీ నీకేం కావాలి?'' విసుగ్గా అడిగాడు పదేళ్ల రాముని దుకాణం యజమాని.

''అయితే శుభ్రంగా చేతులు కడుక్కుని పావలా వేరుసెనక్కాయలు ఇవ్వండి''

-పి.ఆర్. లింగం (కరీంనగర్)

''నేను ఇప్పుడు మీ ప్రపోజల్‌ని అంగీకరించకపోతే?'' చిలిపిదనాన్ని బయటపడనివ్వకుండా సీరియస్‌నెస్‌ని నటిస్తూ అగిందామె.

ఆ ప్రశ్నతో అతడామెవైపు సూగా చూస్తూ-

''పెళ్లిచేసుకోవడం మానేస్తాను!'' అని ఎంతో ఖచ్చితంగా చెప్పాడు.

అతడి మాటల్లోని స్థిరత్వాన్ని చూసి -

''సారీ... ఊరికే మిమ్మల్ని తమాషా పట్టించాలని అలా అన్నాను'' అంటూ నవ్వేసింది.

ఆమె అలా నవ్వేసరికి అతడూ నవ్వాడు.

''అలాగైతే నా ప్రపోజల్‌కి మీరంగీకరిస్తున్నారన్నమాట'' నవ్వుతూనే అడిగాడు మురళీకృష్ణ.

''నేనొక్కదాన్ని అంగీకరిస్తే సరిపోదు. మా నాన్నకూడా అంగీకరించాలి''

''మీరు పర్మిషన్ ఇస్తే మీ నాన్నతో నేను మాట్లాడతాను''

''మీరేం వెళ్లి మా నాన్నగారితో మాట్లాడనవసరంలేదు. మీ తల్లిదండ్రుల్ని వచ్చి మాట్లాడమనండి'' అంది.

''థాంక్యూ వెరీమచ్... ఈరోజు సాయంకాలమే మా అమ్మ నాన్నల్ని మీ ఇంటికి పంపిస్తాను. వస్తానండీ'' అంటూ వెళ్లిపోయాడతను.

అతడు వెళ్లిపోయినా మృధుల ఆలోచనలన్నీ అతని చుట్టూనే తిరుగుతున్నాయి. ఆమె మనసంతా ఏదో తెలియని తియ్యని పులకింతకు లోనయింది.

తనని మనసారా కోరుకునే మగాడితో పెళ్లి కావడం కంటే గొప్ప వరం ఏముంటుంది స్త్రీకి?

సాయంత్రం మురళీకృష్ణ తల్లిదండ్రులు ఇంటికొస్తారని కోర్టునుంచి మధ్యాహ్నమే ఇంటికొచ్చేసిందామె.

'ఎన్నడూ ఆలస్యంగా ఇంటికొచ్చే కూతురు ఈరోజు ఇంత తొందరగా ఎందుకొచ్చిందో' అన్న అనుమానం వచ్చింది నారాయణరావుకి.

ఇంటికొచ్చాక పనిమనిషిని బజారుకి పంపి స్వీట్స్ వగైరాలు తెప్పించింది. అవిచూసి ''ఇంటికెవరైనా వస్తున్నారామ్మా?'' అనుమానంగా కూతుర్ని అడిగాడు నారాయణరావు. సమాధానం చెప్పడానికి సిగ్గుపడింది మృధుల.

''చెప్పమ్మా?'' తెలుసుకోవాలన్నలాటంతో కూతుర్ని అడిగాడు.

''ఇంకొద్దిసేపట్లో మీకే తెలుస్తుంది నాన్నా...'' అంటూ తుర్రుమని బాత్రూంలో దూరింది మృధుల.

నారాయణరావుకి కొద్ది కొద్దిగా అర్థమయింది. అతడి పెదవులమీద చిర్నవ్వు నాట్యం చేయసాగింది!

దాదాపు మూడున్నర సంవత్సరాల తర్వాత మృధులను వెతుక్కుంటూ వచ్చి మళ్లీ పెళ్లి ప్రపోజల్ తెచ్చిన మురళీకృష్ణ వెనుక ఒక స్వార్థపుటాలోచన దాగుందని ఆమెకాక్షణంలో తెలియదు!

◆ ◆ ◆

మురళీకృష్ణ ఇన్నేళ్ల తర్వాత తిరిగి మృధుల దగ్గరకు వచ్చి వివాహ ప్రస్తావన తీసుకురావడానికి అతన్ని ప్రేరేపించిన కారణం గురించి తెలుసుకోవాలంటే దాదాపు రెండు నెలలు వెనక్కి వెళ్లాలి!

ఒకరోజు రామ్మోహనరావు మృధులను తన ఆఫీసు గదిలోకి పిలిచాడు. అస్వస్థత కారణంగా ఇటీవల ఆయన కోర్టుకి సరిగ్గా హాజరు కాలేకపోతున్నాడు. కేసులన్నీ దాదాపు మృధులే డీల్ చేస్తున్నది.

మృధులకు ఒక కేసు అప్పగిస్తూ చెప్పాడు రామ్మోహనరావు.

''చూడు మృధులా! ధనబలం, పలుకుబడి రాజకీయ నాయకుల అండదండలు కలిగిన ఒక ఛోటా రాజకీయ నాయకుడు నిరుపేదల భూమిని కాజేయాలని ప్రయత్నాలు చేస్తున్నాడు. దానికి సంబంధించిన వివరాలన్నీ ఈ ఫైల్లో వున్నాయి. ఈ కేసు మనం వాదించి గెలిస్తే మనకు రెండువేలుకూడా ప్రతిఫలం లభించకపోవచ్చు. కాని రెండువందలమంది నిరుపేదలను నిరాశ్రయులనుకాకుండా కాపాడవచ్చు. దీన్ని నువ్వు సాధించగలవనే విశ్వాసంతో నీకు అప్పగిస్తున్నాను''

మృధుల ఆ కేసుని శ్రద్ధగా స్టడీ చేయసాగింది.

ఒకప్పుడు ఊరికి చివరగా వున్న ఆ పదెకరాల భూమిని నిరుపేదలకిచ్చింది ప్రభుత్వం. కాలభ్రమణంలో ఊరు విపరీతంగా పెరిగిపోవడంతో ఆ స్థలం ఇప్పుడు ఊరికి సెంటర్ అయింది. ఆ స్థలంలో ఓ ఫైవ్‌స్టార్ హోటల్ కట్టాలనే ఆలోచన వచ్చింది. జిల్లా స్థాయి నాయకుడికి పై వర్గాల్లో తన పలుకుబడిని వినియోగించి డబ్బు క్రుమ్మరించి ఆ స్థలం లీజుకి సంపాదించాడు. ఆ స్థలంలో ఇంతకాలంగా గుడిసెలు వేసుకుని వుంటున్న పేదలు రామ్మోహనరావుని ఆశ్రయించి న్యాయం చేయమని వేడుకున్నారు.

మృధుల ఈ కేసుని ఒక సవాలుగా స్వీకరించింది. కోర్టులో వాదోపవాదనలు జరుగుతున్నాయి. మృధుల కేసుని బిల్డప్ చేసిన విధానం, వాదిస్తున్న తీరు చూస్తుంటే ఖచ్చితంగా ఆమె ఈ కేసు గెలుస్తుందనీ, నిరుపేదలకు ఆశ్రయం మిగులుతుందనీ ప్రతి ఒక్కరికీ నమ్మకం కుదిరింది. ఇదే విషయాన్ని గురించి ఆశాజ్యోతి పేపర్లో బాక్స్ ఐయిటమ్‌గా వేశారు.

ఇదంతా తెలుసుకున్న నాయకుడి గుండెల్లో గుబులు పుట్టింది. తమ పార్టీకి బాకా పేపర్ అధిపతి అయిన మురళీకృష్ణను పిలిపించి సలహా అడిగాడు.

'ఆశాజ్యోతి'లో వచ్చిన న్యూస్ ఐటమ్ మురళీ కృష్ణ చదివాడు. ఎంత డబ్బు ఖర్చుపెట్టి అయినా సరే కేసు గెలిచి, ఆ స్థలం స్వంతం చేసుకోవాలనే నాయకుడి పట్టుదల గమనించాడు.

అప్పుడు రూపుదిద్దుకుంది మురళీకృష్ణ మనసులో ఆ ఆలోచన!



## బుల్లి జింకలు

అతి బుల్లి జింకలు ఈ జంతుప్రపంచంలో ఉన్నాయి. ఆఫ్రికా కీకారణ్యంలో అతిచిన్న జింకలు కేవలం 25 సెం.మీ ఎత్తు మాత్రమే వుండే ఇవి ఏకాస్త అలికిడి వినపడ్డా అడవిలోకి తుర్రుమంటాయి.

- అచ్యుతుని రాజ్యశ్రీ

మృధులకు ఇంకా పెళ్లికాలేదని అతడికి తెలుసు. కొద్ది సంవత్సరాల క్రితం ఆమెతో తను పెళ్లి ప్రస్తావన చేయడం, బాధ్యతల బరువుని దించుకున్నాక ఆ విషయం గురించి ఆలోచిస్తానని ఆమె చెప్పటం ఇవన్నీ గుర్తుకొచ్చాయి మురళీకృష్ణకు.

అప్పట్లో మృధులపట్ల వున్నది కేవలం ఆకర్షణేనని కాలం గడిచేకొద్దీ మురళీకృష్ణకు స్పష్టం అయింది. ధనసంపాదన, అంతస్తుల అందరం ఎక్కాలనే ఆలోచన అతని ధ్యేయంలో ప్రధాన భాగాలు అయ్యాయి. మృధులనుకలవాలనిగానీ, ఆమెను పెళ్లిగురించి అడగాలనిగానీ అతనికెప్పుడూ అనిపించలేదు. స్వంతంగా స్థాపించుకున్న పత్రికను మంచి స్థాయిలోకి తీసుకురావడానికి శ్రమించాడు. రాజకీయ పార్టీ అండదండలు వుంటేనే తప్ప తను ఆశించిన గమ్యం చేరుకోలేనని అతనికి స్పష్టం అయింది. అందుకే ఒక రాజకీయ పార్టీని ఆశ్రయించాడు. ధనం, పలుకుబడి సంపాదించాడు.

మృధులపట్ల ఆసక్తి లేకపోవడానికి ఇంకో కారణం కూడా వుంది. మృధుల లాయర్‌గా పేరుప్రఖ్యాతులైతే ఆర్జించింది తప్ప ఆర్థికంగా ఎలాంటి ప్రగతిని సాధించలేదు. న్యాయం, నీతి నిజాయితీలంటూ ప్రాకులాడుతున్నదేతప్ప డబ్బు సంపాదించాలనే ఆలోచన ఆమెకు లేదని మురళీకృష్ణ గ్రహించాడు. అందుకే మృధులపట్ల ఆసక్తి పోయింది. తను ఆశించినట్లు లక్షల కట్నం తీసుకువచ్చే సంబంధంకోసం ఎదురుచూస్తున్నాడు.

ఇలాంటి పరిస్థితుల్లో వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచన అతని మనసులో బలంగా పడింది. అందుకే మళ్లీ మృధుల దగ్గరకు వెళ్లి పెళ్లి ప్రపోజల్ తెచ్చాడు.

మృధుల ఆ కేసుని విరమించుకునేలా చేస్తే కోటి రూపాయలు తనకు ప్రతిఫలంగా ఇస్తానని ఆ నాయకుడు పెట్టిన ప్రలోభ ఫలితమే ఈ ప్రపోజల్!

మృధులను పెళ్లికి అంగీకరింపజేసుకుంటే ఆ తర్వాత నయానో, భయానో ఆమెచేత కేసుని విత్‌డ్రా చేయించవచ్చనీ, తద్వారా కోటి రూపాయలు ప్రతిఫలం పొందవచ్చనీ మురళీకృష్ణ మనసులో పథకం రూపుదిద్దుకుంది.

◆ ◆ ◆


మురళీకృష్ణ అంతరంగపు ఆలోచనలను ఆకళింపు చేసుకోలేని మృధుల అతనితో పెళ్లికి అంగీకరించింది. అభ్యంతరం చెప్పడానికి ఆమెకు కారణం కూడా ఏదీ కనిపించలేదు.

ముఖ్యంగా ఇన్నేళ్లు గడిచాక మురళీకృష్ణ తనను వెదుక్కుంటూ వచ్చి వివాహ ప్రసక్తి తీసుకురావడం ఆమె మనసుకి ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగించింది.

అదీ కాకుండ, తనకింకా పెళ్లికాలేదనే దిగులుతో తండ్రి మానసికంగా క్రుంగిపోతున్నాడు. ఆయన మనసుకి ఊరట, ఉపశాంతి లభించాలంటే తను పెళ్లిచేసుకోవడం ఎంతో అవసరం. మురళీకృష్ణ తనకు పరిచయం వున్న వ్యక్తి. ఎవరో కొత్త వ్యక్తితో జీవితం ముడిపెట్టుకోవడంకంటే తనను అభిమానించి, ఆరాధించే మురళీకృష్ణను వివాహం చేసుకోవడం అన్నివిధాలా సబబు!

ఈ ఆలోచనతోనే ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా మురళీకృష్ణతో పెళ్లికి అంగీకరించింది మృధుల!

ఈ వార్త నారాయణరావుకి ఎంతో సంతోషం కలిగించింది. ఇన్నాళ్లకి కూతురు వివాహానికి అంగీకరించడం, అదీ ఆమెను ఇష్టపడిన వ్యక్తి స్వయంగా వచ్చి అడగడం ఆయన్ను ఎక్కువగా ఆనందపరిచింది.



కూతురుకంటే ముందే కొడుకు పెళ్లిచేసుకుని అమెరికా వెళ్లిపోవడం ఇన్నాళ్లుగా అతని మనసుని బాధిస్తున్నా ఇప్పుడు ఆనందంతో అతని మనసు దూదిపింజలా తేలిపోసాగింది.

పెళ్లి ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి.

ముహూర్తాలు నిర్ణయించారు.

ఇంకో నెలరోజుల తర్వాత వివాహం!

మృధుల కోర్టు వ్యవహారాలలో బిజీ అయిపోయింది. తను డీల్ చేస్తున్న స్థలం కేసు ట్రయల్స్‌కి రావడం అందుకు కారణం. ఎలాగైనా సరే ఈ కేసులో విజయం సాధించి నిరుపేదలకు న్యాయం చేకూర్చాలనే తపనతో నిర్విరామంగా కృషిచేస్తున్నది మృధుల. ఇంకో నెలరోజుల్లో తన వివాహం జరుగబోతుందన్న విషయంకూడా గుర్తుకు రానంత బిజీ అయిపోయింది మృధుల!

ఆరోజు ఆదివారం!

తన ఆఫీస్ రూమ్‌లో కూర్చుని కేసుకు సంబంధించిన పేపర్లు స్టడీ చేస్తున్నది మృధుల!

ఆమె టేబిల్‌మీద టెలిఫోన్ మ్రోగింది!

రిసీవర్ తీసుకుని ''మృధుల హియర్!'' అన్నది.

''ఈజిట్ మిసెస్ మురళీకృష్ణ?'' అవతలినుండి అడిగారు.

ఆ గొంతును గుర్తుపట్టింది మృధుల!

మురళీకృష్ణ!

కావాలని తనని ఆటపట్టించడానికి అలా అడుగుతున్నాడని అర్థం చేసుకుంది మృధుల! తనూ తమాషాగానే సమాధానం చెప్పాలనే చిలిపి ఆలోచన ఆమె మనసులోకి వచ్చింది.

''మిస్టర్! మీరెవరోగాని, అది ఇంకో నెలరోజుల తర్వాతమాట. ఇప్పుడు నేను మిస్ మృధులనే! ప్లీజ్ నోట్ దిస్ పాయింట్!'' అన్నది.

''నీ లాయర్ భాష వదిలిపెట్టావుకాదు. నేనెవరో గుర్తుపట్టేశావన్నమాట!'' నవ్వుతూ అడిగాడు మురళీకృష్ణ!

''గుర్తుపట్టడం, గుర్తుపెట్టుకోవడం మా లాయర్లకి వెన్నతో పెట్టిన విద్య అని మరచిపోకండి. ఇంతకీ ఏమిటో విశేషం? తీరుబడిగా ఫోన్ చేశారు?'' అని అడిగింది.

''ఏం లేదు మృధులా! ఈ సాయంత్రం నీతోకలిసి టీ తీసుకోవాలని చిన్న కోరికమొలకెత్తింది మనసులో!'' అన్నాడు అవతలినుంచి మురళీకృష్ణ!

మృధులనవ్వింది! ''చాలా పెద్ద కోరికే సుమా! అయినా గ్రాంట్ చేస్తున్నాను. సాయంకాలం మా ఇంటికి వచ్చేయండి. స్వయంగా నా చేతులతో టీ కలిపి ఇస్తాను'' అని బదులిచ్చింది.

''సరేలే! మీ ఇంట్లో టీ త్రాగడానికే నేను పనిగట్టుకుని ఫోన్ చేసింది? పెళ్లయ్యాక ఎలాగూ తప్పదుగా! సాయంత్రం ఐదింటికి హోటల్ కృష్ణా ఓబెరాయ్‌లో టేబిల్ బుక్‌చేశాను. అక్కడికి వెళ్దాం'' అన్నాడు.

''తప్పదంటారా?'' మృధుల అడిగింది.

''తప్పదు డియర్! నువ్వు కాదనవనే నమ్మకంతో అడ్వాన్స్‌గా టేబిల్‌కూడా బుక్ చేసేశాను'' అన్నాడు మురళీకృష్ణ.

''అలాగే! ఐదింటికల్లా అక్కడ వుంటాను'' అని ఫోన్ పెట్టేసింది మృధుల.

కేసుకి సంబంధించిన కాగితాలు ప్రక్కన పెట్టి రిలాక్స్‌డ్‌గా కుర్చీలో వెనక్కివాలి కూర్చుంది మృధుల!

◆ ◆ ◆

మృధుల రెస్టారెంట్‌లోకి ప్రవేశించింది.

మూలగా వున్న ఒక టేబిల్ దగ్గర కూర్చుని వున్నాడు మురళీకృష్ణ!

చిరునవ్వుతో ఆమెని ఆహ్వానించాడు. మృధుల అతనికి ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుంది.

''మీ 'టీ' కోసం నన్నింతదూరం రప్పించారే! మీకిది న్యాయంగా వుందా?'' మురళీకృష్ణవంక చూసి నవ్వుతూ అడిగింది మృధుల.

మురళీకృష్ణ టేబిల్‌మీదకు వంగి రహస్యం చెబుతున్నట్లుగా అన్నాడు.

''ఇక్కడ ముఖ్యం టీకాదు మేడమ్! నీతోకలసి టీ ఆస్వాదించడం, ఎంచక్కా ఒక అరగంట మాట్లాడుకోవడం ఇంపార్టెంట్!'' అన్నాడు.

''సంతోషం! మరి 'టీ' చెప్పండి'' అంది మృధుల.

బేరర్ రాగానే ఐస్‌క్రీం ఆర్డరిచ్చాడు మురళీకృష్ణ!

మాట్లాడుకుంటూ ఐస్‌క్రీం తినడం ముగించారు. ఆ తర్వాత టీ తెప్పించుకుని తాగారు.

మురళీ కృష్ణ తన పేపర్‌కి సంబంధించిన విషయాలు ఏవేవో చెబుతున్నాడు. శ్రద్ధగా వింటున్నది మృధుల!

ఒక గంట కాలం గడిచిపోయింది.


''మరి నేను బయల్దేరుతాను. చీకటిపడింది'' అన్నది మృధుల.

మురళీ కృష్ణ ఆమె ముఖంవంక చూస్తూ ''ఈరోజు నిన్ను ఇక్కడికి పిలవడంలో ఒక ముఖ్య కారణం వుంది మృధులా!'' అన్నాడు.

''ఏమిటది? చెప్పండి!'' అన్నది మృధుల.

''లాయర్‌గా నువ్వు చాలా గొప్ప పేరుప్రఖ్యాతులు సంపాదించావు. నాకు చాలా ఆనందంగా వుంది. కానీ ఈ రోజుల్లో బ్రతకడానికి అవి మాత్రం చాలవు. డబ్బుకూడా కావాలి'' తను చెప్పదలచుకున్నదానికి ఉపోద్ఘాతంగా అన్నాడు మురళీకృష్ణ!

మృధుల మెల్లగా అన్నది. ''ఆ మాట కాదనలేను. కానీ నా జీవితం మొదటినుండీ కొన్ని ఆశయాలకు అనుగుణంగా మలచుకున్నాను. డబ్బుకంటే నాకు ఆశయాలు ముఖ్యం! ఆ సంగతి మీకూ తెలుసు!''



''నీ ఆశయాలని సమూలంగా నిర్మూలించుకోమని నేను చెప్పను మృధులా! కానీ కొన్ని సందర్భాలలో పట్టు విడుపులు అవసరం! అన్నాడు మురళీకృష్ణ!

అతడు ఏ విషయం మాట్లాడుతున్నాడో అర్థంగాక తదేకంగా అతడివంక చూడసాగింది మృధుల!

''ఇప్పుడు నువ్వు డీల్ చేస్తున్న ల్యాండ్ కేసు విత్‌డ్రా చేసుకో మృధులా! పెద్దవాళ్లకి వ్యతిరేకంగా వెళ్లడం మంచిదికాదు'' అన్నాడు.

తను వింటున్నదేమిటో ఒక్క క్షణం అర్థంకాలేదు మృధులకు. అర్థం అయ్యాక ఆమె ముఖం కోపంతో ఎరుపెక్కింది. అతడు అలాటి ప్రపోజల్ తెస్తాడని ఆమె ఏమాత్రం ఊహించలేదు.

''ఏమిటి మీరంటున్నది?'' ఆవేశంగా అడిగింది.

''ఆవేశపడకు మృధులా! నేను ఎన్ని విధాలుగానో ఆలోచించి ఇలా చెబుతున్నాను'' అన్నాడు మురళీకృష్ణ!

''ఏం ఆలోచించారు మీరు? నన్నే నమ్ముకుని న్యాయం జరుగుతుందని వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ఆ నిరుపేదలకు అన్యాయం చెయ్యమంటారా? ఇది నావల్లకాని పని. మీరు చెప్పదలచుకున్నది ఇదే అయితే మాత్రం ఇంతటితో ఈ ప్రస్తావనకు ఫుల్‌స్టాప్ పెట్టండి. పదండి వెళదాం!'' అని లేవబోయింది మృధుల.

''మృధులా! ప్లీజ్! కూర్చో!'' ఆమె చెయ్యి పట్టుకుంటూ అన్నాడు మురళీ కృష్ణ.

మృధుల కూర్చోక తప్పలేదు.

''ఎలాంటి ప్రతిఫలం లేకుండా నేను ఈ విషయం నీతో చెప్పలేదు మృధులా. నీ దగ్గర దాపరికం ఎందుకు? కలసి కాపురం చేయబోయేవాళ్లం! నువ్వీ కేసు విత్‌డ్రా చేసుకుంటే మనకు కోటి రూపాయలు లాభిస్తుంది'' అన్నాడు మురళీకృష్ణ!

మృధుల మ్రాన్పడిపోయింది! తన చెవులు తనను మోసం చేయడంలేదుకదా? అనుకున్నది ఒక్క క్షణం!

అది నిజమని అర్థంకాగానే ఆమె మనసంతా మురళీకృష్ణపట్ల అసహ్యంతోనిండిపోయింది.

''ఇప్పటివరకు మీ మీదున్న గౌరవంమీరుచెప్పిన ఈ మాటలతో సమూలంగా చచ్చిపోయింది మిస్టర్ మురళీకృష్ణా! ఇంకెప్పుడూ ఈ విషయం నా దగ్గర ప్రస్తావించకండి'' అన్నది కోపంగా మృధుల!

మురళీకృష్ణ హృదయం అవమానంతో, కోపంతో భగ్గుమంది! తను ఇన్ని విధాలుగా బతిమాలుతున్నా, నచ్చచెబుతున్నా ఆమె తన దారికి రాకపోవడం అతనికి అసహనంగా వుంది. ఆఖరి అస్త్రం ప్రయోగించదలచుకున్నాడు.

''మృధులా! నా నిర్ణయంకూడా విను. నువ్వీ కేసుని విత్‌డ్రా చేసుకుంటేనే మన పెళ్లి జరుగుతుంది. అందుకే బాగా ఆలోచించుకో!'' అని బెదిరించాడు. ఈ బెదిరింపువల్ల మృధుల తన దారిలోకి వస్తుందన్న నమ్మకం మురళీకృష్ణకు వుంది. ఎందుకంటే ఇంకో నెలరోజుల్లో జరగబోయే తమ పెళ్లి విషయం చాలామందికి తెలుసు. ఇప్పుడు పెళ్లి ఆగిపోతే ఆడపిల్లకు ఎంత అప్రతిష్ట, అవమానం!

అయితే మృధుల మనసుని అతడు సరిగా అంచనా వేయలేక పొరపాటుగా ఆలోచించాడు. మృధులకు తన వ్యక్తిగత జీవితంకంటే వృత్తిపట్ల ప్రేమ, గౌరవం మెండు. నీతి నిజాయితీలే ఆమెకు ప్రాణం! ఏ పరిస్థితుల్లోనూ వాటికి తిలోదకాలివ్వని మహోన్నత వ్యక్తిత్వం ఆమెది! మృధుల చాలా ప్రశాంతంగా కూర్చుని మురళీ కృష్ణ ముఖంలోకి సూటిగా చూసింది. ఆ తర్వాత గొంతు విప్పింది.

''చూడండి మిస్టర్ మురళీకృష్ణా! నన్ను మీరు సక్రమంగా అర్థం చేసుకోలేకపోయారు. ఆ కారణంగానే

నా దగ్గర ఇలాంటి అన్యాయపు ప్రపోజల్స్ చేయగలిగారు. చవకబారు బెదిరింపులు ప్రయోగిస్తున్నారు.

స్త్రీ జీవితానికి వివాహం పరిపూర్ణతను ప్రసాదిస్తుందన్న మాటలో నిజం వుందని నేనూ అంగీకరిస్తాను. అయితే వివాహమే స్త్రీ జీవితానికి గమ్యం, పరమార్థం అనే వాదనను నేను అంగీకరించను. న్యాయానికి సమాధికట్టి అన్యాయాన్ని అందలమెక్కించి నేను మిసెస్ మృధులగా మారడం నాకిష్టంలేదు. నా ఆశయాలకు అనుగుణంగా బ్రతకడమే నాకు ఇష్టం! న్యాయాన్ని రక్షించడంలో, న్యాయదేవతకు గౌరవం కలిగించడంలో నేనుమిస్ మృధులగా మిగిలిపోయినా నాకు సంతోషమే! అలాంటి జీవితమే నాకు తృప్తినిస్తుంది.

నాకంటూ కొన్ని ఆశయాలున్నాయ్! మీతో జీవితం పంచుకోవడంకోసం వాటికి నేను తిలోదకాలివ్వలేను. సారీ! గుడ్‌బై ఫర్ ఎవర్ మిస్టర్ మురళీకృష్ణా!''

రెస్టారెంట్ బయటకు నడిచింది మృధుల!

(అయిపోయింది)

